


తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

మంగళవారం 17.12.2024 | సంపుటి : 11 సంచిక : 154 | పేజీలు : 12 వెల: రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. వచ్చే మార్చి 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు బోర్డు ప్రకటించింది. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. జనవరి 29న ఇంటర్ ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష, 30న పర్యావరణ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది.

# రేసు కారు చిచ్చు..

**కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతి • ఏసీబీ ద్వారా చట్టబద్ధంగా విచారిస్తాం**

**అరెస్టుపై ఇప్పుడే ఏమీ చెప్పలేను :మంత్రిపొంగులేటి • ముగిసిన కేబినెట్ సమావేశం**



హైదరాబాద్(జనంసాక్షి): ఈ-కార్ రేసులో విచారణకు గవర్నర్ అనుమతి ఇచ్చారని మంత్రి పొంగులేటి వెల్లడించారు.సోమవారం సీఎం రేవంత్ ఆధ్వర్యంలో సుదీర్ఘంగా కేబినెట్ సమావేశం జరిగింది. భేటీ అనంతరం సమావేశ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. ఆయన మాట్లాడుతూ ఈ-కార్ రేసు వ్యవహారంలో చట్టప్రకారమే దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. కేటీఆర్‌ను విచారించేందుకు ఇప్పటికే అనుమతి లభించిందని, గవర్నర్ అనుమతి ఇస్తూ జారీ చేసిన దస్త్రాన్ని ఇవాళ రాత్రి, లేదా మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) ఏసీబీకి(అవినీతి నిరోధక శాఖ)కు పంపిస్తారని చెప్పారు. చట్టప్రకారం అవినీతి నిరోధక శాఖ దర్యాప్తు కొనసాగుతుందని పొంగులేటి తెలిపారు

**కేటీఆర్ అరెస్టుపై నేనేమీ చెప్పలేను :**

ఈ-కార్ రేసులో అవకతవకలపై విచారణకు గవర్నర్ అనుమతిపై కేబినెట్‌లో చర్చ జరిగిందని తెలిపారు. ఈ వ్యవహారంలో జరిగిన దోపిడీపై కేబినెట్‌లో చర్చించామని వెల్లడించారు. కేటీఆర్ అరెస్టుపై తానేమి చెప్పలేనని. చట్టం తన పని తాను చేస్తుందని వివరించారు.బాంబు తుస్సుమందని మిగతా 2లో..



సంగీత ప్రపంచంలో ధృవతార..

తబలా విద్వాంసుడు

## జాకిర్ హుస్సేన్ కన్నుమూత

**సీఎం రేవంత్ ప్రధానమంత్రి మోదీ సహా పలువురు ప్రముఖుల నివాళి**

**న్యూయార్క్(జనంసాక్షి):** ప్రఖ్యాత తబలా విద్వాంసుడు జాకిర్ హుస్సేన్ (73) కన్నుమూశారు. రక్తపోటు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన రెండు వారాల క్రితం శాన్ ఫ్రాన్సిస్కోలోని ఆసుపత్రిలో చేరారు.పరిస్థితి విషమించడంతో ఐసీయూలో చికిత్స పొందారు. ఈక్రమంలోనే తుదిశ్వాస విడిచారు.జాకిర్‌హుస్సేన్ చిన్నప్పటి నుంచే తండ్రి బాటలో నడిచారు. ఈ క్రమంలో హిందుస్థానీ క్లాసికల్ మ్యూజిక్, జాజ్ ఫ్యూజన్‌లో నైపుణ్యం సాధించి తనదైన ముద్ర వేశారు. తొలుత ఆదివారం రాత్రి ఆయన చనిపోయినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అయితే ఆయన చనిపోలేదని, పరిస్థితి విషమంగా ఉందని, చికిత్స అందుతోందని కుటుంబ సభ్యులు తెలిపారు. తాజాగా ఆయన మరణాన్ని ధ్రువీకరించారు. పలు అత్యున్నత అవార్డులతో కేంద్ర ప్రభుత్వం ఆయన్ను మిగతా 12లో..



## వచ్చే ఏడాది చివర్లో సార్వత్రిక ఎన్నికలు

**యూనస్ కీలక ప్రకటన**

**ధాకా(జనంసాక్షి):** రాజకీయ అనిశ్చితిలో ఉన్న బంగ్లాదేశ్ ఎన్నికలపై తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది చివర్లో కానీ, 2026 ప్రారంభంలో కానీ సార్వత్రిక ఎన్నికలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మిగతా 2లో..




## జిల్లాలపేర్లు మారవు

**పాత జిల్లాలను రద్దుచేసే ఆలోచన లేదు : మంత్రి పొంగులేటి**



హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ జిల్లానూ రద్దు చేయదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. పాత జిల్లాలను రద్దు చేయాలన్న మిగతా 2లో..

అధికార,ప్రతిపక్ష వాదోపవాదాలతో

## వాడీ వేడిగా అసెంబ్లీ

**జాబ్ క్యాలెండర్ ప్రకారమే నోటిఫికేషన్లు :డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



**కక్షతో సర్పంచులను ఇబ్బందులు పెడుతున్నారు: హరీశ్**

**భారాస అంటే.. బకాయిల రాష్ట్రసమితి: మంత్రి సీతక్క**

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో అధికారం ప్రతిపక్ష సభ్యుల వాదోపవాదాలతో సభలో వా డీవేడీ చర్చ జరిగింది. తెలంగాణలో ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లు జాబ్ కేలండర్ ఆధారంగా ఉంటాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఉద్యోగాల ఖాళీలు అంచనా వేసి టీజీపీఎస్సీ ద్వారా పరీక్షలను నిర్వహిస్తామన్నారు. ప్రశ్నపత్రాల లీక్, మాల్ ప్రాక్టీస్ మిగతా 2లో..



## త్వరలోనే 36 లక్షల కొత్త రేషన్‌కార్డులు

**ఇప్పుడిచ్చే 6 కిలోల స్థానంలో సన్న బియ్యం అందిస్తాం:మంత్రి ఉత్తమ్**



హైదరాబాద్(జనంసాక్షి):సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని మండలిలో పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రకటించారు. మిగతా 2లో..

## 21 వరకు అసెంబ్లీ సమావేశాలు

**బీఏసీలో స్పీకర్ నిర్ణయం.. బిఆర్ఎస్, ఎంఐఎం వాకౌట్**

వార్త 2లో

రాష్ట్ర అప్పులపై ప్రభుత్వం

## అసత్యప్రచారం

**ఆర్‌బీఐ రూ.3.89 లక్షల కోట్లంటే..**

**మీరు రూ.7లక్షల కోట్లని తప్పుడు ప్రచారం చేస్తారా!**

**భూములు ఇవ్వకపోతే రైతులను జైల్లో పెడతారా?: కేటీఆర్**



హైదరాబాద్(జనంసాక్షి):అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం సభను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం చెప్పిన అబద్ధాలు ఆర్బీఐ నివేదికలో తేటతెల్లమైందన్నారు.అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సభను తప్పుదోవ పట్టిస్తున్నారని సభాహక్కుల ఉల్లంఘన కింద నోటీసులు ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పులపై వాస్తవాలను సరి చేసుకుంటే ఇబ్బందేమీ లేదన్నారు. గతంలో సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డికి నోటీసులిస్తే అప్పటి స్పీకర్ చర్చకు అనుమతి ఇచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు."ఎమ్మెల్యే ప్రొటోకాల్ ఉల్లంఘనలపై స్పీకర్‌కు ఫిర్యాదు చేశాం. ప్రభుత్వ కార్యక్రమాలకు కాంగ్రెస్ ఇంఛార్జులను పిలుస్తున్నారు.. మా ఎమ్మెల్యేలను పిలవడం లేదు. వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనపై ప్రత్యేక చర్చ జరపాలని స్పీకర్‌ను మిగతా 2లో..

# రాజ్యాంగంపై రసాభాస



**నెహ్రూపై బీజేపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీల నిరసన**

- భాజపా విభజన సూత్రాన్ని నమ్ముతోంది
- రాజ్యాంగ పరిరక్షణకు తీసుకున్న చర్యలేవీ
- ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం కావాలి
- రాజ్యసభలో చర్చలో ఏకిపారేసిన ఖర్గే
- బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు
- లోక్‌సభలో ప్రియాంక ఆందోళన



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** రాజ్యసభలో రాజ్యాంగంపై వాడీవేడి చర్చ కొనసాగింది. ఈ నేపథ్యంలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై విమర్శలు చేసిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, భాజపాపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే విరుచుకుపడ్డారు. నిర్మలా సీతారామన్ జేఎన్‌యూ నుంచి పట్టభద్రురాలు, ఆర్థిక నిపుణురాలు కావొచ్చు గానీ.. ఆమె చర్యలు మాత్రం బాగాలేవంటూ విమర్శించారు.'భాజపా విభజన సూత్రాన్ని నమ్ముతోంది. ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం కావాలి. భాజపా పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. నెహ్రూ, ఇందిరాగాంధీలను భాజపా కించపరుస్తోంది. దేశం కోసం భాజపా ఎప్పుడూ పోరాటం చేయలేదు. అలాంటి వ్యక్తులు నెహ్రూ గురించి మాట్లాడటం విడ్డూరం. రాజ్యాంగానికి భాజపా అనుకూలమా? వ్యతిరేకమా? ప్రాథమిక సమస్యల పరిష్కారానికి భాజపాకు ఆసక్తిలేదు అంటూ విమర్శలు చేశారు.. జాతీయ జెండా, రాజ్యాంగాన్ని ఎప్పుడూ గౌరవించని వారు.. రాజ్యాంగంపై మాకు పాఠాలు చెబుతున్నారు. అవాస్తవాలతో దేశాన్ని తప్పుదోవపట్టిస్తున్నారు. గోబెల్స్ కంటే కూడా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ తెచ్చిన ఆహార భద్రత చట్టం కొవిడ్ సమయంలో పేదలను ఆదుకొంది. రాజ్యాంగం బలోపేతానికి ప్రధాని ఏం చర్యలు తీసుకున్నారు? ఏం సాధించామో ఎవరికి వారు మిగతా 2లో..



## పురిటినొప్పులతోనే గ్రూప్-2 పరీక్షకు..

**గర్భిణికి అండగా అధికార యంత్రాంగం**

**నాగర్‌కర్నూల్(జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. పురిటి నొప్పులతోనే ఓ అభ్యర్థి గ్రూప్-2 పరీక్ష రాశారు. బల్మూరు మండలం బాణాల గ్రామానికి చెందిన రేవతి నాగర్ కర్నూల్ పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రూప్-2 పరీక్ష రాసేందుకు వెళ్లారు. పరీక్ష రాస్తున్న సమయంలోనే ఆమెకు పురిటి నొప్పులు వచ్చాయి. అప్రమత్తమైన పరీక్ష నిర్వహణ సిబ్బంది.. ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. అందుకు మిగతా 2లో..



నేడు లోక్‌సభ ముందుకు

## జమిలి బిల్లు

**సభలో ప్రవేశ పెట్టనున్న న్యాయశాఖ మంత్రి**

**అనంతరం జెపిసికి పంపేందుకు సిద్ధం**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపొందించిన రెండు కీలక బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఒకే దేశం-ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించే జమిలి ఎన్నికలపై లోక్‌సభలో బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలిసింది. మంగళవారం లోక్‌సభలో ఈ బిల్లులను ప్రవేశ మిగతా 2లో..



హైదరాబాద్

## గజ.. గజ..

**నగరంలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు ఎన్నడూ లేనంతగా 7.1 డిగ్రీలు నమోదు**

హైదరాబాద్(జనంసాక్షి): హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. గత ఆరేండ్లలో ఎన్నడూ లేనంతంగా కనిష్టానికి పడిపోయాయి. హెచ్‌సీయూ, మౌలాలీలో అత్యల్పంగా 7.1 డిగ్రీలు, బీహెచ్‌ఈఎల్‌లో 7.4, రాజేంద్రనగర్‌లో 8.2, గచ్చిబౌలి 9.3, వెస్ట్ మారేడుపల్లి 9.9, కుత్బుల్లాపూర్, మచ్చబొల్లారం 10.2, శివరాంపల్లి 10.3, జీడిమెట్ల 11.4, బాలానగర్ 11.5, పటాన్‌చెరు 11.7, షాపూర్‌నగర్ 11.7, లింగంపల్లి 11.8, బోయిన్‌పల్లి 11.9, బేగంపేట 12, ఆసిఫ్‌నగర్ 12, నేరేడ్‌మెట్ 12.1, లంగర్‌హౌస్ 12.2, మోండా మార్కెట్ 12.4, చందానగర్ 12.7, షేక్‌పేట 12.8, మాదాపూర్ 12.8, ముషీరాబాద్ 12.9, చాంద్రాయణగుట్ట 13, కూకట్‌పల్లి 13.1, గోల్కొండ 13.2, సఫిల్‌గూడ, హయత్‌నగర్ 13.3, ఉప్పల్ 13.4, మిగతా 9లో..

తెలంగాణ తల్లి రూపం

## మార్చిందే బీఆర్ఎస్

**నేను ఆవిష్కరించిన మొదటి తల్లినిచూడండి: విజయశాంతి**



హైదరాబాద్(జనంసాక్షి):2007లో తల్లి తెలంగాణ పార్టీ మొదటి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిందని కాంగ్రెస్ నాయకురాలు విజయశాంతి తెలిపారు.అప్పుడు విగ్రహాన్ని బీఎస్ రాములు రూపొందించారని పేర్కొన్నారు. అనంతరం కొంత కాలానికి భారాస తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిందని చెప్పారు. కానీ ఆ పార్టీ మిగతా 2లో..

## బీఆర్ఎస్ పనైపోయింది

**ఆ విషయం కేసీఆర్‌కూ తెలుసు**

**అందుకే ఆయన సభకు రావడం లేదు: మంత్రి కోమటిరెడ్డి**

హైదరాబాద్(జనంసాక్షి):ఐదుగురు ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతగా భట్టి విక్రమార్క రోజూ సభకు వచ్చారని.. 38 మంది ఉన్న బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ ఎందుకు రావడం లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. మిగతా 2లో..

నెహ్రూ లేఖలను మాకు

## అప్పగించండి

**రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభుత్వం లేఖ**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ రాసిన లేఖల విషయంపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభుత్వం లేఖ రాసింది. నెహ్రూ రాసిన లేఖలను తిరిగి అప్పగించాలని ప్రధానమంత్రి సంగ్రహాలయం కోరింది. 2008లో ఆ లేఖలను సోనియా గాంధీ మిగతా 2లో..

## కీలక రంగాల్లో బంధాలు బలోపేతం

**రామేశ్వరం-శ్రీలంక మధ్య ఫెర్రీ సర్వీసులు**

**శ్రీలంక అధ్యక్షుడితో మోదీతో ద్వైపాక్షిక చర్చలు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** తమిళనాడులోని రామేశ్వరం-శ్రీలంకలోని తలైమన్నార్‌ల మధ్య ఫెర్రీ సర్వీసులు మొదలుపెట్టాలని నిర్ణయించినట్లు ప్రధాని మోదీ వెల్లడించారు.రక్షణ సహకారానికి సంబంధించిన ఒప్పందానికి త్వరలో ఓ తుది రూపం ఇచ్చేందుకు అంగీకరించామని చెప్పారు. శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే తో కలిసి సంయుక్తంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన మోదీ.. తమిళుల ఆకాంక్షలను శ్రీలంక నెరవేరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.భారత్‌లో పర్యటిస్తున్న శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే, ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. రక్షణ, ఇంధన, వాణిజ్యంతోపాటు పలు కీలక మిగతా 2లో..



# దాడులతో దద్దరిల్లిన గాజా

**నాలుగు పాఠశాలలపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం.. 69 మంది మృతి**



**గాజాస్ట్రిప్(జనంసాక్షి):** ఇజ్రాయెల్- హమాస్ ల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఇజ్రాయెల్ వరుస దాడులతో పాలస్తీనా పౌరులు విలవిల్లాడుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో అని భయంతో జీవిస్తున్నారు. తాజాగా గాజా స్ట్రిప్‌లోని పాలస్తీనియన్లు తలదాచుకుంటున్న నాలుగు పాఠశాలలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ దాడిలో 69 మంది పౌరులు మృతి చెందగా, పలువురు గాయపడ్డారని పేర్కొన్నాయి. గాయపడినవారిలో ముగ్గురు జర్నలిస్టులు, ఐదుగురు పాలస్తీనా పౌర రక్షకులు బాధితుల్లో అల్ జజీరా కెమెరామెన్ అహ్మద్ అల్-లౌహ్, మరో ఇద్దరు పాలస్తీనా జర్నలిస్టులు మరియు పాలస్తీనా సివిల్ డిఫెన్స్‌కు చెందిన ఐదుగురు సభ్యులు ఉన్నారు.తన స్నేహితుడు, అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌తో ఆదివారం ముఖ్యమైన ఫోన్‌కాల్ మాట్లాడినట్లు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పేర్కొన్నారు. ఆయనతో గాజా యుద్ధం, సిరియాపై తమ వైఖరి గురించి చర్చించినట్లు వెల్లడించారు. లెబనాన్‌లో హెజ్‌బొల్లా బలోపేతం కాకుండా చేయడం, హమాస్‌తో సంఘర్షణ వంటి విషయాలపై ఇరువురి మధ్య చర్చలు జరిగాయన్నారు. గాజా చెరలో బంధీలుగా ఉన్న ఇజ్రాయెల్ పౌరులను స్వదేశానికి తీసుకురావడానికి తీసుకోవాల్సిన చర్యలపైనా మాట్లాడుకున్నామన్నారు. కాగా అమెరికా ఎన్నికల ప్రచారాల సమయంలో ట్రంప్ మాట్లాడుతూ.. తాను అధికారంలోకి వస్తే రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకడంతో పాటు పశ్చిమాసియాలోనూ ఉద్రిక్తతలను రూపుమాపి.. మిగతా 2లో..

సిరియాపైనా

## ఐడీఎఫ్ దాడులు

**దమాస్కస్(జనంసాక్షి):** సిరియాలో కీలక నౌకా స్థావరమైన టార్టస్ నగరంపై ఇజ్రాయెల్ భీకరదాడి చేసింది. ఒకానొక దశలో ఇక్కడ భూమి కంపించిపోయి రిక్టర్‌స్కేల్‌పై 3.0గా ఆ ప్రకంపనలు నమోదయ్యాయంటే తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.యుద్ధాలను ట్రాక్ చేసే 'ఓఎస్ఐఎన్‌టీ డిఫెండర్' ఈవిషయాన్ని వెల్లడించింది. ఈ పేలుడును 820 కిలోమీటర్ల దూరంలోని పశ్చిమ తుర్కియే నగరమైన ఇస్నిక్‌లోని భూకంప మిగతా 2లో..

# కాసుల రమణ అవినీతిపై చర్యలు షురూ!

- కొట్టేసిన సొమ్ము రికవరీకి ఆదేశాలు



**ఖమ్మం, డిసెంబర్ 116 (జనంసాక్షి) :** సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామపంచాయతీ కార్యదర్శి (గ్రేడ్ 3) మిట్టపల్లి వెంకటరమణ అలియాస్ కాసుల వెంకటరమణ పై అవినీతి ఆరోపణలు రుజువయ్యాయి. రఘునాధపాలెం మండలం పాపటపల్లి గ్రామ కార్యదర్శిగా పనిచేసిన సమయంలో ఆయన చేసిన అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోయింది. రమణ అవినీతిపై గ్రామస్తులు జిల్లా పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేయడంతో ఎంపీఓ శ్రీనివాసరెడ్డి గ్రామంలో మూడు రోజులపాటు విచారణ నిర్వహించిన విషయం విధితమే. ఈ విచారణలో వెంకటరమణ అవినీతికి పాల్పడినట్లు రుజువైంది. దీంతో ఎంపీ ఓ నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి నివేదించారు.

**అవినీతి ఆరోపణలు ఇలా**

– గ్రామంలో కొత్తగా పెళ్లయిన జంటలకు వివాహ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేందుకు వారి నుండి భారీగా వసూళ్లకు పాల్పడినట్లు నిరూపితమైంది.

– గ్రామంలో నూతన గృహ నిర్మాణాలకు అనుమతులు జారీ చేసే సమయంలో ఇంటి యజమానుల నుండి భారీగా ముడుపులు పుచ్చుకున్నట్లు తేలింది.

– పంచాయతీరాజ్ చట్టం 2018 కి వ్యతిరేకంగా విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహించినట్లు అధికారులు గుర్తించారు.

– కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తులను ఆన్లైన్ చేయడంలోనూ తీవ్రమైన నిర్లక్ష్యం చేయడంతో పాటు, ప్రజా పాలన ఉద్దేశాన్ని నీరుగార్చినట్లు గుర్తించారు.

– 2023-24 ఆర్థిక సంవత్సరంలో పాపటపల్లి గ్రామంలో వసూలు చేసిన ఇంటి, వివిధ రకాల పన్నులు రూ. 29,079 పంచాయతీ జనరల్ ఫండ్ కు జమ చేయలేదు. ఈ సొమ్మును వడ్డీతో సహా కాసుల రమణ నుండి రికవరీ చేయాలని అధికారులు నిర్ణయించారు.

**కఠిన చర్యలు ఉండే అవకాశం..?**

పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ పై ఇప్పటికే ఉన్నతాధికారులు చార్జెస్ ఫ్రేమ్ చేశారు. ఈ ఆరోపణలపై తీవ్రస్థాయిలో కఠినమైన చర్యలు ఉండే అవకాశం ఉంది. గతంలోనూ అనేక ఆరోపణలతో సస్పెండ్ అయిన వెంకటరమణ ను విధుల నుండి పూర్తిస్థాయిలో తొలగించే అవకాశం కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

# వన్య ప్రాణులున్న గ్రామాలను తరలిస్తున్నం

- మండలిలో మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, డిసెంబర్ 6 (జనంసాక్షి) :** కవ్వాల్ టైగర్ రిజర్వు ఫారెస్టును ఇప్పటికే కన్వరేటివ్ రిజర్వు ఫారెస్టుగా డిక్లేర్ చేయడం జరిగిందని చెప్పారు. ప్రత్యేక దృష్టితో అక్కడ పలు కార్యక్రమాలు అక్కడ చేపడుతున్నట్టు ఆమె చెప్పారు. ప్రస్తుతం చలికాలం అయినందున ఫారెస్టు ఏరియాలో ఉండే అక్కడ వన్య ప్రాణులు సంచరించడం పెరగడంతో అక్కడ ఉండే ప్రాంతాల్లో గిరిజన, చెంచు ప్రజలకు ఇబ్బందులు తలెత్తున్నట్టు చెప్పారు. వన్య ప్రాణాలకు కూడా ఇబ్బందులు జరగకుండా ఫారెస్టు ఏరియాలో ఉన్న కొన్ని గ్రామాలను తరలించడం జరిగిందన్నారు. ఈ విషయంలో అటవీ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్టు మంత్రి పేర్కొన్నారు. తరలించిన వారికి చాలా సదుపాయాలు కల్పించినట్టు వివరించారు. అయితే, ఏండ్ల తరబడి జీవనం అక్కడే అలవాటు పడిన వారికి అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు. వారిని ఒప్పించి, మెప్పించి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్టు చెప్పారు. బయటికి తీసుకొచ్చిన వారికి ఊరికే వదిలేయకుండా అన్నిరకాల వసతులు కల్పిస్తున్నట్టు చెప్పారు. అంతమందికి ఇండ్లు కట్టించి... నీటి వసతి కల్పించి... వారికి ఉపాధి మార్గాలు చూపించినట్టు చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికే కొంతమందిని కొన్ని ప్రాంతాలకు మళ్ళించడం జరిగిందని చెప్పారు. వాళ్ళలో కొంత అవగాహన తీసుకొచ్చి... వేరే ప్రాంతాలలో ఇండ్లు కట్టించి... వాళ్ళకి బతుకుదెరువు కల్పించి ఆర్థికంగా సాయం చేస్తున్నామన్నారు. కవ్వాల్ టైగర్ రిజర్వు ఫారెస్టును కూడా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ మాదిరి అభివృద్ధి చేస్తామని చెప్పారు.

**అటవీ ప్రాంతాల్లోని రైతులూ... జాగ్రత్త**

అటవీ ప్రాంతాల్లో ఉండే రైతులు, సామాన్య ప్రజలకు కొన్ని ప్రత్యేకంగా సూచనలు చేసినట్టు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు మాత్రమే పొలాల్లో పొలం పనులు చూసుకోవాలని సలహానిచ్చారు. అయితే, తాము చెప్పినా కొంతమంది ఏమవుతుందిలే అంటూ వెళుతున్నారని, అందువల్లే ఇటువంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని వివరించారు. సోమవారం ఆమె శాసనమండలిలో పలువురి సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇస్తూ మాట్లాడారు. మ్యాన్ – యానిమల్ కాన్ఫ్లిట్ లో చనిపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ఇంతకుముందు గత ప్రభుత్వంలో ఇటువంటి సంఘటనల్లో చనిపోయిన వారికి రూ. 5 లక్షలు ఇచ్చే వారని... అవి కూడా సంవత్సరాల తరబడి గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉంచారని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ. 10 లక్షలు ఇస్తున్నట్టు వివరించారు. చాలామంది ఇప్పటికే ఇచ్చేశామని వెల్లడించారు. అందులో భాగంగా కోటి రూపాయలు డిపాజిట్ చేసినట్టు మంత్రి చెప్పారు. అయితే, జంతువు దాడిలో చనిపోయిన కుటుంబాలకు డబ్బు ఇచ్చినంత మాత్రాన వారికి జరిగిన నష్టం మొత్తం భర్తీ అవుతుందని తాను చెప్పడంలో లేదని... కానీ, ప్రభుత్వం తమకు అండగా ఉందని భావించినట్టు అవుతుందని మంత్రి గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో ఈమాత్రం కూడా ఇవ్వలేదని... తమ ప్రభుత్వం రావడంతోనే ఈ నిధులను పెంచి ముందుకు వెళ్ళినట్టు చెప్పారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా

- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి
- చిన్నారెడ్డితో భేటీ అయిన సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ప్రతినిధులు



**హైదరాబాద్, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న 19,300 మంది సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి అన్నారు. సోమవారం మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్ లో చిన్నారెడ్డితో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ప్రతినిధులు భేటీ అయ్యారు. సమస్యల పరిష్కారం కోసం గత వారం రోజుల నుంచి సమ్మె చేస్తున్న తమకు అనుకూలంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని వారు చిన్నారెడ్డిని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు ఉద్యోగ భద్రతతో కూడిన పే స్కేల్ ఇవ్వాలని, ఉద్యోగుల రీ ఎంగేజ్ విధానాన్ని తీసివేయాలని, ప్రతి ఉద్యోగికి బీమా సౌకర్యం కల్పించాలని పదవీ విరమణ చేసిన వారికి బెనిఫిట్స్ ఇవ్వాలని వారు చిన్నారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ భేటీలో మాజీ ఎమ్మెల్సీ బి మోహన్ రెడ్డి, పిఆర్టియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు పి వెంకట్ రెడ్డి, పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, సహా అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఝాన్సీ సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠా గుట్టు రట్టు

- భారీగా డ్రగ్స్ స్వాధీనం..



**హైదరాబాద్, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** విలాసవంతమైన జీవితం గడపాలని, అతి తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే అత్యాశతో యువత గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కౌన్సెలింగ్ ఇస్తున్నారు. తాజాగా ఎల్బీనగర్‌లో భారీగా డ్రగ్స్ పట్టుబడటం సంచలనంగా మారింది. కోటి 25 లక్షల విలువచేసే 53.5 కిలోల మాదకద్రవ్యాలను రాచకొండ పోలీసులు పట్టుకున్నారు. మధ్యప్రదేశ్ నుంచి హైదరాబాద్ మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర రాకెట్‌ను మీర్‌పేట్ పోలీసులతో కలిసి ఎల్బీనగర్ జోన్ ఎస్‌వోటీ పోలీసులు ఛేదించారు. నిందితుల నుంచి కోటి 25 లక్షల విలువచేసే 53.5 కిలోల గసగసాల మాదక ద్రవ్యాలు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఉదయం 11:30 గంటలకు ఎల్బీనగర్ క్యాంప్ ఆఫీసులో మీడియా సమావేశంలో రాచకొండ సీపీ సుధీర్ బాబు వివరాలు వెల్లడించనున్నారు. ముగ్గురు అంతర్రాష్ట్ర ముఠాను ఎస్ఓటి పోలీసులు అరెస్టు చేశారు. గసగసాల , ఎఫ్ఎం వంటి మాదక ద్రవ్యాలను మధ్యప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కి తరలిస్తుండగా పట్టుకున్నారు.

# నేడు ఎయిమ్స్ స్నాతకోత్సవం

- ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ముర్ము

**విజయవాడ,డిసెంబర్16(జనంసాక్షి) :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఏపీలో పర్యటించనున్నారు. ఉదయం రాష్ట్రానికి రానున్న రాష్ట్రపతి అదే రోజు సాయంత్రం హైదరాబాద్‌కు బయలుదేరతారు. పర్యటన షెడ్యూల్ ప్రకారం, ఉదయం 8.35 గంటలకు రాష్ట్రపతి ముర్ము ఢిల్లీ నుంచి విజయవాడకు బయలు దేరతారు. ఉదయం 11.30 గంటలకు విజయవాడ విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం 12.05 గంటలకు మంగళగిరి ఎయిమ్స్‌లో స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరువుతారు. ఇందులో భాగంగా 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు పట్టాలు, నలుగురు విద్యార్థులకు బంగారు పతకాల బహూకరిస్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతితో పాటు రాష్ట్ర గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం రాష్ట్రపతి విజయవాడ విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి హైదరాబాద్‌కు ప్రయాణమవుతారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎయిమ్స్ మంగళగిరి పరిసరాల చుట్టూ పోలీసు పహారా ఏర్పాటు చేశారు.



# ప్రేమ విఫలమై యువతి ఆత్మహత్య

- నష్టపరిహారం కోసం కుటుంబీకుల ఆందోళన

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 16 (జనం సాక్షి) : వారిద్దరు 2 సంవత్సరాలపాటు ప్రేమించుకున్నారు. అనంతరం ప్రియుడు వివాహం చేసుకోవడానికి నిరాకరించాడు. దీంతో ప్రేమికురాలు ఆత్మహత్య చేసుకుంది. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన కమ్మరి అనూష (20), అదే గ్రామానికి చెందిన ఇళ్ల సారం సందీప్ లు రెండు సంవత్సరాలపాటు ఒకరినొకరు ప్రేమించుకున్నారు. అనంతరం ప్రేమికుడు సందీప్ అనుషను పెళ్లి చేసుకోవడానికి నిరాకరించాడు. దీంతో ప్రియురాలు అనూష మనస్థాపానికి గురై ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆదివారం సాయంత్రం తన ఇంట్లో గల దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. అనూష తల్లి శోభ, తండ్రి శేఖర్ లు ఇంటికి వచ్చి చూసేసరికి కూతురు దూలానికి ఉరివేసుకుని ఉంది. దీంతో వెంటనే తల్లిదండ్రులు ఆమెను కాగజ్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి డాక్టర్లకు చూపించారు. కూతురు చనిపోయినట్లుగా డాక్టర్లు నిర్ధారించారు. అనంతరం సోమవారం తల్లిదండ్రులు, బంధువులు గ్రామానికి చెందిన ఇళ్లసారం సందీప్ ఇంటి ముందు ఆందోళనకు దిగారు. సందీప్ గ్రామంలో కూలి పని చేసుకుంటూ ఉన్నారు. గ్రామానికి చెందిన ఇల్లాసారం మొండి పెంటక్కల కుమారుడు సందీప్. ప్రియుడు సందీప్ ఇంటిముందు అనుష కుటుంబీకులు, బంధువులు ఆందోళన చేస్తున్నరని తెలుసుకున్న వారు గ్రామానికి చేరుకొని బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగజ్ నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇస్ గాం, పెంచికల్పేట్ సబ్ ఇన్స్పెక్టర్లు రవీందర్, కొమురయ్యలు ఆధ్వర్యంలో పోలీసులు ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. అనంతరం ఇరు కుటుంబాలకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. నష్టపరిహారం కోసం అనూష తల్లిదండ్రులు, బంధువులు డిమాండ్ చేసినప్పటికీ ప్రియుడు సందీప్ తల్లిదండ్రులు పేదవారు కావడంతో ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదు. దీంతో అనూష మృతికి కారకుడైన సందీప్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాగజ్ నగర్ రూరల్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

# గురుకులాలంటేనే కేసీఆర్ గుర్తుకొస్తారు

- సమస్యలపై చర్చించాలంటే పారిపోతున్న కాంగ్రెస్
- కాంగ్రెస్ వద్ద సరైన లెక్కలు కూడా లేవు : మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద స్కూళ్లపై సరైన లెక్కలు కూడా లేవని, స్కూళ్లలో జీరో ఎన్‌రోల్‌మెంట్‌పై చర్చించాలని కోరామని, విద్యాలయాలపై తమ ప్రశ్నను చర్చకు అనుమతించలేదని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గురుకులాలు అంటే ఈ ప్రభుత్వానికి కేసీఆర్‌నే కనిపిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన గురుకులాల్లో 5 లక్షల మంది చదువుతున్నారని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో ఈ ఏడాది 2 లక్షల మంది తక్కువగా చేరారని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదని ప్రశ్నించారు. కేవలం 10 మంది విద్యార్థులున్న దాదాపు 4 వేల స్కూళ్లు ఉన్నాయని చెప్పారు. 10 మందికి లోపు విద్యార్థులున్న స్కూళ్ల టీచర్లను వేరే చోటికి బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు. దాదాపు 6 వేల స్కూళ్లు మూసివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. కేసీఆర్ హయాంలో విద్యార్థులకు మార్నింగ్ బ్రేక్‌పాస్ట్ ఇచ్చామని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ ప్రభుత్వం మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ ఎత్తిసిందని అన్నారు. విషాహారం, కుక్క, పాముకాట్లతో గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నారని సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై అసెంబ్లీలో బీఆర్ఎస్ అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం పారిపోయిందని అన్నారు. అటు అసెంబ్లీలో.. ఇటు బయట ప్రభుత్వం సమాధానం చెప్పడం లేదని విమర్శించారు. మేం స్కూళ్లకు వెళ్లి చూస్తామంటే కూడా అనుమతించడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యమైందని పేర్కొన్నారు. విద్యారంగానికి సంబంధించి కాంగ్రెస్ 20 హామీలు ఇచ్చిందని తెలిపారు. కానీ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని చెప్పారు. మూసివేయాలని చూస్తున్న స్కూళ్లపై రాష్ట్ర ప్రభుత్వం సమీక్షించాలని సూచించారు.

# అసెంబ్లీలో రైతుల అరెస్టులపై చర్చించాలి

- జైల్లో ఉండాల్సిన తప్పుడు రైతులు ఏం చేశారు : పాడి కౌశిక్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** అసెంబ్లీలో చర్చించాల్సింది టూరిజంపై కాదని లగచర్లలో రైతులను అక్రమంగా అరెస్టు చేయడంపై చర్చించాలని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. లగచర్ల రైతులు చేసిన తప్పేంటని ప్రశ్నించారు. నెల రోజులుగా జైల్లో వేసేంత తప్పు అన్నదాత ఏం చేశారని నిలదీశారు. గుండెపోటు వచ్చిన హీరా నాయక్‌ను బేడీలు వేసి దవాఖానకు తీసుకెళ్లారని మండిపడ్డారు. తద్వారా యావత్ తెలంగాణ రైతులను అవమానించారని చెప్పారు. లగచర్లలో జరిగిన టెర్రర్‌పై చర్చ జరగాలని వాయిదా తీర్మానం ఇచ్చామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌తో కలిసి ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. అదానీ, అల్లుడు, అన్నదమ్ముల కోసం రేవంత్ భూసేకరణ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం ఢిల్లీ టూరిజం, జైలు టూరిజం తప్ప రాష్ట్రంలో ఏమీ లేదని విమర్శించారు. వెంటనే ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఎన్నికలు వస్తే రేవంత్ పీడ వదలిపోతుందని రైతులు అనుకుంటున్నారని చెప్పారు. ముఖ్యమంత్రిపై 75 లక్షల మంది రైతులు ఆగ్రహంతో ఉన్నారన్నారు. అప్పులపై కాంగ్రెస్ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. ఆర్బీఐ హ్యాండ్ బుక్‌లో పేర్కొన్నదాని ప్రకారం తెలంగాణ అప్పు రూ.3 లక్షల 17 వేల కోట్లే. కానీ, అప్పు రూ.7 లక్షల కోట్లంటూ రాష్ట్ర ఆర్థిక మంత్రి అసెంబ్లీని తప్పుదోవ పట్టించారని చెప్పారు. మంత్రి భట్టి విక్రమార్కపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులిస్తామని వెల్లడించారు.

# మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో చోరీ

**హైదరాబాద్, డిసెంబర్16 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో భారీ దొంగతనం జరిగింది. జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలోకి కొంతమంది దుండగలు చొరబడి దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇంట్లో ఉన్న 7.5 లక్షల రూపాయల నగదును దుండగులు చోరీ చేసినట్లు సమాచారం. ఆదివారం రాత్రి ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న జైపాల్ యాదవ్ ఫిలిం నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆయన నివాసానికి వెళ్లి పరిశీలించారు. ఈ ఘటనపై విచార చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




# సీఎం కావడంతో ఆయన మార్పు

- జమ్ముకశ్మీర్ సీఎంపై కాంగ్రెస్ పార్టీ సెటైర్లు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** సీఎం అయిన తర్వాత జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రతిపక్షాలకు సంబంధించిన సమస్యలపై ఆయన వైఖరి మారిందని కాంగ్రెస్ విమర్శించింది. ఒక ఇంటర్వ్యూలో ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత మాణికం ఠాగూర్ ఖండించారు. 'ఈవీఎంలకు వ్యతిరేకంగా మాట్లాడింది సమాజ్‌వాదీ పార్టీ, ఎన్సీపీ, శివసేన (యూబీటీ)లే. ఒమర్ అబ్దుల్లా దయచేసి మీ వాస్తవాలను పరిశీలించండి. కాంగ్రెస్ సీడబ్ల్యూసీ తీర్మానం ఈసీఐని మాత్రమే స్పష్టంగా సూచించింది. సీఎం అయిన తర్వాత భాగస్వామ్య పార్టీల పట్ల ఈ విధానం ఎందుకు?' అని ఎక్స్ పోస్ట్‌లో ప్రశ్నించారు. కాగా, ఒమర్ అబ్దుల్లా ఆదివారం పీటీఐకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఈవీఎంల పనితీరుపై కాంగ్రెస్ తరచూ విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. ఓటింగ్ పద్ధతిని ప్రశ్నించడంలో స్థిరంగా ఒక విధానానికి కట్టుబడి ఉండాలని అన్నారు. గెలిచినప్పుడు సంబరాలు చేసుకుని, ఓడినప్పుడు విమర్శలు చేయడం సరికాదని కాంగ్రెస్‌ను ఎద్దేవా చేశారు. ఓటింగ్ పద్ధతిపై నమ్మకంలేని పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయకూడదని సూచించారు.

# ప్రజా సమస్యల నుంచి పారిపోతున్న కాంగ్రెస్

- ఎంత తప్పించుకున్న కాంగ్రెస్ పాలనను ఎండగడతాం : జగదీశ్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** ప్రజా సమస్యల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఎంత తప్పించుకున్నా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సోమవారం జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ప్రజలపై పడిందని విమర్శించారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చివేసిందని మండిపడ్డారు. మూసీ సుందరీకరణ పేరుతో బడాబాబులకు దోచిపెట్టే కుట్రకు తెరతీసిందని ఆరోపించారు. లగచర్ల రైతులపై ప్రభుత్వం నిర్బంధం ప్రయోగిస్తోందని తెలిపారు. జైలులో ఉన్న లగచర్ల గిరిజన రైతులపై ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుండెపోటు వచ్చిన రైతుకు బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లారని అన్నారు. లగచర్ల ఘటనపై చర్చకు కోరితే ప్రభుత్వం పారిపోయిందని తెలిపారు. అసెంబ్లీ స్పీకర్ రాష్ట్ర ప్రభుత్వంలో భాగం కాదన్న విషయం గుర్తించాలని జగదీశ్ రెడ్డి సూచించారు. స్పీకర్ మా నోరు నొక్కుతున్నారని తిట్లు తిట్టేవారికే అవకాశం కల్పిస్తున్నారని ధ్వజమెత్తారు. లగచర్ల రైతుల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తిపై ప్రభుత్వం కాకి లెక్కలు చెబుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలన నుంచి పారిపోతోందని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని స్పష్టం చేశారు.



# పుస్తక జాతర

చినిగిన చొక్కానైనా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో అని కందుకూరి వీరేశలింగం పంతులు అన్నారు. అలాగే పుస్తకం హస్తభూషణం అని, పుస్తకాలు లేని ఇల్లు కిటికీలు లేని గది లాంటిదని అంటారు. ఇలా పుస్తక ప్రాధాన్యం గురించి ఎన్నో సూక్తులు ఉన్నాయి. మానవ నాగరికత పరిణామంలో జరిగిన పరిశోధనలు రెండు ఆవిష్కరణలు ముఖ్యమైనవి. అవి ఒకటి అగ్నిని కనిపెట్టడం, రెండు అచ్చుయంత్రం. ఈ రెండింటి వల్ల ఒకటి భౌతిక అవసరాలకు రెండవది మేధోపరమైన వికాసానికి ఉపయోగపడ్డాయి. వాటి ప్రభావాన్ని, ప్రతిఫలాన్ని, నేటికీ మనం అనుభవిస్తున్నాం. విద్యాలయం, వైద్యాలయం, గ్రంథాలయం, దేవాలయం అన్న నాలుగు అంశాలు సమాజం అనే భవనానికి నాలుగు స్తంభాల వంటివి. అందుకే వీటికి ఆలయం అన్న పేరు ప్రతిపత్తి, పవిత్రత. తరగతి గదిలో ఉపాధ్యాయుడు అందించలేని జ్ఞానాన్ని గ్రంథాలయం అందిస్తుంది. స్వాతంత్రోద్యమంలో గ్రంథాలయోద్యమం ఒక పాయగా ప్రవహించి సమాజాన్ని చైతన్యపరిచింది. అందుకే అవి ఒకవైపు దేశభక్తిని మరోవైపు భాషాను రక్తిని పెంపొందించాయి. వేటపాలెం, గౌతమీ గ్రంథాలయం, శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాష నిలయం, రాజరాజ నరేంద్ర ఆంధ్రభాష నిలయం, వేమన గ్రంథాలయం, సి పి బ్రౌన్ గ్రంథాలయం, ఇవన్నీ తెలుగు నాట చారిత్రాత్మక పాత్రను పోషించాయి. అంబేద్కర్ లాంటి మేధావులు ఆరుద్ర లాంటి రచయితలు ఏళ్ల తరబడి గ్రంథాలయాలలో గడిపి అపార విజ్ఞానాన్ని పొందారు. సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో మేధో వికసనం జరగాలంటే గ్రంథ పఠనం అవసరం. సృజనాత్మక శక్తి, తార్కికత, అవగాహన,ఆలోచన విశ్లేషణ, పరిశీలన, నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తి, పరిశోధన పెంపొందాలంటే ఆయా రంగాలకు సంబంధించిన పుస్తకాలను చదవాలి. ఇంత చరిత్రను చైతన్యాన్ని కలిగిన గ్రంథాలయాలు కాలక్రమేనా పట్టింపుతనం లేకపోవడం వల్ల నాటి వైభవాన్ని కోల్పోతున్నాయి. రెండవది శాస్త్ర సాంకేతిక రంగాలలో వచ్చిన మార్పు వల్ల డిజిటల్ యుగంలో సినారే అన్నట్లు బుక్ కల్చర్ తగ్గి లుక్ కల్చర్ పెరిగింది ఇది అంత మంచి పరిణామం కాదు.

ఈ నేపథ్యంలో ఏటా హైదరాబాదులో పది రోజులపాటు జరిగే పుస్తక ప్రదర్శన మహోత్సవం పుస్తక ప్రియులకు ఒక పండుగ. సుమారు 400కు పైగా స్టాళ్లు ఏర్పాటు అవుతాయి, పాఠకుల అభిరుచులకు అనుగుణంగా వివిధ రకాల పుస్తకాలు సరసమైన ధరలకు దొరుకుతాయి. సైన్సు, ఫిక్షన్, చరిత్ర, సాహిత్యం, ఆధ్యాత్మికత, వ్యక్తిత్వ వికాసం, యోగ, వంటలు, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో రకాల గ్రంథాలు ఇక్కడ లభిస్తాయి. పసిపిల్లల నుంచి పండు ముసలి దాకా అవసరమైన గ్రంథాలు దొరుకుతాయి. మహాకవి దాశరధి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈ పుస్తక ప్రదర్శనకు దాశరధి ప్రాంగణంగా నామకరణం చేస్తున్నారు. అలాగే సభలు సమావేశాలు జరిగే వేదికకు డాక్టర్ బోయ విజయభారతి వేదికగా పేరు పెడుతున్నారు. ఈ సందర్భంగా ఎన్నో కొత్త పుస్తకాలు ఆవిష్కరణలు, ఇంటర్వ్యూలు,చర్చలు నిర్వహించబోతున్నారు. ఇలా అన్ని రకాల ఆలోచన ధోరణులకు అద్దం పట్టే పుస్తక ప్రదర్శన నిజంగా ఒక జాతర. ఈ బుక్స్ ఈ గ్రంథాలయాలు ఎన్ని వచ్చినా మౌలికంగా పుస్తకం తన ప్రాధాన్యం ప్రాశస్త్యం కోల్పోదు. పిల్లలో చిన్నప్పటినుండే కంప్యూటర్ గేమ్స్ పట్ల కాకుండా బాలసాహిత్యం పట్ల అవగాహన అభిరుచి పెంపొందించాలి. పుట్టినరోజు పండుగలు వేడుకల సందర్భంగా వస్తువులను కాకుండా మంచి పుస్తకాలను బహుమతులుగా అందివ్వాలి. ఒకప్పుడు పెళ్లిళ్లలో కూడా నూతన వధూవరులకు మంచి గ్రంథాలను బహుమతులుగా ఇచ్చేవారు. ఇలా మంచి సంప్రదాయాన్ని మనం కొనసాగించాలి. ఈనాడు ప్రచురణకర్తలు రెండు విషయాలు చెబుతున్నారు అవి ఒకటి ఆధ్యాత్మిక గ్రంథాలు రెండు వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన గ్రంథాలు బాగా అమ్ముడు అవుతున్నాయి అని. కానీ మనిషి పరిపూర్ణమైన మానవుడిగా ఎదగాలంటే చరిత్ర సాహిత్యం కూడా అవసరం. కాబట్టి ఆ వైపున కూడా మనం దృష్టిని సారించాలి. తుమ్మెదలు తోటలోని ఒక్కొక్క పువ్వు నుండి తేనెను సేకరించినట్లుగా మనం హైదరాబాదులో జరిగే పుస్తక ప్రదర్శనలో ఒక్కొక్క స్టాల్ నుండి ఒక్కొక్క గ్రంథాన్ని కొనుక్కుందామని కోరుకుంటూ పుస్తకాభిమానులందరికీ స్వాగతం పలుకుతున్నాను.



**డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్**
**9989148305**

# ఆయన సింగరేణికి ప్రత్యేకమే..!

ఆయన ఒక ఐఆర్ఎస్ అధికారి మాత్రమే కాదు, సింగరేణి కార్మికుల గుండె చప్పుడు, నల్ల నేల కొంగుబంగారం ఆయన. ఆయన ఎవరో కాదు, సింగరేణి సీఎండీ ఎన్. బలరాం. రాత్రి, పగలు అనకుండా ఆయన సింగరేణి లో పర్యటిస్తున్న తీరు, సంస్థ మీద ఆయనకు ఎంత శ్రద్ధ, అంకిత భావం ఉందో తెలిసి పోతుంది. శనివారం అర్ధరాత్రి బలరాం గోదావరిఖని, బెల్లంపల్లి రిజియన్ కు చేరుకున్నారు. జైపూర్ మండలం పెగడపల్లి వద్ద గల సింగరేణి కి చెందిన 1200 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ ను సందర్శించారు.అక్కడ స్వయంగా మొక్కలు నాటారు. బలరాం కు ట్రీ మాన్ గా పేరున్నది. పర్యావరణ పరిరక్షకుడు గా బలరాం ఇప్పటిదాకా స్వయంగా తాను పూనుకుని ఒక్కడే 18,500 మొక్కలు నాటిన సరికొత్త రికార్డు నెలకొల్పారు.

**ఆసుపత్రులు, గనుల సందర్శన**


ఏరియా ఆసుపత్రులు, ఓపెన్ కాస్ట్ గనులను సందర్శించి ఉత్పత్తి మీద వాకబు చేసారు. ఆసుపత్రుల్లో రోగులను కలిసి యోగక్షేమాల గురించి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడారు. త్వరలో గోదావరిఖని లో ఉన్న ఏరియా ఆసుపత్రి ని సూపర్ స్పెషా లిటీ ఆసుపత్రి గా అప్గ్రేడ్ చేస్తున్న పనులను పర్యవేక్షించారు. దాదాపు 16 గంటలు ఆయన పర్యటనలలోనే, కార్మికులు, అధికారులతో చర్చించడం, లో గడిపారు. మధ్యాన్నం భోజనం సాయంత్రం 4.30 గంటలకు చేసారు. సహజంగా ఆదివారం బంద్ కాబట్టి అధికారులు రెస్ట్ లో ఉంటారు. కాని పని రాక్షసుడు గా పేరున్న బలరాం, నిద్రపోడు, నిద్రపోనియడు అనే టాక్ వచ్చేసింది. కం ఖాతే హై. కం సోతే హై. బహుత్ జ్యాదా కామ్ కర్తే హై. ఉన్కా నామ్ బలరాం హై. వహి సింగరేణికే సీఎండీ హై. ఆయనను సింగరేణిలో కొనసాగించడం అంటే సంస్థ, సంస్థలో పనిచేస్తున్న కార్మికులు, అధికారులకు వచ్చిన, వస్తున్న మంచిరోజులు మరింత బలంగా ఉంటాయనే నమ్మకం కలుగుతున్నది. కొత్త బొగ్గు బ్లాకులు వస్తాయి, కార్మికుల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ, ఇవన్నీ ఉంటాయి. సంస్థకు సీఎండీ బలరాం నేత్రుత్వంలో అవార్డుల పంట పండుతున్నది.





**అత్యుత్తమమైన సింగరేణి**


దేశంలోనే అత్యుత్తమ మైన ప్రభుత్వ రంగ సంస్థగా సింగరేణి గతంలో ఎన్నడూ లేని విధంగా విలసిల్లుతున్నది. బలరాం సాబ్ కు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క లు మంచి చేయూతను ఇస్తున్నారు. వారి నమ్మకాన్ని బలరాం ఎక్కడ కూడ వమ్ము చేయడం లేదు. వారి మార్గదర్శనం లో సంస్థను మరింత లాభాల్లోకి తీసుకెళ్లుతున్నారు. కొత్త ప్రణాళికలను రూపొందిస్తున్నారు. అటు కేంద్రంలో బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి కూడ తెలంగాణ నాయకుడు కావడం వల్ల కొత్త బొగ్గు బ్లాకులు ఇస్తారని కార్మికులు భావిస్తున్నారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కిషన్ రెడ్డిని మన ప్రాంతం ఎంపిలతో కలిసి వెళ్లి ఢిల్లీలో కలిసి సింగరేణి కోసం బొగ్గు బ్లాకులు కేటాయించాలని కోరారు. మొత్తానికి సింగరేణి సీఎండీ బలరాం సింగరేణిలో కొనసాగడం ఈ ప్రాంతం అభివృద్ధికి మరింత అవకాశం ఉంటుందని, భావించవచ్చు. సింగరేణికి బలరాం ఒక సంజీవనిలాంటి వారంటే అతిషయోక్తి కాదు. ఆల్ ది బెస్ట్ బలరాం జీ.




**ఎండి. మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్**
**విశ్లేషకులు, 9951865223**

# నిర్లక్ష్యంతోనే పాముకాటు మరణాలు

పాముకాటు అనేది పాము కాటు వల్ల కలిగే గాయం, ముఖ్యంగా విషపూరిత పాము.విషపూరితమైన పాము కాటుకు సంబంధించిన సాధారణ సంకేతం జంతువు కోరల నుండి రెండు పంక్చర్ గాయాలు ఉండటం ,కొన్నిసార్లు కాటు నుండి విషం ఇంజెక్షన్ సంభవించవచ్చు.దీని వలన ఆ ప్రదేశంలో ఎరుపు, వాపు మరియు తీవ్రమైన నొప్పి కనిపించవచ్చు. ఇది కనిపించడానికి ఒక గంట సమయం పట్టవచ్చు. వాంతులు, అస్పష్టమైన దృష్టి, అవయవాలలో జలదరింపు మరియు చెమటలు సంభవించవచ్చు. చాలా కాటులు చేతులు, చేతులు లేదా కాళ్ళపై ఉంటాయి. భయం ఒక కాటును అనుసరించడం అనేది రేసింగ్ గుండె, మూర్ఛగా అనిపించడం వంటి లక్షణాలతో సాధారణం. విషం రక్తస్రావం, మూత్రపిండాల వైఫల్యం,తీవ్రమైన అలెర్జీ ప్రతిచర్య, కాటుచుట్టూ కణజాలం మరణం లేదా శ్వాస సమస్యలను కలిగిస్తుంది. కాటు వల్ల అవయవం కోల్పోవడం లేదా ఇతర దీర్ఘకాలిక సమస్యలు లేదా మరణం కూడా సంభవించవచ్చు. పాముకాటు అనేది పాము కాటు వల్ల కలిగే గాయం, ముఖ్యంగా విషపూరిత పాము. విషపూరితమైన పాము కాటుకు సంబంధించిన సాధారణ సంకేతం జంతువు కోరల నుండి రెండు పంక్చర్ గాయాలు ఉండటం . కొన్నిసార్లు కాటునుండి విషం ఇంజెక్షన్ సంభవించవచ్చు.దీని వలన ఆ ప్రదేశంలో ఎరుపు, వాపు మరియు తీవ్రమైన నొప్పి కనిపించవచ్చు, ఇది కనిపించడానికి ఒక గంట సమయం పట్టవచ్చు.వాంతులు , అస్పష్టమైన దృష్టి, అవయవాలలో జలదరింపు మరియు చెమటలు సంభవించవచ్చు.చాలా కాటులు చేతులు, చేతులు లేదా కాళ్ళపై ఉంటాయి.భయం ఒక కాటును అనుసరించడం అనేది రేసింగ్ గుండె మరియు మూర్ఛగా అనిపించడం వంటి లక్షణాలతో సాధారణం .విషం రక్తస్రావం, మూత్రపిండాల వైఫల్యం , తీవ్రమైన అలెర్జీ ప్రతిచర్య, కాటు చుట్టూ కణజాలం మరణం లేదా శ్వాస సమస్యలను కలిగిస్తుంది .కాటు వల్ల అవయవం కోల్పోవడం లేదా ఇతర దీర్ఘకాలిక సమస్యలు లేదా మరణం కూడా సంభవించవచ్చు. ఫలితం పాము రకం, కాటుకు గురైన శరీరం ప్రాంతం, ఇంజెక్ట్ చేయబడిన పాము విషం పరిమాణం , కాటుకు గురైన వ్యక్తి యొక్క సాధారణ ఆరోగ్యం మరియు యాంటీ-వెనమ్ సీరమ్‌ను డాక్టర్ సకాలంలో అందించారా లేదా అనే దానిపై ఆధారపడి ఉంటుంది.చిన్న



సైజు కారణంగా పెద్దవారి కంటే పిల్లలలో సమస్యలు చాలా తీవ్రంగా ఉంటాయి.పాము విషానికి అలెర్జీ ప్రతిచర్యలు ఫలితాలను మరింత క్లిష్టతరం చేస్తాయి మరియు అనాఫిలాక్సిస్‌ను కలిగి ఉండవచ్చు , అదనపు చికిత్స అవసరమవుతుంది మరియు కొన్ని సందర్భాల్లో మరణానికి దారి తీస్తుంది.పాములు బెదిరింపులకు గురైనప్పుడు, ఆశ్చర్యపోయినప్పుడు, రెచ్చగొట్టబడినప్పుడు లేదా వాటిని మూలన పడేసినప్పుడు కాటువేసే అవకాశం ఉంది. ఎలుకల వంటి ఆహారం ద్వారా ఆకర్షితులైనప్పుడు పాములు నివాస ప్రాంతాలకు చేరుకునే అవకాశం ఉంది . రెగ్యులర్ పెస్ట్ కంట్రోల్ పాముల ముప్పును గణనీయంగా తగ్గిస్తుంది. స్థానిక ప్రాంతాలలో లేదా ప్రయాణంలో లేదా హైకింగ్ చేస్తున్నప్పుడు సాధారణంగా కనిపించే పాము జాతుల గురించి తెలుసుకోవడం ప్రయోజనకరం. ముఖ్యంగా ఆఫ్రికా, ఆస్ట్రేలియా, నియోట్రోపిక్‌లు మరియు దక్షిణ ఆసియాలో అనేక ప్రమాదకరమైన జాతుల పాములు ఉన్నాయి. ప్రమాదకరమైన పాములు అధికంగా ఉండే ప్రాంతాల గురించి తెలుసుకోవడం మరియు చివరికి నివారించడం-బలంగా సిఫార్సు చేయబడింది.అరణ్యంలో ఉన్నప్పుడు, ఎక్కువగా నడవడం వల్ల భూమి కంపనాలు మరియు శబ్దం ఏర్పడతాయి, ఇది తరచుగా పాములు ఆ ప్రాంతం నుండి పారిపోయేలా చేస్తుంది. ఏది ఏమైనప్పటికీ, ఇది సాధారణంగా వైపర్‌లకు మాత్రమే వర్తిస్తుంది,ఎందుకంటే ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో ఉన్న మాంబాస్ మరియు కో బ్రాస్ వంటి కొన్ని పెద్ద మరియు మరింత ఉగ్రమైన పాములు మరింత దూకుడుగా స్పందిస్తాయి. ప్రత్యక్ష ఎన్‌కౌంటర్‌ను ప్రదర్శించినట్లయితే, మౌనంగా మరియు కదలకుండా ఉండటం ఉత్తమం. పాము ఇంకా పారిపోకపోతే,నెమ్మదిగా మరియు జాగ్రత్తగా దూరంగా ఉండటం ముఖ్యం.రాత్రిపూట కట్టెలు సేకరించడం వంటి క్యాంపింగ్ కార్యకలాపాలలో నిమగ్నమైనప్పుడు ఫ్లాష్‌లైట్‌ని ఉపయోగించడం సహాయకరంగా ఉంటుంది. ముఖ్యంగా వెచ్చని రాత్రులలో పరిసర ఉష్ణోగ్రతలు 21C (70 F) కంటే ఎక్కువగా ఉన్నప్పుడు పాములు అసాధారణంగా చురుకుగా ఉంటాయి. బోలు లాగ్‌లలోకి గుడ్డిగా చేరుకోవద్దని, పెద్ద రాళ్లపైకి తిప్పవద్దని మరియు పాత క్యాబిన్‌లు లేదా ఇతర సంభావ్య పాము దాచుకునే ప్రదేశాల్లోకి ప్రవేశించవద్దని సూచించబడింది . రాక్ క్లైంబింగ్ సమయంలో , పాములు చలి-బ్లడెడ్ మరియు తరచుగా రాక్ లెడ్జ్‌ల పైన సూర్యరశ్మికి గురవుతాయి కాబట్టి, వాటిని ముందుగా పరిశీలించకుండా లెడ్జ్‌లు లేదా పగుళ్లను పట్టుకోవడం సురక్షితం కాదు .సాధారణంగా ఆరోగ్యవంతమైన పెద్దలకు ఒక మోస్తరు గాయం, కానీ అదే పాము పిల్లల పొత్తికడుపు లేదా ముఖాన్ని కాటు వేయడం ప్రాణాంతకం కావచ్చు. అన్ని పాముకాట్ల ఫలితం అనేక కారకాలపై ఆధారపడి ఉంటుంది. పాము రకం, పరిమాణం, శారీరక స్థితి మరియు ఉష్ణోగ్రత, వ్యక్తి వయస్సు, శారీరక స్థితి, కరిచిన ప్రాంతం, కణజాలం (ఉదా,



పాదం, మొండెం, సిర లేదా కండరం), ఇంజెక్ట్ చేసిన విషం మొత్తం, చికిత్స కనుగొనడానికి వ్యక్తికి పట్టే సమయం మరియు చివరకు ఆ చికిత్స నాణ్యత,పాముకాటు నిర్వహణ యొక్క వివిధ అంశాలపై క్రమబద్ధమైన సమీక్షల యొక్క అవలోకనం మెజారిటీ చికిత్సా పద్ధతుల నుండి సాక్ష్యం తక్కువ నాణ్యతతో ఉన్నట్లు కనుగొనబడింది.ప్రపంచ వ్యాప్తంగా పట్టి పీడిస్తున్న సమస్య పాము కాటు. ఉష్ణమండల దేశాలు, తేమ ఎక్కువగా వున్న దేశాలు, ఉప- ఉష్ణమండల దేశాల్లో ఈ సమస్య ఎక్కువగా వున్నా పెద్దగా పట్టించుకోవడం లేదని నివేదికలు చెబుతున్నాయి.ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్.ఓ) నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 54 లక్షల మంది పాముకాటుకు గురవుతున్నారు. వీరిలో చాలా మంది పాము విష ప్రభావానికి గురవుతున్నారు.వీరిలో అత్యధికులు రకరకాల తీవ్ర అనారోగ్యాలతో బాధపడుతున్నారు. సుమారు 20 లక్షల మంది ఆసియా ప్రాంతంలో ప్రాణాలు కోల్పోతున్నారు. అకాల మరణంతో కుటుంబ సభ్యులకు తీవ్ర దు:ఖం కలగచేస్తున్నారు. ఇక, మన దేశంలో ఏటా కొన్ని వేల మంది పాముకాటుకు గురై, కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. మరెందరో వివిధ అనారోగ్యాలకు గురవుతున్నారు. "యాక్సిడెంటల్ డెత్స్ అండ్ ఫారమ్ సూసైడ్స్ ఇన్ ఇండియా" నివేదిక ప్రకారం మనదేశంలో 2021లో 10,450 మంది పాముకాటుకు గురైనారు.వీరిలో 10,382 మంది మరణించగా, 64 మంది గాయాలు పాలైనారు. ఈ మరణించిన వారిలో పురుషులు 6432, మహిళలు 3950. అత్యధిక మరణాలు మధ్యప్రదేశ్‌లో (2732) సంభవించగా, రెండవ స్థానంలో ఒడిషా (1019), తర్వాతి స్థానాలలో ఛత్తీస్‌గఢ్ (909), ఉత్తరప్రదేశ్ (844) నిలిచాయి.'ట్రెండ్స్ ఇన్ స్నేక్ డెత్స్ ఇండియా' నివేదిక ప్రకారం 2000 నుండి 2019 మధ్యలో 28 లక్షల పాముకాటు కేసులు నమోదయ్యాయి. వీరిలో 12 లక్షల మంది మృతి చెందారు. సగటున ప్రతీ ఏటా 58,000 మంది పాముకాటుకు బలవుతున్నారు. వీటిలో 94 శాతం శాతం మరణాలు గ్రామీణ ప్రాంతాల్లో సంభవిస్తున్నాయి. మరీ ముఖ్యంగా 8 రాష్ట్రాల్లో (బీహార్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఒడిషా, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్) 70 శాతం మరణాలు నమోదయ్యాయి.వర్షాకాలంలో ఈ సంఘటనలు ఎక్కువగా ఉంటున్నాయి. ఉష్ణ మండలాలు, తేమగా ఉన్న ప్రాంతంలో, వ్యవసాయం లేదా అటవీ ప్రాంతంలో పాముకాటుకు ఎక్కువగా గురవుతున్నారు. దీనికి కారణం ఎక్కువ విషపూరితమైన పాములు ఈ ప్రాంతంలో సంచరిస్తున్నాయి. మన దేశంలో విషపూరితమైన పాములు ఎక్కువగా లేవు. కానీ, ది ఇండియన్ కోబ్రా, ది కామన్ క్రెయిట్, రస్సెల్స్ వైపర్, సా స్కేల్డ్ వైపర్ వంటి పాములు అత్యంత విషపూరితమైనవి. గ్రామీణ ప్రాంత పేద ప్రజలు పాముకాటుకు ఎక్కువగా గురవుతున్నారు. వ్యవసాయ పనులు చేస్తూ, ప్రయాణంలో, కొన్ని సందర్భాల్లో రాత్రి నిద్రించే సమయంలో పాము కాట్లు ఎక్కువగా జరుగుతున్నాయి. రవాణా సౌకర్యాలు, వైద్య సదుపాయాలు సరిగ్గా లేకపోవడంతో మరణాలు సంఖ్య అధికంగా ఉంటుంది. ఆధునిక వైద్య విధానాలు అందుబాటులో ఉన్న ఇప్పటికీ ఎంతోమంది ప్రజలు నాటు వైద్య విధానాలను అవలంబిస్తూ పాముకాటుకు గురైనప్పుడు చనిపోవడం జరుగుతోంది. పాము కాటుకు గురైన వ్యక్తికి తొలి మూడు గంటల్లో మెరుగైన చికిత్స అందక 10 సంవత్సరం 60,000 మంది ప్రాణాలు కోల్పోతున్నారు వీరిలో 75 % -80 % మంది వైద్యాన్ని నిర్లక్ష్యం చేయటం వల్లనే వచ్చివాత పడుతున్నారని సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ తాజా అధ్యయన నివేదిక తెలిపింది. పాముకాటు బాధితులకు కొన్ని సందర్భాల్లో నాటువైద్యం ఫలితాలు ఇస్తున్నప్పటికీ ఇష్ట సమయాల్లో మాత్రం పాము కరిచినటువంటి వ్యక్తులు తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోవలసి వస్తుంది. మన దేశంలో 60 రకాలకుపైగా విష సర్పాలు మనుగడ సాగిస్తూ ఉన్నాయి. పాము కాటు బాధితులకు తొలి మూడు గంటల్లో అనగా దాన్ని గోల్డెన్ అవర్స్ అంటారు. ఈ గోల్డెన్ అవర్ లో యాంటీ వీనండోస్ ను అందించగలిగితే ఎన్నో మరణాలను నియంత్రించవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. ప్రస్తుతం మన దేశంలో యాంటీ వీరంకు బారి డిమాండ్ ఉంది 80% యాంటీవీరములు తమిళనాడులోని ఇరుల సహకార సంఘం నుంచి సేకరిస్తున్నారు. అయితే పర్యావరణ భౌగోళిక అంశాలను బట్టి సర్పాల విషతీవ్రత భిన్నంగా ఉంటుందని ఈ నేపథ్యంలో ప్రాంతాలను బట్టి ఈ యాంటీవీనమ్ ను తయారు చేసుకోవాలని అంటున్నారు. పాము కాటు వేసినటువంటి వ్యక్తికి ప్రథమ చికిత్స పోయే అవగాహన చేయించాలి. మెరుగైన చికిత్స లేకపోతే పక్షవాతం, కణజాలం నిర్వీర్యం కావడం మెదడులో రక్తం గడ్డ కట్టడం వలన 80% మరణాలు సంభవిస్తున్నాయి.



**డాక్టర్ మోటె చిరంజీవి**
**సామజిక వేత్త, విశ్లేషకులు**
**సెల్ : 9949194327**

## తరువుల తలపులు

కొమ్మలతో ఎదుగుతుంది
ఆకులతో పచ్చబడుతుంది
పూతతో పరిఢవిల్లుతుంది
పూలతో ప్రకాశించుతుంది

పరిమళంతో పరవశపరుస్తుంది
ఫలాలతో నోరూరిస్తుంది
పక్షులతో సావాసంచేస్తున్నది
కాయలతో కడుపునింపుతుంది

చల్లనినీడతో అలసటతీరుస్తుంది
మెల్లనిగాలితో స్వేదాన్నితుడుస్తుంది
కొయ్యలతో కుర్చీలుచేసుకోమంటుంది


మానులతో మంచాలుచేసుకోమంటుంది

పచ్చదనంతో పొంకాలుచూపుతుంది
స్వచ్ఛగాలితో ప్రాణాలునిలుపుతుంది
చెట్లతో చెలిమిచేద్దాం
మొక్కలతో మిత్రుత్వానిసాగిద్దాం

తరువులతో తనువులతరిద్దాం

వృక్షాలతో వృద్ధిచెందుదాం
ప్రకృతికి వందనాలుచెబుదాం
సాహితికి ప్రణామాలర్పిద్దాం

**గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్**
**భాగ్యనగరం**



## పుస్తకం ఓ మంచి నేస్తం

పుస్తకం అమ్మలా
లాలిస్తుంది
నాన్నలా ఆదరిస్తుంది
గురువులా బోధిస్తుంది
ఒంటరితనాన్ని పారదోలి
అక్కున చేర్చుకుంటుంది
బాధపడే వారిని
ఓదార్చుతుంది
అలసిన మనసుకు
సేద తీర్చుతుంది
పుస్తక పఠనంతో
చైతన్యం
పుస్తక పఠనం
మానవ వికాసం
సాంస్కృతిక
పురోగతికి బాట
పుస్తకాలు
జ్ఞాన నిలయాలు
అజ్ఞానాన్నిపారదోలే
విజ్ఞాన విపంచులు
వివేకం విచక్షణ
విశ్లేషణా సామర్థ్యాల
వికాస కేంద్రాలు

అన్ని వయసుల వారికి
పుస్తకాలు ఆత్మీయనేస్తం
మేధోమథనానికి వేదిక
సృజనకు సాన పెట్టేది
శాస్త్రీయ ఆలోచనకు
బీజం వేసేది
చర్చలకు వేదికై
విజ్ఞాన విపంచియై
వర్ధిల్లేవి పుస్తకాలే
పుస్తకాలు సకల సమగ్ర
సమాచార నిధి చరిత్ర
సంస్కృతి నాగరికత
వారసత్వానికి వారధి
విజ్ఞాన వికాస సారథి

పుస్తక పఠనం
అజ్ఞానాన్ని పారద్రోలి
విజ్ఞాన వికాసానికి
దోహదం చేస్తుంది
పుస్తకాలు
విశ్వంలోని
సమాచారాన్ని
ముంగిట్లోకి చేర్చి
విశ్వ విజేతలుగా
ఎదగడానికి బాట చూపుతాయి
మానవ జాతికి
దశదిశ నిర్దేశకత్వంలో
మార్గదర్శిగా నిలుస్తాయి
జీవన సాఫల్యతకు
దిక్సూచి పఠనం
భారతీయ సంస్కృతి
చాటేదిజి
పుస్తకం పఠనంతో
పదజాలం పఠనం
ప్రపంచ దేశాల
సంభందాల వారధి
పఠనంతో ప్రగతి పురోగతి

**నేదునూరి కనకయ్య**
**అధ్యక్షులు, తెలంగాణ ఎడుకేషన్ ఫోరం**

# జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు ఎదగాలి

- టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి
- పండుగ వాతావరణంలో సీఎం కప్ క్రీడా పోటీలు
- సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయ అంతర్జాతీయ పోటీలకు సిద్ధం చేయడం కోసం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా స్టేడియంలో జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను, ఎన్.సి.సి విద్యార్థుల, క్రీడాకారుల కవాతు, గౌరవ వందనం స్వీకరించిన అనంతరం టార్చ్ వెలిగించి సీఎం కప్ క్రీడలను క్రాంతి వల్లూరు లాంఛనంగా ప్రారంభించారు. టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. టాస్ వేసి కబడ్డీ పోటీలను ప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, వాలీబాల్ ఆటను టాస్ వేసి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు 27 మండలాలు ,8 మునిసిపాలిటీలు క్రీడలలో పాల్గొనడం జరిగిందన్నారు. వాటిలో ఖో ఖో ,కబడ్డీ ,యోగా, చెస్‌లలో 1000 మంది క్రీడా కారులు పాల్గొనడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్న క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారని వారికి అవకాశాలు లేక వారి ప్రతిభ ప్రపంచానికి తెలియకుండా పోయిందన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు రూపొందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. క్రీడలు మానసికల్లాసానికి శరీర దృఢత్వానికి క్రమశిక్షణకు తోడ్పడుతాయన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు చదువులో కూడా ప్రతిభ కనబరుస్తారన్నారు. ప్రతి ఒక్కరూ చదువుతోపాటు వారికి ఇష్టమైన ఏదో ఒక క్రీడలు రాణించాలని కలెక్టర్ సూచించారు. తాను సైతం బాస్కెట్బాల్, జిల్లా స్థాయి టోర్నమెంట్లు పాల్గొన్నట్లు అనంతరం కాలేజీ స్థాయిలో బ్యాడ్మింటన్, టెన్నిస్ పోటీల్లో పాల్గొన్నట్లు కలెక్టర్ తెలిపారు. గెలుపు ఓటములను సమంగా స్వీకరించాలన్నారు. గెలుపుతో పొంగిపోవద్దని ఓటమితో కూంగిపోవద్దని గెలుపు కోసం ప్రయత్నించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జాతీయస్థాయి క్రీడలలో పాల్గొని ఎక్కువ పథకాలు తేవడమే ముఖ్యఉద్దేశమని అన్నారు. టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు పండుగ వాతావరణంలో ప్రారంభమయ్యాయని అన్నారు. ఈ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశం గ్రామీణ యువతలోని ప్రతిభను వెలికితీయడం. ప్రతిభావంతులను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా దేశానికి పతకాలు సాధించడమే ప్రభుత్వ లక్ష్యం అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, జిల్లా లైజనింగ్ ఆఫీసర్ ఫర్ స్టేట్ లెవెల్ టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ, స్కూల్ గేమ్స్ జిల్లా సెక్రెటరీ అమూల్యమ్మ, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే స్పందించారు ...15 లక్షలు మంజూరు చేశారు



**పెబ్బేరు, డిసెంబర్ 16 (జనం సాక్షి) :** పెబ్బేరు మండలంలో పర్యటించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అందించారు. సీసీ రోడ్డు నిర్మాణానికి 15 లక్షలు మంజూరు చేశారు. పట్టణ రెండవ వార్డ్ కౌన్సిలర్ మంద అక్కమ్మ తమ వార్డులో ఉన్న కొన్ని సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మరీ ముఖ్యంగా... లిపెబ్బేరు వనపర్తి మెయిన్ రోడ్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు రోడ్డుచాలా ఇబ్బందికరంగా ఉంటుంది. గత పది సంవత్సరాలలో అధికారంలో ఉన్నటువంటి నాయకులు పట్టించుకోలేదన్నారు. వనపర్తి అభివృద్ధిలో భాగంగా... తాము అడిగిన వెంటనే స్పందించి సీసీ రోడ్ కోసం 15 లక్షల రూపాయలు మంజూరు చేయడం పట్ల వార్డు తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ వనపర్తి జిల్లా మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గంధం రాజశేఖర్, పెబ్బేరు మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి రంజిత్ కుమార్, గౌని యుగంధర్ రెడ్డి, కొంతం దయాకర్ రెడ్డి,మరియు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూదేవి హిల్స్ భూముల సర్వే చేయించండి

- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



**హైదరాబాద్, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** గాజులరామారం రెవిన్యూ పరిధి భూదేవిహిల్స్ లో ప్రభుత్వ, ప్రైవేట్ భూములు ఓవర్లాపింగ్ సమస్య ఉందని దానిని అసారా చేసుకొని భూకబ్జాదారులు ప్రభుత్వ భూమిని కూడా తన భూమే అని చెప్పి ప్లాట్లుగా చేసి సుమరు 15 నుండి 20లక్షలకు అమ్ముతు ప్రజలను మోసం చేస్తున్నారని కావున వెంటనే సర్వే నిర్వహించి ఎంత ప్రభుత్వ భూమి, ప్రైవేట్ భూమి ఉందొ తేల్చాలని నేడు కలెక్టరేట్లో ప్రజావాణి సందర్భంగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2018కోర్టు సర్వే చెయ్యాలని ఆదేశాలు ఇచ్చినప్పటికి నేటికీ కూడా సర్వే చెయ్యకపోవడం అధికారుల పనితీరు ఎలా ఉందొ తెలియచేస్తుందని, అధికారుల నిర్లక్ష్యానికి కారణం అలసత్వమా లేక భూకబ్జాదారులతో ఏమైనా లాలూచి పడ్డారా అని ఆలోచించాల్సి వస్తుందని వెంటనే సర్వే చెయ్యకపోతే అదే కోర్టుకు అధికారులను పిలిపించాల్సి వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి వెంటనే డీఐని పిలిపించి సర్వే కోసం ఏర్పాట్లు చేసుకొని హద్దులు తేల్చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ పాల్గొన్నారు.

# ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి


- నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్



**నారాయణపేట జిల్లా బ్యూరో, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అధికారులను ఆదేశించారు.సోమవారం బాధితుల నుండి 7 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సిఐ, ఎస్సైలకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదు దారులకు సూచించారు.భూములకు సంబంధించి గొడవలు పెట్టుకోరాదు అని అందరూ సామరస్యంగా మాట్లాడుకొని పరిష్క రించుకోవాలి కోరారు. అధికారులు బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికా రులకు సూచించారు.అలాగే ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారాన్ని బాధితులకు తప్పకుండా తెలపాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగు తున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమ త్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# ఏడాది పూర్తైనా ఇచ్చిన హామీల అమలేది..?

- టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి మెమోరాండం



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయినా విద్యారంగానికి, ఉపాధ్యాయులకు ఇచ్చిన చాలా హామీలు నేటికీ నెరవేర్చకపోవడం, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం మెమోరాండం అందజేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఉపాధ్యాయులకు హామీ ఇచ్చిన ప్రకారం రెండు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న అన్ని రకాల బిల్లులను సత్వరమే విడుదల చేయాలని, ఇకనుంచి ఎప్పటి బిల్లులు అప్పుడే చెల్లించాలని, ఉద్యోగ విరమణ పొందిన వారికి ఇవ్వాల్సిన చెల్లింపులు వెంటనే అందజేయాలని ఆ లేఖలో డిమాండ్ చేశారు. జి.ఓ.317 వల్ల స్థానికత కోల్పోయిన అందరిని బేషరతుగా సొంత జిల్లాలకు పంపాలని, పెండింగులో ఉన్న డి. ఏ. లను విడుదల చేయాలని, అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పి.ఆర్.సి. అమలు చేస్తామన్న, సీపీఎస్ ను రద్దు చేస్తామన్న వాగ్దానాన్ని ఇప్పటికైనా నిలుపుకోవాలని, విద్యారంగానికి బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు యాదగిరి ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ సంగయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నా సత్యశోధన యాత్ర భవిష్యత్ తరాల కోసమే..




- డాక్టర్ ఎస్ విజయ్ కుమార్

**వీపనగండ్ల, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** అక్టోబర్ రెండవ తేదీ నుండి జోగులాంబ గద్వాల జిల్లా నుండి విశ్రాంత జిల్లా విద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమైన బాపు బాటలో సత్యశోధన యాత్ర వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామానికి సోమవారం చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ విజయ్ కుమార్ ను పాఠశాల సిబ్బంది శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ.... నా సత్యశోధన యాత్ర భవిష్యత్ తరాల కోసమే బాపు బాటలో అందరూ పయనించాలని యాత్ర చేస్తున్నాను తెలిపారు. రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, న్యాయ కోవిదులు సమాజ శ్రేయస్సు కోరే ప్రతి ఒక్కరు తమ ఆలోచన విధానాలు మార్చుకొని సత్య శోధన మార్గం ఎంచుకుని సమాజంలో మార్పు తీసుకురావాలని కోరారు. అహింస, శాంతి వంటి మార్గాలను ప్రజలు ఎంచుకోవడం ద్వారా సమాజంలో ఎలాంటి హింస సంఘటనలకు అవకాశం ఉండదని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించాలని హితవు చెప్పారు. ప్రథమంగా తల్లిదండ్రుల ఆలోచన విధానం మారాలని కుటుంబ వ్యవస్థ విద్యార్థులకు మొదటి పాఠశాల అని ఆవు చేను మేస్తే దూడ గట్టున మేస్తుందా? సామెతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ వర్ధన్ చారి, ఉపాధ్యాయులు బలరాముడు, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, బక్కన్న,గుప్తా, గోపాల్ నాయక్, మన్యం, కళావతి, గీతాంజలి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు



**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** ఆది, సోమవారాల్లో రెండు రోజులపాటు నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం జరిగిందని, పరీక్షల నిర్వహణ కొరకు 25 పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు 144 సెక్షన్ తొ పాటు అన్ని రకాల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 8,722 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా, మొదటి రోజు ఆదివారం రెండు సెషన్లలో పరీక్షకు 49.48 శాతం మంది హాజరయ్యారు. ఇక రెండవ రోజు సోమవారం రెండు సెషన్లలో 48.06 శాతంమంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

## న్యాల్‌కల్‌లో 6.7డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు



**న్యాల్‌కల్, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** గత మూడు రోజులుగా రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్, న్యాల్ కల్, కొహీర్ మండలాల్లో అత్యల్పంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సాధారణ ఉష్ణోగ్రత కంటే అత్యల్పంగా నమోదు కావడంతో ప్రజానికం తో పాటు మూగ జీవాలు గజ గజ వణికి పోతున్నాయి. జహీరాబాద్ మండలంలోని సత్వార్ లో 6.6, మండల కేంద్రమైన న్యాల్ కల్, కోహేర్ లో 6.7 ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సాధారణ ఉష్ణోగ్రతలు 29.7 కు గాను ఏకంగా 6.6, 6.7, 6.8 లకు తగ్గిపోవడంతో జనాలు ఇండల్లోంచి బయటికి రాలేని పరిస్థితి నెలకొంది. తెల్లవారుజామున్నె పొగ మంచు పేరుక పోవడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల వివరాల సేకరణలో వేగం పెంచాలి

- అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి బ్యూరో, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** ఇందిరమ్మ ఇళ్ల వివరాల సేకరణలో వేగం పెంచాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. ఇళ్ళు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక యాప్ ద్వారా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తుంది. సోమవారం ఉదయం అదనపు కలక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల వివరాల సేకరణ ప్రక్రియను పరిశీలించారు. పకడ్బందీగా సర్వే నిర్వహించడంతో పాటు సర్వే త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో 750 కన్నా ఎక్కువ ఇళ్ళు ఉంటే మరో లాగిన్ సృష్టించి మరొకరికి సర్వే బాధ్యతలు అప్పగించాలని సూచించారు. ఉదయం పెద్దగూడెం, పెద్దగూడెం తాండాలో సర్వే పరిశీలించిన అదనపు కలెక్టర్ సాయంత్రం వనపర్తి మున్సిపాలిటీలోని బ్రహ్మం గారి విధి, కొత్తకోట మున్సిపాలిటీలో సర్వేను పరిశీలించారు.

# ఉద్యోగులు విధుల పట్ల నిబద్ధత ఉండాలి

- డీఎంహెచ్ఓ, డిఆర్డిఓ కార్యాలయాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** ఉద్యోగులు విధులను నిబద్ధతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం చౌరస్తా వద్ద గల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయాన్ని, పక్కనే ఉన్న డి ఆర్ డి ఓ కార్యాలయాన్ని ఉదయం 11: 30 గంటలకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయానికి వెళ్లిన కలెక్టర్ అక్కడి స్టాఫ్ హాల్ తో పాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారి గదిని చూశారు.గదిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని లేకపోవడంతో ఇంకా రాలేదా ? అని కలెక్టర్ అక్కడి సిబ్బందిని ప్రశ్నించగా మక్తల్ నియోజకవర్గంలోని కర్ని గ్రామానికి డీఎంఅండ్ హెచ్ ఓ విజిట్ కు వెళ్లిందని సిబ్బంది తెలిపారు. మిగతా స్టాఫ్ ఎవరెవరు వచ్చారని అడిగి తెలుసుకున్న కలెక్టర్ అటెండెన్స్ రిజిస్టర్ ను తీసుకుని ఎవరెవరు వచ్చా రు? ఎవరెవరు రాలేదో పరిశీలించారు.కార్యాల యంలో కొందరూ ఉద్యోగులు డిప్యూటేషన్ పై వెళ్లారని, మరి కొందరు గ్రూప్ -2 పరీక్ష కు వెళ్లినట్లు అక్కడి సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు.కార్యాలయానికి వచ్చిన వారందరితో ఎవరెవరు ఏ ఏ పని చేస్తున్నారని, వాళ్ళ డెజిగ్నేషన్ ను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పక్కనే ఉన్న డిఆర్డిఏ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేయగా అక్కడ కూడా డిఆర్డిఓ, అడిషనల్ డిఆర్డిఓ గదులు మూసి ఉన్నాయి. కార్యాలయంలో చాలా కుర్చీలు ఖాళీగానే ఉండటంతో కార్యాలయ హాజరు రిజిస్టర్ ను చూసి, విధులకు హాజరైన సిబ్బంది తో ఆమె మాట్లాడారు.చాలా మంది కార్యాలయానికి ఎందుకు రాలేదని సెలవు పెట్టారా అని కలెక్టర్ ప్రశ్నించారు. గ్రూప్ -2 పరీక్ష కు వెళ్లారని సిబ్బంది చెప్పడంతో అందరూ పరీక్ష కు వెళ్ళారా అని నిలదీశారు.అలాగే సెర్ప్ విభాగాన్ని తనిఖీ చేసి అక్కడి ఉద్యోగుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు.సెర్ప్ విభాగంలో ఇద్దరు డీపీఎం లు, ఒక సీసీ ఉండటంతో ఎవరెవరు ఏ ఏ విధులు నిర్వహిస్తారని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## కుక్కల బెడద నుంచి కాపాడాలని ప్రజావాణిలో ఫిర్యాదు



**రేగోడ్, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** కుక్కల బెడద నుండి కాపాడాలని రేగోడ్ మండలంలోని కొండాపూర్ గ్రామస్తులు మండల కేంద్రమైన రేగోడు తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం నాడు సిబ్బంది లక్మయ్య కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల గ్రామ శివారులో ఒక మృతదేహం లభ్యం కాగా దానిని ఊర కుక్కలు మృతదేహాన్ని తిన్నట్లుగా గ్రామస్థులందరం అనుమానం వ్యక్తం చేస్తున్నామని,అదేవిధంగా గ్రామంలోని ప్రధాన వీధుల్లో కుక్కలు తిరుగుతూ కొన్నీ కుక్కలు వింత ప్రవర్తనతో మొరగుతుండడంతో గ్రామస్థులం అందరం భయాందోళనకు గురవుతున్నామని,కావున మా గ్రామస్థులపై దయతలచి కుక్కల బారి నుండి కాపాడాలని కోరుతున్నట్లు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పండరీ, లక్ష్మన్ రావు. పెద్దగంజి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
17 డిసెంబర్ 2024

# నూతన కోర్టు భవనాల స్థలం మార్పిడి న్యాయమైనదే..

• ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నాయకుల డిమాండ్



**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** పదిరోజులుగా బార్ అసోసియేషన్ నాయకత్వంలో కోర్టు విధులు బహిష్కరించి గద్వాల న్యాయవాదులు చేస్తున్న నూతన కోర్టు భవనాల స్థల మార్పిడి డిమాండ్ న్యాయమైనదే, సమస్య సత్వరం పరిష్కరించాలి సోమవారము తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కోర్టు భవనాలు గద్వాల పట్టణానికి సుదూరంగా, కక్షిదారులకూ,ప్రజలకూ అందుబాటులో లేకుండా,ఏమాత్రం సౌకర్యం లేని పుదూరు శివారు, అనంతపురం గ్రామ గుట్టల వెనుక నిర్మించాలనుకోవడం అత్యంత అవివేక చర్య అని,కక్షిదారులకూ, ప్రజలకూ సౌకర్యవంతమై, అనుకూలతలతో ఉండే స్థలంలోనే నూతన కోర్టు భవన సముదాయాలు నిర్మించాలని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం గద్వాల జిల్లా శాఖ డిమాండ్ చేసిందనీ, గద్వాలకు సుదూరంగా కోర్టు భవంతులు నిర్మించాలనే ఆశాస్త్రీయ ఉత్తర్వులు రద్దుచేయాలని బార్ ఏకగ్రీవ నిర్ణయంలో భాగంగా న్యాయవాదులు పదిరోజులపైగా కోర్టువిధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్నా ప్రజాప్రతినిధులూ, ప్రభుత్వమూ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించకపోవడం బాధాకరమనీ, గద్వాల జిల్లా ప్రజల,కోర్టుకు వచ్చే కాక్షిదారుల ప్రయోజనార్థమై పూదూరు శివారు ఉత్తర్వులు రద్దు చేసి కాక్షిదారులుగా కోర్టుకు పదిరోజులుగా వ్యయప్రాయాసాలతో వచ్చి మళ్ళి పోతున్న గ్రామీణ జన పరిస్థిని గమనం లోకి తీసుకుని, నావాదననే గెలవాలనే ఇగోలకు పోయి నూతన కోర్టు భవనాలు పట్టణానికి సమీపంలో జరగాలని చేస్తున్న డిమాండుకు ఆటంకాలు సృష్టిస్తున్న శక్తులను దూరం చేసి కాలయాపనకు తావులేకుండా సమస్య సత్వర పరిష్కారంలో భాగస్వాములు కావాలని ప్రజాప్రతినిధులకూ,ప్రభుత్వ అధికారులకూ బాధ్యత గల న్యాయవాదులకూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ. ఇక్బాల్ పాషా, గద్వాల జిల్లా పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర ప్రభాకర్,జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. ఏలీయా, జిల్లా కార్యదర్శి ఎండీ. దస్తగిరి, కార్యవర్గ సభ్యుడు ప్రకాష్ విజ్ఞప్తి చేశారు.

# కనుమరుగవుతున్న ఒగ్గు కళకు జీవం తీసుకొద్దాం



**తాండూరు, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** నేటి సమాజంలో కనుమరుగవుతున్న ఒగ్గు కళకు జీవం తీసుకువద్దామని కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పూజారి మల్లప్ప పేర్కొన్నారు. సోమవారం తాండూరు పట్టణం గంజ్ ఆవరణలోని దుకాణ సముదాయంలో నియోజకవర్గ కురుమ సంఘం ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కురుమ సంఘం సభ్యులు మాట్లాడుతూ యాలాల మండలం ఎన్కేపల్లి గ్రామంలో 18వతేదినుండి 21వ రోజుల పాటు శిక్షణ శిబిరం నిర్వహిస్తూన్నారు .రాబోయే తరాల మేలుకోసం శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ శిబిరాన్ని కురుమ సోదరు లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సుమారు 100మందితో శిబిరం 21రోజుల పాటు అన్ని వసతుల తో ఏర్పాటు చేస్తున్నామన్నారు.అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పూజారి మల్లప్ప,ఎంకేపల్లి పూజారి కిష్టప్ప,గౌతపూర్ పూజారి చంద్రప్ప,అగ్గనుర్ పూజారి మల్లప్ప,ఒగ్గుబీర్ల కళాకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పూజారి శాంతప్ప, ఉపాధ్యక్షుడు పూజారి శంకరప్ప ,ప్రధానకార్యదర్శి ఒగ్గుబీరు, కథల కిష్టప్ప,జిల్లా సలహాదారుడు నాగులపల్లినరసింహ, తాండూర్ పట్టణ అధ్యక్షుడు మరాఠీ నర్సింలు, నియోజకవర్గ అధ్యక్షుడు నాగరం జగదీష్,ఉపాధ్యక్షుడు పూజారి పాండు,గౌరవ అధ్యక్షుడు చీమల నర్సింలు,తాండూర్ మండల అధ్యక్షుడు జినుగుర్తి నర్సింలు, కుర్వ బాలు, హన్మయ్య, గౌతపూర్ వెంకటయ్య,సాయి పూర్ హనుమంతు, భాసుపల్లి మల్కాప్ప, రవి, రాములు,యాదగిరి తదితర కులబంధావులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇల్లంబర్తి



**హైదరాబాద్, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** జిహెచ్ఎంసి కమిషనర్‌గా పదవి బాధ్యతలు తీసుకున్న ఇల్లంబర్తిని జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని వారి ఛాంబర్ లో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

## వ్యక్తిని హత్య చేసిన అన్నతమ్ముడు



**మల్కాజిగిరి, డిసెంబర్ 16 (జనంసాక్షి)**
ఓ వ్యక్తి సెల్‌ఫోన్ దొంగిలించాడనే అనుమానంతో అన్నతమ్ముడు ఇద్దరు హత్య చేసి పారిపోయిన సంఘటన నేరెడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ సందీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. మహారాష్ట్ర నాందేడ్ జిల్లాకు చెందిన హంతు(55) బ్రతుకుతెరువు కొరకు వలస వచ్చి సైనిక్ పురిలోని గోకుల్ నగర్ లో కుటుంబంతో కలిసి నివాసముంటున్నాడు. ఇతనికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. హంతు మద్యానికి బానిసై కొన్ని నెలలుగా ఇంటికి వెళ్లకుండా చిన్న చిన్న పనులు చేసుకుంటూ దొరికింది తింటూ మద్యం సేవించి రోడ్డు పక్కనే నివాసం ఉంటున్నాడు. ఆదివారం రాత్రి సాయి నగర్ కాలనీ ఆర్చ్ పక్కన ఉండే బిల్డింగ్ సెల్లార్ నందు హంతు పడుకొని ఉండగా గోకుల్ నగర్ లో నివాసం ఉంటున్న అన్నదమ్ములు గణేష్ దాస్(24) భగవాన్ దాస్(24) అక్కడికి చేరుకున్నారు. గణేష్ దాస్ యొక్క మొబైల్ ఫోన్ కనిపించకుండా పోయిందని హంతు ను అనుమానించి అతడే తీశారని అతనితో గొడవ దిగారు. హంతు తిరిగి ఎదిరించడంతో అతని చంపాలని ఉద్దేశంతో అన్నదమ్ములు ఇద్దరు పక్కనే ఉన్న బీర్ బాటిల్, చెక్క కర్రలతో తలపై కొట్టి తలను నేలకు గుద్దడంతో హంతు అక్కడికక్కడే మరణించాడు. నేరస్తులను అదుపులోకి తీసుకొని విచారించగా భగవాన్ దాసు తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటి దొంగతనం కేసులో నేరస్థుడని తెలిపారు.ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ తెలిపారు.

## ప్రభుత్వ హాస్పిటల్‌లో మౌలిక వసతులు కల్పించాలని మంత్రికి వినతి



**మల్కాజిగిరి, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** మల్కాజిగిరి లోని ప్రభుత్వ జిల్లా హాస్పటల్‌లో మౌలిక వసతులు కల్పించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహాను కలిసి హాస్పిటల్లో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చి వినతి పత్రాన్ని అందజేశారు.మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిని మరిన్ని సదుపాయాలతో పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా ఆధునిక వసతులతో ఆపరేషన్ థియేటర్,5 పడకల డయాలసిస్ యూనిట్, ట్రౌమ కేర్ యూనిట్, సిటిస్కాన్ సదుపాయాలు, డయాగ్నొస్టిక్ ల్యాబ్, బ్లడ్ బ్యాంక్, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చికిత్స చేసేందుకు అదనంగా మరో భవన సముదాయం, బోర్ వెల్, చెడిపోయిన లిఫ్ట్ ను మరమ్మత్తు చేయించాలని, బాత్రూం లు లేక పేషెంట్లు ఇబ్బందులకు గురవుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. సానుకూలంగా స్పందించి ఆయన సంబంధిత అధికారులను ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించినట్లు తెలిపారు.

# హద్నూర్ ఎస్ఐపై డీఎస్పీకి దళితుల ఫిర్యాదు



**న్యాల్‌కల్, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** గతంలో ప్రభుత్వం ఇండ్ల స్థలాల కోసం మాకు గ్రామ కంఠంలో ఖాళీ స్థలాలను కేటాయించింది. పూర్వీకుల వారసత్వంగా వచ్చిన ఆ ఖాళీ స్థలాల్లో ప్రస్తుతం పశువుల చెత్తను నిలువచేసి వాడు కుంటున్నాం. దశాబ్దాల కాలంగా ఆట్టి స్థలాలు మా ఆధీనంలోనే ఉన్నాయి. ఆట్టి స్థలాలపై ఎలాంటి అభ్యంతరాలు లేకున్నా స్థానిక హద్నూర్ ఎస్సై చల్లా రాజశేఖర్ తరచుగా వేధింపులకు గురి చేస్తున్నారూ అంటూ సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, వడ్డీ గ్రామానికి చెందిన పలువురు దళితులు జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. సోమవారం గ్రామానికి చెందిన ఇండ్ల స్థలాల బాధితులు, దళిత సంఘాల శ్రేణులు, గ్రామానికి చెందిన పలువురు దళితులు నేరుగా ఫిర్యాదు చేశారు. స్థలాలను ఖాళీ చేయాలని తరచుగా ఎస్సై చల్లా రాజశేఖర్ వేధింపులకు పాల్పడడంతో భయాందోళనకు గురవుతున్నామని ఫిర్యాదులో వాపోయారు. దళితులకు రక్షణ కల్పించి, తగు న్యాయం చేయాలని గ్రామానికి చెందిన దళితులు డీఎస్పీకి విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో సంఘం శ్రేణులు మల్లేశం, అనంతయ్య, విజయరావు, దీపక్, అశోక్, శ్రీకాంత్, ధనరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వేలో నిజమైన అర్హులను గుర్తించండి

• డిప్యూటీ కమిషనర్ రాజు



**మల్కాజిగిరి, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** ప్రజా పాలనలో ఇల్లు లేదని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి నివేదిక అందజేయాలని మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ రాజు సిబ్బందికి సూచించారు. సోమవారం ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మల్కాజిగిరి లో ప్రజా పాలన పథకంలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు మొత్తం 42,968 దరఖాస్తులు రావటం జరిగినది. సర్వే సిబ్బంది వారికి కేటాయించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. మొత్తం దరఖాస్తులను మొబైల్ యాప్ ద్వారా ఇంటింటికి వెళ్లి దరఖాస్తులను పరిశీలించాలని, ఇందుకు గాను డివిజన్ల వారీగా ఆరు బృందాలను ఏర్పాటు చెయ్యటం జరిగిందని తెలిపారు. సర్వే కోసం వచ్చిన అధికారులకు ప్రజలు సహకరించి అవసరమైన వివరాలు తెలపాలని సూచించారు.

# పేరుకుపోయిన చెత్త నిలువల తొలగింపు

• "జనంసాక్షి" కథనానికి స్పందన



**న్యాల్‌కల్, డిసెంబర్ 16 (జనం సాక్షి) :** పేరు గొప్ప.. ఊరు దిప్ప.. అన్న చందంగా మారిన మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో పేరుకు పోయిన చెత్త నిలువలపై.."జనంసాక్షి" ఈ నెల 16 సోమవారం ప్రచురించిన.."చెత్తకు కేరాఫ్ అడ్రస్ న్యాల్‌కల్" కథనానికి మండలం ప్రజా పరిషత్, స్థానిక పంచాయతీ రాజ్ అధికారులు స్పందించారు. ఎంపీడీఓ రాజశేఖర్, ఎంపీఓ సురేష్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ధనరాజ్ పర్యవేక్షణలో గ్రామంలోని పలుచోట్ల పేరుకు పోయిన చెత్త నిలువలను తొలగించి మెరుగుపరిచారు. జనసంచార ప్రదేశాలైన క్రాంతి గణేష్, క్రైస్తవ ప్రార్థన ఆలయ సమీపంలోని ప్రధాన రోడ్డు ప్రక్కన, అంగన్వాడి కేంద్రం, తదితర చోట్ల పేరుకుపోయిన చెత్తను తొలగించి మెరుగుపరిచారు. గ్రామంలో మెరుగైన పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపడతామని స్థానిక పంచాయతీ కార్యదర్శి ధనరాజ్ "జనంసాక్షి"కి వివరించారు. గ్రామంలో పేరుకుపోయిన చెత్త నిలువలను తొలగించి, మెరుగుపరచడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

## చెవిలో పువ్వులతో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన



**నారాయణపేట జిల్లా బ్యూరో, డిసెంబర్ 16 (జనంసాక్షి):** నారాయణపేట మున్సిపల్ పార్కు ధర్నా సెంటర్ దగ్గర ఐదవ రోజుకు చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె.నేడు ఐదవ రోజు చెవిలో పువ్వులు ఉంచుకొని తమ నిరసన తెలిపారు మా న్యాయమైన డిమాండ్లు అయిన మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలి, మహిళలకు ప్రత్యేక సెలవులు ఇవ్వాలి,ఆరోగ్యభీమ,జీవిత భీమా మరియు 25లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలన్న న్యాయమైన కోర్కెలు తీర్చాలంటూ గత ఐదు రోజులుగా సమ్మె చేస్తున్నామని ఇప్పటికైన ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి మాన్యాయమైన కోర్కెలను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లాగౌడ్,గౌరమ్మ, అల్తాఫ్,అన్వర్,రాజు,మనోహర్, నవీన్,యుగంధర్, అనిత,రవి, నరేష్ మగనూరు పిఆర్టియూ నాయకులు మరియు సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు

# ప్రజల ఆరోగ్య భద్రతే మాకు ముఖ్యం

• రాష్ట్రం మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**కడ్తాల్, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** పేద ప్రజల ఆరోగ్య ప్రయోజనాలే మాకు ముఖ్యమని ఉప్పల చారి టేబుల్ ట్రస్టు అధినేత, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు.సోమవారం కడ్తాల్ మండల పరిధిలోని అన్మాస్ పల్లి గ్రామంలో ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్,జర్పుల రాధకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు.డా ఉప్పల అఖిల్ బృందం కామినేని హాస్పిటల్ సహకారంతో 255 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఉచితంగా అందజేశారు.గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించినందున నిర్వాహకులకు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్,కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్,జోగు విరయ్య,కృష్ణయ్య,గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు మహేష్ యాదవ్,కంబాల రమేష్,ప్రేమ్ కుమార్,శ్రీను,కొప్పు కృష్ణ,పాండు,వగ్గు మహేష్,కృష్ణ,కిరణ్ పాల్గొన్నారు.

# 40 ఏళ్ళైనా పర్మినెంట్ కాని పంచాయతీ కార్మికులు



**వనపర్తి, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** పంచాయతీల్లో సుమారు 40 ఏళ్ళుగా పని చేస్తున్నప్పటికీ తమను పర్మినెంట్ చేయడం లేదని, పాలకులు వస్తున్నారు పోతున్నారే తప్ప పట్టించుకోవడం లేదని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) వనపర్తి జిల్లా నాయకులు ఎల్లస్వామి, కాసన్ నాయక్ పాన్గల్ మండల అధ్యక్షుడు సుగ్రీవుడు కార్యదర్శి యాదగిరి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పాన్గల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సీఐటీయూ సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులకు సుమారు నాలుగు నుండి పది నెలల వరకు వేతనాలు లేకుండా పస్తులుండి పనులు చేస్తు,అప్పుల పాలవుతున్నారని అన్నారు. వేతనాల బకాయిపై రాష్ట్ర వ్యాప్తంగా అనేకమార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని, మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల పంచాయతీ కార్మికులు ట్రాక్టర్ నడుపుతూ ,కరెంటు పనులు చేస్తూ 186 మంది చనిపోయారని, వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం గాని ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం గానీ అందలేదని అన్నారు. చనిపోయిన కుటుంబాలు దిక్కు లేకుండా వీధిన పడ్డాయని, పంచాయితీ ఉద్యోగ, కార్మికులు గ్రామాలలో పారిశుధ్యం ,మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరా, డెంగ్యూ, మలేరియా, కరోనా వంటి విపత్కర పరిస్థితిలో కూడా ప్రతినిత్యం ఉదయం నుంచి సాయంత్రం వరకు పనులు చేస్తున్నారని అన్నారు. పాలకులు పంచాయితీ సిబ్బంది పట్ల వివక్షత చూపుతున్నారని, మల్టీపర్పస్ వర్కర్ విధానం జీవో నెంబర్ 51 ద్వారా పడుతున్న ఇబ్బందులపై గత అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు మాట్లాడిన ఏ ప్రభుత్వం కూడా పట్టించుకోలేదని దుయ్యబట్టారు. బకాయిపడిన వేతనాలను చెల్లిస్తూ ప్రత్యేక గ్రాంట్ ను కేటాయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కారోబార్, బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం రూ.10 లక్షల వరకు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ తదిత సౌకర్యాలు కల్పించాలని పర్మినెంట్ చేయాలని కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ ఈ నెల 17న చలో హైదరాబాద్ కార్యక్రమం ఇందిరా పార్కులో నిర్వహిస్తున్నామని తెలిపారు.మండలంలోని గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులు, కారోబార్ ,బిల్ కలెక్టర్, స్లీపర్, పంప్ ఆపరేటర్ , ఎలక్ట్రిషన్, అటెండర్ తదితరులందరూ హాజరై విజయవంతం చేయవలసినదిగా కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ ప్రజావాణికి 142 దరఖాస్తులు



**హైదరాబాద్, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమీషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమీషనర్ పాల్గొని పలు సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలను అడుగుతూ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంపై ఆయా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రజావాణి ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 4 విన్నపాలు రాగా, పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాలకు పంపించడం జరిగింది. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 43 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 19, ఇంజనీరింగ్ 9, ఎఫ్.ఏ సెక్షన్ 4, ఎలక్ట్రికల్, అర్బన్ బయోడైవర్సిటీ 2 చొప్పున రాగా, ట్యాక్స్, అడ్మినిస్ట్రేషన్, శానిటేషన్, స్పోర్ట్స్, ఎస్టేట్, హెల్త్, లేక్స్ విభాగాలకు ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 99 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 53, సికింద్రాబాద్ జోన్ లో 20, శేరిలింగంపల్లి జోన్ లో 12, చార్మినార్ జోన్ లో 8, ఎల్బీనగర్ జోన్ లో 6 విన్నపాలు రాగా ఖైరతాబాద్ జోన్ లో ఎలాంటి ఫిర్యాదులు అందలేదు.

# ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీలు



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 16 (జనం సాక్షి):**

పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో మెదక్ నియోజక వర్గాన్ని అన్ని రకాలుగా పూర్తిగా భ్రష్టుపట్టించారని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఆరోపించారు. సోమవారం మెదక్ పట్టణంలోని పిల్లికొట్టాల్ లోని మెడికల్ కళశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం విద్యార్థినులకు ఇబ్బందులు లేకుండా... అన్ని వసతులతో తరగతుల ప్రారంభం కావాలనే లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి పథకం క్రింద క్యాంటిన్ ను ప్రారంభించారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ శివదయాల్, కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ లు ఉన్నారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో మెడికల్ కళాశాలకు కేవలం కొబ్బరికాయలతో సరిపెట్టారని ఆయన ఎద్దేవ చేశారు. అంతే కాకుండా నియోజక వర్గాన్నికి ఏ మాత్రం కూడా ఒరగబెట్టింది ఏమి లేదని ఆయన పేర్కొన్నారు.

**అభివృద్ధి పై అవినీతి చీడపురుగులు వాళ్లొద్దు**

**జిల్లా యంత్రాంగం కదలికలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తా**

**ఇందిరా మహిళాశక్తి పథకం క్రింద క్యాంటిన్ ను ప్రారంభించిన మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**

**విద్యా, వైద్య రంగంలో మెదక్ ను ముందుంచుతా..**

మెదక్ నియోజక వర్గాన్ని దశల వారీగా అభివృద్ధి పర్చడమే కాకుండా విద్యా, వైద్య రంగంలో మెదక్ ను ముందుస్థానంలో ఉంచుతానని నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. సోవారం మెడికల్ కళాశాల్లో ఆకస్మిక తనిఖీలో భాగంగా ఇందిరామహిళా శక్తి పథకం క్రింద క్యాంటిన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, కౌన్సిలర్ లు దాయర లింగం, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, ఆవారి శేఖర్, లక్ష్మినారాయణ గౌడ్, రాగి అశక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, గాడి రమేశ్, ఉమర్, శంకర్, రమేశ్ గౌడ్, లింగోజి, దేవుల, సాదిక్, ఎస్.డి. క్రిష్ణ, బాని, మాయ శ్రీను, సూఫి లతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయిలో పాల్గొని రాణించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16 (జనం సాక్షి)**





జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం స్థానిక ఇందిరా గాంధీ స్టేడియంలో చీఫ్ మినిస్టర్స్ కప్ 2024 జిల్లా స్థాయి పోటీలను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, చీఫ్ మినిస్టర్స్ కప్ 2024 సందర్భంగా జిల్లాలో గ్రామీణ, మండల స్థాయిల్లో క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందని, సోమవారం నుండి ఈ నెల 21 వరకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుచున్నదనీ తెలిపారు. 16 ఈవెంట్స్ లో 323 క్రీడాకారులు జిల్లా స్థాయిలో పాల్గొంటున్నారని, తెలిపారు. సి.ఏం. కప్ 2024 క్రీడల్లో 8000 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, ఇందులో 2000 మంది క్రీడాకారులు సెలెక్ట్ కావడం జరిగిందని తెలిపారు. గెలుపు ఓటమి లు కాకుండా పాల్గొనడం అనేది ముఖ్యమని అన్నారు. జిల్లా స్థాయి క్రీడా కారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ ను కనబరచాలనీ తెలిపారు. జాతీయ స్థాయి క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాట్లాడుతూ, ఆటలతో పాటు చదువులో రాణించాలని అన్నారు. క్రీడల పట్ల ముఖ్యమంత్రి సానుకూలం అని, క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ మాట్లాడుతూ, జిల్లాలోని 25 మండలాల్లో 8 వేల మంది క్రీడాకారులు పాల్గొన్నారని, చదువుతో పాటు సాంస్కృతిక, క్రీడల ల్లో రాణించాలని తెలిపారు. క్రీడల్లో ఆడి ఓడిన చింతించకూడదని, జిల్లా స్థాయి వరకు రావడం అభినందనీయమన్నారు. జిల్లాకు సి.ఎం. కప్ తీసుకురావాలని కోరారు. జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి జగన్నాథన్ మాట్లాడుతూ గ్రామ, మండల స్థాయిల్లో గెలుపొందిన క్రీడాకారులు 323 మంది జిల్లా స్థాయిలో ఆడుతున్నారని తెలిపారు. అనంతరం జిల్లా స్థాయి క్రీడలను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, వార్డ్ కౌన్సిలర్ వనిత, రాం మోహన్, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్స్, పి.ఈ.టీ.లు, పలు అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడా కారులు, పాల్గొన్నారు.

# మాత శిశు సంరక్షణ కేంద్రంలో రేడియాలజిస్టును నియమించాలి

**ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి**

**వనపర్తి,డిసెంబర్16 (జనంసాక్షి) :**




వనపర్తి జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో రేడియాలజిస్టును వెంటనే నియమించాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ నగర్ లో సీఐటీయూ ఆఫిస్ లో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల అధ్యక్షతన ఆ సంఘం సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కేంద్రంలో వారం రోజుల కిందట సర్వే నిర్వహించి అక్కడ ఉన్న సమస్యలు గురించి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి తెలియజేయడం జరిగింద న్నారు. సమస్యలు వెంటనే పరిస్కరిస్తామన్న కలెక్టర్ ఇప్పటికీ ఎటువంటి సమస్య పరిష్కారం చూపలేదన్నారు. ఆస్పత్రిలో స్కానింగ్ సెంటర్లు ఉండి కూడా స్కానింగ్ చేసే రేడియాలజిస్టులు, డాక్టర్స్ లేక గర్భిణీ స్త్రీలను బయటకు పంపిస్తున్నారని, దీంతో పేద కుటుంబాలు అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా రక్త పరీక్షలు చేసే దగ్గర డబ్బులు వసూలు చేయడం సరికాదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేటు సులభ్ కాంప్లెక్స్ నిర్మించి ప్రజలతో బకెట్ వాటర్ కి 40 నుండి 60 రూపాయల దాకా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వమే చొరవ తీసుకొని మూత్రశాలలు స్నానాపు గదులు నిర్మించాలి. పాటు డ్రైనేజీ లేక్ అవుతున్న పట్టించు కోనేటు వంటి పరిస్థితి అక్కడ ఉంది .మంచినీళ్లు సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. బయట డబ్బాలు పట్టుకొని కొనేటు వంటి పరిస్థితి కల్పిస్తు ఉన్నారు. ఆస్పత్రిలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించిన యెడల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు సిద్ధమవు తామని హెచ్చరించారు.సమావేశంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఉమా, సుశీలమ్మ,పావని, పార్వతి, సుశీల, శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయండి

## వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి వినతి

**మఖ్తల్, డిసెంబర్ 16 (జనంసాక్షి)**



మక్తల్ నియోజకవర్గ కేంద్రంతో పాటు ఆత్మకూర్ లోనూ డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి వినతిపత్రం అందించారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కార్యాలయంలో దామోదర్ రాజనర్సింహకు కలిసి మక్తల్ నియోజవర్గంలో డయాలసిస్ సెంటర్ లేకపోవడంతో నియోజకవర్గ ప్రజలు సుమారు 100కుపైగా కిలోమీటర్లు ప్రయాణించి డయాలసిస్ సేవలు పొందాల్సి వస్తుందని, ఇది డయాలసిస్ రోగులకు చాలా ఇబ్బందిగా మారిందని తెలియజేశారు. వెంటనే మక్తల్, ఆత్మకూర్ లలో డయాలసిస్ సెంటర్లను ప్రారంభించి, డయాలసిస్ రోగులకు ఉపశమనం కలిగించాలని విన్నవించారు. స్పందించిన వైద్యాలకు శాఖ మంత్రి వెంటనే అధికారులను పిలిపించే మక్తల్ నియోజకవర్గంలో డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు కోసం కావాల్సిన చర్యలను త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. వీలైనంత త్వరగా డయాలసిస్ సెంటర్లు ప్రారంభిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు.

# రోడ్డు వేయాలని జూలపల్లి గ్రామస్థుల పాదయాత్ర



**మహమ్మదాబాద్ ,డిసెంబర్ 16, (జనంసాక్షి ) :**

నంచర్ల గేట్ నుండి జూలపల్లి వరకు వెంటనే రోడ్డు వేయాలని గ్రామస్తులు సోమవారం పాదయాత్ర నిర్వహించారు . అనంతరం మహమ్మదాబాద్ మండల పరిదిలోని దేశాయిపల్లి ఎక్స్ రోడ్డులో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు ఈ సందర్భంగా పలుసంఘాల నాయకులు మాట్లాడుతూ .. గ్రామానికి వెళ్లేదారి కంకరతేలి గుంతలమయమై గోరంగా తయారైందని తెలిపారు . ప్రతినిత్యం విద్యార్థులు ,ఉద్యోగుల ,రోజుకూలీలు ఈ రోడ్డుగుండా వెళ్లాలంటేనే బయపడుతున్నారని ప్రతిరోజు ఏదోచోట ప్రమాదాలు జరుగుతునే ఉన్న ప్రభుత్వ అదికారులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు వాపోయారు .ఈ పాదయాత్రకు మద్దతుగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, జెడ్పిటిసి మాచారం శ్రీనివాస్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు, మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, జూలపల్లి మాజీ సర్పంచ్ కిరణ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రైతు సంఘం మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శి వై. లక్ష్మయ్యలు పాల్గొని మాట్లాడారు . ప్రభుత్వం స్పందించి వెంటనె రోడ్డు వేయకపోతే కలెక్టరేటుకు పాదయాత్ర ద్వారా ముట్టడి చేస్తామని, అలాగె ఎమ్మెల్యే ఇంటి ముట్టడికైనా సిద్ధ పడాలని నాయకులు గ్రామ ప్రజలకు పిలుపు ఇచ్చారు .

రానున్న కాలంలో అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ రోడ్ల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రోడ్డు వేయించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీ. నర్సింలు, జంబుల బాల్రెడ్డి, బోయిని రాజు, గొల్ల రాజు, జె.మధుసూదన్ రెడ్డి, పసుల రాజు, పాండు నాయక్, హరిచంద్ర నాయక్, గుండుమల నారాయణ, జోగులాలయ్య, జుంటిపల్లి అంజయ్య,కొత్త కేశవులు, పసుల ఆంజిలయ్య, ఈడిగి రవి, కాశినాథ్, కే. బాలోజీ, పాండు, మహేష్, ముక్కు శీను, వై. చెన్నయ్య, మైబు, కే. సుగుణమ్మ, జి పద్మ, కే, బాబమ్మ, తిరుపతమ్మ, అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పొరపాటు చేయొద్దు

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా,పొరపాట్లు లేకుండా పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ నారాయణపేట మండలం లోని జాజాపూర్ గ్రామం హరిజన వాడలో కొనసా గుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీ లించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇండ్లు నిర్మించాలనే ఉద్దేశం తో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దని కలెక్టర్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా సర్వే కొనసాగుతోందని ప్రతిరోజు సర్వే నివేదికలు ప్రభుత్వానికి ఆన్ లైన్ విధానం ద్వారా పంపించడం జరుగుతుం దన్నారు.ప్రభుత్వం సూచిం చిన ప్రకారం ఖచ్చితమైన సమాచారం క్షేత్రస్థాయిలో సేకరించాలని సిబ్బందికి సూచించారు. హరిజన వాడలోని రెండు నివాసాల వద్ద ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఎలా జరుగుతుందని ఇంది రమ్మ ఇళ్ల యాప్ ద్వారా కలెక్టర్ పర్యవేక్షించారు.కార్యక్రమంలో ఎంపీడీవో సుదర్శన్, ఈడిఎం విజయ్, గ్రామపంచాయతీ అధికా రులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు

**గ్రూప్ 2 పరీక్షా కేంద్రాలను పరిశీలించి డిఐజి ఎల్ఎస్, చౌహాన్**

**వనపర్తి క్రైమ్ డిసెంబర్ 16 (జనంసాక్షి)**



2వ రోజు గ్రూప్ 2 రాత పరీక్షలకు సంబంధించి వనపర్తి జిల్లా కేంద్రంలోని పరీక్ష కేంద్రాలను జోగులాంబ జోన్ డిఐజి ఎల్ ఎస్, చౌహాన్ వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి పరీక్ష సరళిని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పరిశీలించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తదితర పరీక్ష కేంద్రాలను పర్యావేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అందరు బాధ్యతగా పని చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని డిఐజి సూచించారు. డిఐజితో పాటు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు,వనపర్తి సీఐ, క్రిష్ణ,తదితరులు ఉన్నారు.

# ఏకాదశీ అధ్యయనోత్సవాలకు హాజరుకండి

**మంత్రి కొండా సురేఖకు భద్రాచలం ఆలయ అధికారుల ఆహ్వానం**

**హైదరాబాద్, డిసెంబర్ 16 (జనంసాక్షి)**



భద్రాచలం శ్రీ సీతారామంద్రస్వామి వారి దేవస్థానంలో 31 డిసెంబర్ 2024 నుండి 20 జనవరి 2025 వరకు నిర్వహించనున్న శ్రీ వైకుంఠ ఏకాదశీ అధ్యయనోత్సవములకు రావాల్సిందిగా అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖని భద్రాచలం ఆలయ అధికారులు ఆహ్వానించారు. ఈ మేరకు హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఆలయ ఈవో రమాదేవి, అర్చకులు మంత్రిని కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అర్చకులు మంత్రి సురేఖకి వేదాశీర్వచనం ఇచ్చి, స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల పోస్టర్ ను దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, అడిషనల్ కమిషనర్ జ్యోతిలతో కలిసి మంత్రి సురేఖ ఆవిష్కరించారు.

31 డిసెంబర్ నుండి స్వామివారికి దశావతార అలంకార సేవలు, జనవరి 9న తెప్పోత్సవం, జనవరి 10న ఉత్తర ద్వార దర్శనం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఈవో మంత్రి సురేఖకి వివరించారు. ఈ ఉత్సవాల నేపథ్యంలో భక్తులు పెద్దసంఖ్యలో భద్రాచలానికి తరలివచ్చే పరిస్థితులున్నందున భక్తులకు సౌకర్యాల కల్పనలో ఎలాంటి లోటుపాట్లు రావద్దని మంత్రి ఈవోకు సూచించారు. భద్రాచల దేవాలయ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల పురోగతిని మంత్రి సురేఖ తెలుసుకున్నారు.

# ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

**జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్**

**జగిత్యాల్ బ్యూరో , డిసెంబర్ 16,( జనం సాక్షి)**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు,కలెక్టర్ (లోకల్ బాడి) గౌతమ్ రెడ్డి,కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 17, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు,మధు సుధను,జివాకర్ రెడ్డి,కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అసలు ఆ ఊరికి ఏమైంది..



- కిడ్నీ వ్యాధితో గ్రామస్తుల అవస్థలు
- ప్రభుత్వ వైద్యం అందక ఇక్కట్లు
- ప్రైవేట్ వెళ్లేందుకు ఆర్థిక ఇబ్బందులు
- ఇది అనంతరం గ్రామంలో పరిస్థితి



**ఆ ఊరికి ఏమైందో అన్న ప్రశ్న ఇప్పుడు మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆ ఊరిలో అధికంగా ప్రజలు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. కిడ్నీ వ్యాధి కబళించేస్తుంటే ఏం చేయాలో దిక్కుతోజని స్థితిలో ఆ ఊరి ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. సకాలంలో ప్రభుత్వ వైద్యం అందకపోవడంతో రెండు నెలల వ్యవధిలో నలుగురు కిడ్నీ వ్యాధితో మృత్యువాతపడ్డారు. ప్రైవేట్ దవఖానకు వెళ్లి వైద్యం చేయించుకుందాం అంటే ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండటంతో ఇంటి వద్దనే ఉంటూ వైద్యానికి దూరమై, వ్యాధి తీవ్రత ఎక్కువ కావడంతో అనారోగ్యం పాలై మృత్యువాత పడుతున్నారు. ఇది జూలూరుపాడు మండల పరిధిలోని అనంతరం గ్రామంలో ప్రజల పరిస్థితి.**

**జూలూరుపాడు, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** అనంతరం గ్రామ ఉరి జనాభా 738 మంది. ఇందులో 38 మంది కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. గతంలో పోలిస్తే ఈమధ్య వైద్యశాఖ అధికారులు నిర్వహించిన సర్వేలో కిడ్నీ వ్యాధిగాస్తుల సంఖ్య పెరిగింది. దీంతో ఆ గ్రామస్తుల్లో ఆందోళన మొదలైంది. రోజురోజుకి కిడ్నీ వ్యాధిగ్రస్తులు పెరుగుతుండటంతో ఏం చేయాలో తెలియక గ్రామస్తులు బిక్కుబిక్కుమంటున్నారు. అయితే ఈ కిడ్నీ వ్యాధిగ్రస్తులకు సకాలంలో డయాలసిస్ సేవలు అందితే వ్యాధి నయమయ్యే అవకాశం లేకపోలేదు. డయాలసిస్ సేవలు స్థానికంగా లేకపోవడంతో కిడ్నీ వ్యాధిగ్రస్తులు డయాలసిస్ సేవలు కోసం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ప్రభుత్వ వైద్యశాలకు వెళితే అక్కడ సకాలంలో డయాలసిస్ సేవలు అందే పరిస్థితి లేదు. డయాలసిస్ సేవలు కోసం వైద్యశాలకు వెళ్లిన రోగులకు వైద్య సిబ్బంది నుండి నిర్లక్ష్యపు సమాధానాలు ఎదురవుతున్నాయి. బెడ్లు ఖాళీగా లేవు బెడ్లు ఖాళీ ఉన్నప్పుడు రండి ఇప్పుడు మేము ఏమి చేయలేము అంటూ వైద్యం అందించకుండా రోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సరే కదా ప్రైవేట్ దోహా నాకు వెళ్లి డయాలసిస్ సేవలు చేయించుకుందామంటే ఆర్థిక స్తోమత అంతంత మాత్రం గానే ఉండడంతో ఆ ఊరి గిరిజనులు వైద్యానికి దూరం అవుతున్నారు. దీంతో ఇళ్ల వద్దనే ఉండి మృత్యువాత పడుతున్నారు. ఇటీవల కాలంలో ఓ మహిళ, ఓ చిన్నారి సైతం ఈ వ్యాధితో మృతి చెందారు. ఆ వ్యాధి తీవ్రత ఆ గ్రామాన్ని ఏ విధంగా కబళించేస్తుందో అర్థమవుతుంది. ఈ వ్యాధి ఎందువల్ల తమ గ్రామంలో ప్రబలుతుందో అర్థం కాక ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. నీటి వలన లేక తినే ఆహారంలో లోపమా అని ఆ గ్రామస్తులు మదన పడుతున్నారు. అయితే ఇటీవల నీటిపారుదల శాఖ అధికారులు ఆ గ్రామంలోని నీటిని సేకరించి పరీక్షలు చేయగా ఆ నీటిలో ఎలాంటి లోపాలు లేవని తేల్చారు. ఇటీవల ఆ గ్రామంలో ఇదే వ్యాధితో మహిళ మృతి చెందడంతో వైద్య శాఖ అధికారులు గ్రామంలో సర్వే నిర్వహించారు. సర్వే నిర్వహించిన సమయంలో గ్రామస్తులు వైద్యశాఖ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డయాలసిస్ చేయించుకుందామని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే అక్కడ సిబ్బంది తమను పట్టించుకోవటం లేదని, నిర్లక్ష్యపు సమాధానంతో తమని అక్కనుండి పంపించేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి తమకు వైద్యం చేయించుకునే స్తోమత లేదని దీంతో చిన్న వయసులోనే తమ గ్రామంలో మృత్యువాత పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రభుత్వ డాక్టర్లు వాదన ఏంటంటే గ్రామస్తులు చిన్నచిన్న వ్యాధులు వచ్చినప్పుడు గ్రామీణ వైద్యుల వద్దకు వెళ్లి స్టెరాయిడ్స్ అధికంగా తీసుకోవడం వల్లే ఇలా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారని ఆరోపిస్తున్నారు. గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందిస్తామని, కిడ్నీ వ్యాధిగ్రస్తుల వివరాలను సేకరించి ఉన్నత అధికారులకు తెలియపరచి తక్షణమే డయాలసిస్ సేవలు అందే విధంగా చర్యలు తీసుకుంటామంటున్నారు.

ఏది ఏమైనా వైద్య శాఖ అధికారులు ఆ గ్రామం పై ప్రత్యేక దృష్టి సారించి కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించి, ఇకముందు ఈ వ్యాధి వల్ల ఎలాంటి మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## మహిళలపై హింసకు అంతం లేదా..?

- ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ



**హయత్‌నగర్, డిసెంబర్ 16 (జనంసాక్షి):** ప్రశాంత్ నగర్ మహిళా మండలి భవనంలో ప్రగతిశీల మహిళా సంఘం చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూయ మాట్లాడుతూఢిల్లీలో పారామెడికల్ విద్యార్థిని నడుస్తున్న బస్సులో అత్యంత కిరాతకంగా సామూహిక అత్యాచారం జరిపి హత్య చేసిన సంఘటన జరిగి 12 సంవత్సరాలు గడిచిపోయాయి. వెల్లువెత్తిన ప్రజా ఆందోళనల నడుమ వర్మ కమిషన్ వేయటం, ఆయన 630 పేజీల రిపోర్టు ఇవ్వడం, సత్వర న్యాయమే బాధితులకు ఊరట కలిగిస్తుందన్న డిమాండ్ ప్రకారం నిర్భయ చట్టాన్ని రూపొందించడం జరిగింది. అయితే ప్రశ్నల్లా ఇంతటితో మహిళలపై హింస ఆగిందా ? మరింత పాషవికంగా, క్రూరంగా, జుగుప్సాకరంగా సామూహిక అత్యాచారాలు, హత్యల పరంపర కొనసాగుతూనే ఉంది. ఇంటా బయట, గుడిల్లో, బడుల్లో, వయసు, వర్గం, వర్ణం తేడా లేకుండా కొనసాగుతున్న ఈ హింసకు అంతం ఎప్పుడు? బలమైన చట్టాలు కఠినమైన శిక్షలు నేరస్తులను ఎందుకు భయపెట్టలేక పోతున్నాయి? కొందరు దోషులు తప్పించుకునే అవకాశం ఎలా దొరుకుతుంది ?ఇలా ఎన్నో విషయాల మీద మహిళలు చర్చించారు. శిక్షలు ఇంకా కఠినంగా ఉండాలని, పోర్న్ సైట్స్, మాదకద్రవ్యాలను పూర్తిగా నిషేధించాలని, పోలీసు న్యాయ వ్యవస్థలు సక్రమంగా నడిచేటట్టు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, నేర చరితులను ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జాతీయ నాయకులు ఝాన్సీ, ప్రేమలత, ప్రశాంత్ నగర్ మహిళా మండలి నాయకులు జె. వాణి, అరుణ కుమారి, ఝాన్సీ , విమల, ఎం. వాణి, అడ్వకేట్ రజిని, డాక్టర్ ప్రమీల, లక్ష్మి , ఎలిజబెత్, చంద్ర కుమారి, డా. యశోద తదితరులు పాల్గొన్నారు.

## పాత కక్షలతో కత్తులతో దాడి

- చికిత్స పొందుతూ యువకుని మృతి

**అల్వాల్, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పాత గొడవల నేపథ్యంలో స్నేహితుల మధ్య జరిగిన ఘర్షణ కత్తిపోట్లకు దారితీసి ఒకరు మృతి చెంధారు. అల్వాల్ సీఐ రాహుల్దేవ్ తెలిపిన వివరాల ప్రకారం అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరానగర్ లో నివాసం ఉంటున్న పెయింటర్ సందీప్ సెంథిల్(23) అనే వ్యక్తిని ఆదివారం రాత్రి సమయంలో సెంథిల్ ఇంట్లోకి చొరబడిన అతని స్నేహితులు నాని, షేక్ రహిల్ కత్తులతో విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డ సెంథిల్ ను గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తెల్లవారుజామున మరణించినట్లు తెలిపారు.

సెంథిల్ తో పాటు అతని స్నేహితులు మద్యానికి బానిస అయినట్లు వారి మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవని పోలీసులు విచారణలో తెలిసిందని అన్నారు. కేసు నమోదు చేసుకొన్ని విచారిస్తున్నామని తెలిపారు.

## కరువు ప్రభావిత జిల్లాలను ఎన్ఏఎఫ్‌సిసి కింద చేర్చాలి

- పార్లమెంట్లో గలమెత్తిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 16 (జనం సాక్షి) :** కరువు ప్రభావిత జిల్లాలను, నేషనల్ అడాప్టేషన్ ఫండ్ ఫర్ కెమిస్ట్ చేంజ్ కింద చేర్చడానికి ప్రణాళికలు ఉన్నాయా అని, పార్లమెంటులో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఎన్ ఏ ఎఫ్ సి సి కింద కరువు పీడిత జిల్లాలకు నిధుల గురించి పార్లమెంట్ లో లేవనెత్తారు.సందర్భంగా మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలలో నేషనల్ అడాప్టేషన్ ఫండ్ ఫర్ క్లైమేట్ చేంజ్ కింద ఆర్థిక సహాయం పొందిన దేశంలోని మొత్తం కరువు పీడిత జిల్లాల సంఖ్య వెల్లడించాలి అన్నారు. ఈ జిల్లాల్లో అనుసరణ ప్రాజెక్టులకు నిధులు పొందిన నిర్దిష్ట రంగాలు (నీటి వనరులు, వ్యవసాయం, ఆరోగ్యం మొదలైనవి అంశాల వివరాలను కోరారు. గత మూడు సంవత్సరాలలో కరువు పీడిత ప్రాంతాలలో కరువు నివారణ ప్రాజెక్టుల కోసం ఎన్ ఎ ఎఫ్ సి సి కింద కేటాయించిన, విడుదల చేసిన ,వినియోగించిన మొత్తం నిధులు తెలంగాణ రాష్ట్రం లోని నల్గొండ, కరీంనగర్, జనగాం, నిజామాబాద్ జిల్లాలు తీవ్ర కరువును ఎదుర్కొంటున్నాయి. అయితే, ఎన్ ఎ ఎఫ్ సి సి కింద కేవలం మహబూబ్‌నగర్ జిల్లా కరువు నివారణకు నిధులు పొందింది, ఈ జిల్లా కేవలం రూ 24 కోట్లు కేటాయించారు అని ఆశించిన మేర కేటాయించలేదన్నారు. మహబూబ్‌నగర్‌లో ఈ 24 కోట్ల ఖర్చు ప్రస్తుత పరిస్థితి ఏమిటి? అదనంగా భవిష్యత్తులో నల్గొండ మరియు కరీంనగర్ వంటి ఇతర కరువు ప్రభావిత జిల్లాలను ఎన్ ఎ ఎఫ్ సి సి కింద చేర్చడానికి ప్రణాళికలు ఉన్నాయా అని అడిగారు.

## జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

- క్రీడల్లో విద్యార్థులు రాణించాలి
- మున్సిపల్ వైస్ చైర్మన్ కోతిసంపత్ రెడ్డి



**హుజూర్‌నగర్, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** విద్యార్థినీ, విద్యార్థులు బేస్ బాల్ లో జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని హుజూర్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, సీఐ చరమంద రాజు లు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో క్రీడలను మరింత ముందుకు తీసుకొని వెళ్తామని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. సోమవారం సిఎం ట్రోఫీనీ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజుతో కలిసి వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి బేస్బాల్ జిల్లా స్థాయి సెలక్షన్స్ ని పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారుల పరిచయ కార్యక్రమం అనంతరం మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో అత్యాధునిక హంగులతో ఇండోర్ స్టేడియం త్వరలోనే శంకుస్థాపన చేయనున్నట్లు వారు తెలిపారు. అలాగే సెలెక్ట్ అయిన విద్యార్థిని, క్రీడల్లో క్రీడాకారులకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నుండి నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులచే సెలక్షన్ చేయడం జరిగింది. క్రీడల కన్వీనర్గా ఉస్మాన్ షేక్ బాధ్యతలు నిర్వహించి సెలెక్షన్స్ విజయవంతం చేయడం జరిగింది. ఈ సెలక్షన్ల కొరకు 30 మంది బాలికలు, 40 మంది బాలురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివైయస్ ఓ రామచంద్రం, ఎస్జీఎఫ్ జిల్లా సెక్రటరీ ఆజాం బాబా, మండల విద్యాశాఖ అధికారి సైదానాయక్, గరిడేపల్లిఊ మండల విద్యాశాఖ అధికారి చత్రు నాయక్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నోడలించార్జ్ శ్రీనివాస్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు విశ్వగ్న, జనార్దన్ రెడ్డి, కే.సునీల్ కుమార్, హుస్సేన్, అంబేద్కర్, సుభద్ర పాల్గొన్నారు.

## అంజయ్యనగర్ పార్కు స్థలాన్ని పరిరక్షించండి

- 'జనంకోసం' సంస్థ అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి




**శేరిలింగంపల్లి, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ అంజయ్య నగర్ పరిధిలోని ప్రభుత్వ పార్కు స్థలాన్ని కాపాడాలని 'జనంకోసం' స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ పేర్కొన్నారు. ఈ మేరకు జోనల్ కమిషనర్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి సోమవారం హాజరై జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, సర్కిల్ సిపి, పట్టణ ప్రణాళిక విభాగం అధికారి తదితరులకు పలు ఆధారాలతో ఆయన మెమోరాండంలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కసిరెడ్డి మాట్లాడుతూ అంజయ్య నగర్ పరిధిలోని 1.5 ఎకరం స్థలంలో వెలసిన పార్కు స్థలాన్ని కాపాడాలని కోరుతూ 2013 13లో హైకోర్టులో అఫిడవిట్ ను దాఖలు చేసి శేరిలింగంపల్లి వివరాలను అక్రమ కబ్జారాయుళ్ల నుండి పార్కు స్థలాన్ని పరిరక్షించాలని కోరినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా సదరు ఆధారాలను చూసిన జోనల్ కమిషనర్ పార్కు స్థలంలో ఇచ్చిన ఇంటి నెంబర్లను, ఇతర జిహెచ్ఎంసి ఎదురుపత్రాలను రద్దుచేసి శాఖా పరమైన చర్యలకు పూనుకోవాలని సంబంధిత అధికారికి సూచించారని తెలిపారు. అంజయ్య నగర్ పరిధి సర్వేనెంబర్ 134, 135, 136 లోని జిహెచ్ఎంసి పార్కు స్థలాన్ని తక్షణమే పరిరక్షించి ప్రజా అవసరాలకు వినియోగించాల్సిన అవసరం ఉందని కసిరెడ్డి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. కొంతమంది అక్రమార్కులు దొంగ పట్టాలని సృష్టించి సదరు భూమిని ప్లాట్లుగా మలిచి ఇష్టానుసారంగా అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని, అయినప్పటికీ అధికారులలో చలనం లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుండడంతోపాటు వారి ప్రమేయాన్ని కూడా శంకించక తప్పదని కసిరెడ్డి ఆరోపించారు. పార్కు స్థలంపై కన్నేసిన కొందరు అక్రమార్కులు లక్షల రూపాయల ముడుపులను చెల్లించి దొడ్డిదారిలో అనుమతులను తెచ్చుకొని ఇల్లను నిర్మిస్తున్నారని, ఇది ఎంతవరకు సమంజసం అని, ప్రభుత్వ భూమిని పరిరక్షించాల్సిన బాధ్యతను మరోసారి జిహెచ్ఎంసి అధికారులకు గుర్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు సిఈ దేవానంద్, డిప్యూటీ కమిషనర్ ముకుంద రెడ్డి, సిటీ ప్లానర్ శ్యాం కుమార్, రోడ్డు వైడనింగ్ అధికారి రవీందర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అవసరమైన వైద్య సౌకర్యాలను కల్పించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ బ్యూరో, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన"జాతీయ క్యాన్సర్, మధుమేహ,గుండె నియంత్రణ" కేంద్రంలో అవసరమైన అన్ని వైద్య సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం ఆమె జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేయనున్న జాతీయ, క్యాన్సర్, మధుమేహ,గుండె నియంత్రణ కేంద్రాన్ని తనిఖీ చేసి సౌకర్యాలను పరిశీలించారు. ఈ కేంద్రంలో ఫిజీషియన్‌తో పాటు, ఆంకాలజిస్ట్,గుండె వైద్య నిపుణులు,అవసరమైన అన్ని మౌలిక వసతులను,స్పెషలిస్టను ఏర్పాటు చేయాలని చెప్పారు.ఇందుకు అవసరమైతే నిధులను మంజూరు చేస్తామని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, సిటి స్కాన్, ఎస్ఎన్‌సి యు,ఎమర్జెన్సీ,ఐసీయు వార్డులను పరిశీలించారు. ఐసియు, ఎమర్జెన్సీ వార్డుల్లో 24 గంటల సేవలందించే విధంగా వైద్యులు అందుబాటులో ఉండాలని,ఆసుపత్రి ద్వారా మెరుగైనసేవలు అందించే విధంగా చూడాలని చెప్పారు.ఆస్పత్రికి వస్తున్న అవుట్ పేషెంట్ల వివరాలు,ఐసియు,ఎస్ ఎన్ సియు ద్వారా ఆనందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. డయాగ్నస్టిక్, ల్యాబ్ పరీక్షల ను పరిశీలించారు.ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ అరుణకుమారి,డిఎంహెచ్ఓ పుట్లశ్రీనివాస్,డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, ప్రభుత్వాసుపత్రి డాక్టర్లు, తదితరులు ఉన్నారు.

## గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

- పరీక్షా కేంద్రాల వద్ద 600 మంది సిబ్బందితో పటిష్ట భద్రత...
- ప్రశాంత వాతావరణంలో గ్రూప్-2 పరీక్ష నిర్వహణ



**నల్గొండ బ్యూరో, డిసెంబర్ 16 (జనం సాక్షి) :** నల్లగొండ పట్టణ కేంద్రంలోని ది నల్గొండ పబ్లిక్ పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్-2 పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తును జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్-2 పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకి ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా,జిల్లా వ్యాప్తంగా 87 పరీక్ష కేంద్రాల వద్ద దాదాపు 600 మంది సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్16 బి ఎన్ ఎస్ ఎస్ అమల్లో ఉన్నందున ఎవరు గుంపులుగా ఉండకుండా చూడాలని,పోలీసు అధికారులకి సిబ్బందికి సూచించారు.అందరు బాధ్యతగా పని చేయాలని కోరారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

మంగళవారం
17 డిసెంబర్ 2024
జనంసాక్షి
www.janamsakshi.org
JANAMSAKSHI DAILY

# ప్రభుత్వ బ్యాంక్ శుభవార్త.. పెరిగిన వడ్డీ రేట్లు..



దిగ్గజ ప్రభుత్వ బ్యాంకుల్లో ఒకటి కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను భారీగా పెంచుతున్నట్లు ప్రకటించింది. తక్కువ కాల వ్యవధులపై వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు నిర్ణయం తీసుకుంది. ఇది డిసెంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చినట్లు బ్యాంక్ తన అధికారిక ప్రకటనలో వెల్లడించింది. మరి ఇప్పుడు ఏయే టెన్యూర్లపై వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.
లీడింగ్ పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. తన కస్టమర్లు సహా జనరల్ సిటిజెన్స్‌కు గుడ్‌న్యూస్ చెప్పింది. ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు పెంచేసింది. రూ. 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్లపై అదే విధంగా.. రూ. 2 కోట్ల నుంచి రూ. 10 కోట్ల లోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఈ పెరిగిన వడ్డీ రేట్లు అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం 2023, డిసెంబర్ 1 నుంచే అమల్లోకి వచ్చింది. బ్యాంకు ఎక్కువ టెన్యూర్ ఉన్న కాల వ్యవధులపై కాకుండా.. తక్కువ (షార్టర్ పీరియడ్) ఫిక్స్‌డ్ డిపాజిట్స్‌కు సంబంధించి వడ్డీ రేట్లు పెంచింది. వీటిల్లో ఏ కాలపరిమితులపై ఎలా వడ్డీ ఇస్తుందో మనం చూద్దాం. రూ. 2 కోట్ల కంటే ఎక్కువ వ్యవధి డిపాజిట్లపై.. 46 నుంచి 90 రోజుల టెన్యూర్ ఉన్న పై వడ్డీ రేట్లను 5.25 శాతానికి చేర్చింది. 91 రోజుల నుంచి 179 రోజుల వ్యవధి ఉన్న ఎఫ్‌డీలపై 6 శాతానికి పెంచడం విశేషం. 180 రోజుల నుంచి 210 రోజుల వరకు కాలవ్యవధి ఉన్న బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 6.25 శాతానికి ఇదే సమయంలో 211 రోజుల నుంచి ఏడాది లోపు వ్యవధి ఉన్న డిపాజిట్లపై 6.50 శాతానికి వడ్డీ రేట్లను చేర్చింది. ఏడాది టెన్యూర్‌పై 7.25 శాతం వడ్డీ రేటు అమలు చేస్తోంది.
రూ. 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్స్‌పై రెండేళ్ల వ్యవధి ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లను పెంచింది. దీని కింద సూపర్ సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 7.9 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజెన్లకు 7.75 శాతం, సాధారణ ప్రజలకు 7.25 శాతం వడ్డీ వస్తుంది. ఈ వడ్డీ రేట్లను ఇతర బ్యాంకులతో పోల్చి చూద్దాం.
హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అక్టోబర్ 1న చివరిసారిగా వడ్డీ రేట్లను సవరించింది. ఇక్కడ వారం నుంచి పదేళ్ల వ్యవధి డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 3 శాతం నుంచి 7.20 శాతం వరకు వడ్డీ ఇస్తోంది. సీనియర్ సిటిజెన్లకు 3.50 శాతం నుంచి 7.75 శాతంగా ఉంది. ఎస్‌బీఐలో వడ్డీ రేట్లు ఫిబ్రవరి 15 నుంచి స్థిరంగా ఉన్నాయి. అక్కడ జనరల్ పబ్లిక్‌కు 3 నుంచి 7.10 శాతం వడ్డీ రేట్లు ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు అదనంగా 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ వస్తుంది. ఇక యెస్ బ్యాంకులో చూసినట్లయితే ఇక్కడ సాధారణ ప్రజలకు 3.25 శాతం నుంచి 7.75 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఇక సీనియర్ సిటిజెన్లకు ఇది 3.75 శాతం నుంచి 8.25 శాతంగా ఉంది. నవంబర్ 21 న చివరిసారి ఈ వడ్డీ రేట్లను సవరించింది బ్యాంక్.

# తులం బంగారానికి లోన్ ఎంతొస్తుంది..





బ్యాంకులు బంగారంపై లోన్ ఇవ్వడానికి ఎక్కువగా ఆసక్తి చూపిస్తాయి. బంగారం తాకట్టు ఉంటుంది కాబట్టి సురక్షితమైన లోన్‌గా పరిగణిస్తాయి. ఎమర్జెన్సీగా డబ్బులు అవసరమైనప్పుడు వేగంగా లోన్ మంజూరయ్యే మార్గాల్లో గోల్డ్ లోన్ ఒకటిగా చెప్పవచ్చు. అయితే, గోల్డ్ లోన్ తీసుకునే ముందే కొన్ని విషయాలు తెలుసుకోవాలి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై బ్యాంకులు ఎంత రుణం ఇస్తాయి? వడ్డీ రేట్లు ఎంతుండొచ్చు? ఎలాంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటాయి అనే అంశాలను ఓసారి తెలుసుకుందాం.
చిన్న వ్యాపారుల వద్ద బంగారాన్ని తాకట్టు పెట్టి లోన్ తీసుకోవడం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వడ్డీ రేట్లు ఎక్కువగా ఉండడమే కాకుండా, మీ బంగారానికి భద్రత కూడా తక్కువే. అందువల్ల బంగారంపై రుణాలను పొందేందుకు బ్యాంకు లేదా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలను ఎంచుకోవడం మంచిది. వీటిలో ప్రాసెసింగ్ ఫీ ఉంటుందని గుర్తుంచుకోవాలి.

10 గ్రాములకు ఎంత లోన్ ఇస్తారు?
సాధారణంగా బ్యాంకులు 18 క్యారెట్ల నుంచి 24 క్యారెట్ల బంగారాన్ని తాకట్టుగా పెట్టుకుని లోన్ ఇస్తాయి. బంగారం విలువ కట్టేటప్పుడు ఆభరణాలపై ఉండే రాళ్లు, డిజైన్లను పరిగణనలోకి తీసుకోరు. బ్యాంకులు, బంగారం విలువపై 60 శాతం నుంచి 90 శాతం వరకు లోన్ వస్తుంది. అయితే, 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం 10 గ్రాములు బ్యాంకులో తనఖా పెట్టాలనుకున్నప్పుడు గరిష్ఠం స్థాయిలో లోన్ ఇచ్చేందుకు బ్యాంకులు మొగ్గు చూపుతాయి. బంగారం విలువలో 90 శాతం వరకు లోన్ రావచ్చు. ప్రస్తుతం 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.64 వేల పైన ఉంది. 90 శాతం లోన్ ఇస్తే మీకు రూ.57 వేల వరకు లోన్ వస్తుంది.

## రూ.4 లక్షల కోట్లు పెరిగిన సంపద!



దేశీయ బెంచ్‌మార్క్ ఈక్విటీ సూచీలు సోమవారం ఆరంభం నుంచే జోష్ లో కొనసాగుతున్నాయి. బాంబే ఎక్స్ఛేంజీ సూచీ సెన్సెక్స్ ఒక స్థాయిలో 1000 పాయింట్ల మేర పెరిగింద. కీలక రాష్ట్రాల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం మార్కెట్లలో జోష్ నింపినట్లు మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. సెన్సెక్స్ మధ్యాహ్నం 1 గంట సమయంలో 1033 పాయింట్లు పెరిగి 68,514 మార్క్ వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఇక నిఫ్టీ 50 ఇండెక్స్ సూచీ 317 పాయింట్లు లాభపడి 20,585 మార్క్ పై కొనసాగుతోంది. రూ.4 లక్షల కోట్లు.. స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో కొనసాగుతున్న క్రమంలో బీఎస్ఈలో లిస్ట్ అయిన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ కేవలం 15 నిమిషాల్లోనే రూ. 4.09 లక్షల కోట్లు పెరిగింది. ప్రస్తుతం మార్కెట్ విలువ రూ. 341.76 లక్షల కోట్లకు చేరింది. డిసెంబర్ 3వ తేదీన నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మార్కెట్లపై సానుకూల ప్రభావం చూపించినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. సెన్సెక్స్‌లో ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, ఎల్అండ్ టీ, ఎన్‌టీపీసీ, ఎయిర్ టెల్ టాప్ గెయినర్స్ గా ఉన్నాయి. దాదాపు 2 శాతానికిపైగా లాభపడ్డాయి. మరోవైపు.. ఎంఅండ్ఎం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్ సైతం మంచి లాభాల్లో కొనసాగుతున్నాయి. నెస్లే మాత్రమే నష్టాల్లో ప్రారంభమైంది. ఇదే సమయంలో అదానీ గ్రూప్ కంపెనీల స్టాక్స్ 14 శాతం మేర పెరిగాయి. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 14 శాతం, అదాని పవర్, అదానీ గ్రీన్ ఎనర్జీ 12 శాతం, అదాని ఎంటర్ ప్రైజెస్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ విల్మార్ 6- 8 శాతం మేర పెరిగాయి.
కారణాలు ఇవే.. నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మూడింట్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించింది. మార్కెట్లు ఎక్కువల రాజకీయ స్థిరత్వాన్ని కోరుకుంటాయని, మరోసారి మోడీ సర్కార్ వచ్చే సూచనలతో మార్కెట్లు దూసుకెళ్తున్నట్లు నిపుణులు పేర్కొన్నాయి. మరోవైపు.. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు రావడం కూడా కలిసి వచ్చింది. యూఎస్ ఫెడరల్ బ్యాంక్ మరోసారి వడ్డీ రేట్ల పెంపు సూచనలతో ట్రెజరీ యీల్డ్స్ కనిష్ట స్థాయికి పడిపోయాయి. మరోవైపు.. శుక్రవారం రూ. 1,589 కోట్లు విదేశీ మదుపరులు ఇన్వెస్ట్ చేయడం కలిసొచ్చింది. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధర 80 డాలర్ల కిందకు రావడం కూడా సానుకూలంగా మారినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

## కొత్త సర్వీసులు.. ఫీచర్స్, బెనిఫిట్స్ ఇవే..

ప్రభుత్వ రంగానికి చెందిన అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనితో ఇకపై సులభంగా పేమెంట్లు చేయొచ్చు. ఈ సర్వీసుల్ని ఉచితంగానే పొందొచ్చు కూడా. ఎస్‌బీఐకి దేశవ్యాప్తంగా కోట్లాది మంది కస్టమర్లు ఉన్న సంగతి తెలిసిందే.
దిగ్గజ ప్రభుత్వ రంగ బ్యాంకు, అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటైన భారతీయ స్టేట్ బ్యాంక్.. తాజాగా తన కస్టమర్లకు శుభవార్త చెప్పింది. కొత్త సర్వీసులు అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని వల్ల చాలా మందికి ఊరట కలుగుతుందని చెప్పొచ్చు. ఇంతకీ ఈ బ్యాంక్ ఏ సర్వీసుల్ని తీసుకొచ్చిందనేది మనం ఇప్పుడు చూద్దాం.



తాజాగా ఎస్‌బీఐ.. వర్చువల్ డెబిట్ కార్డు సర్వీసుల్ని అందుబాటులోకి తెచ్చింది. యోనో కస్టమర్లు ఇకపై ఈ సర్వీసుల్ని ఇప్పుడు ఇంటి దగ్గరి నుంచే పొందొచ్చు. యోనో యాప్ ద్వారా ఈ వర్చువల్ డెబిట్ కార్డును కూడా పొందొచ్చు. ఫిజికల్ డెబిట్ కార్డు కోసం బ్యాంకుకు వెళ్లే పని లేకుండానే.. ఆన్‌లైన్‌లో ఈజీగా వర్చువల్ డెబిట్ కార్డు వస్తుంది. ఈ డెబిట్ కార్డు ఎలా పొందాలి? దీనితో కలిగే బెనిఫిట్స్ ఏంటి.. అనేది తెలుసుకోవడం ముఖ్యం. ఆ వివరాల్ని ఇప్పుడు తెలుసుకుందాం. మీరు ఎస్‌బీఐకి చెందిన యోనో యాప్ వాడుతున్నారా? ఈ యాప్‌తో తక్షణమే వర్చువల్ డెబిట్ కార్డు జనరేట్ చేసుకోవచ్చు. దాని ద్వారా క్యాష్‌లెస్ ట్రాన్సాక్షన్స్ నిర్వహించుకోవచ్చు. అలాగే కాంటాక్ట్‌లెస్ పేమెంట్స్ కూడా చేయొచ్చు. ఇంకా కార్డు యూసేజ్ కస్టమైజ్ చేసుకోవచ్చు. లిమిట్ సెట్ చేసుకునే వెసులుబాటు కూడా ఉంటుంది. రూపే, వీసా, మాస్టర్ కార్డ్ ఆప్షన్లలో లభిస్తుంది. మీరు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా ఈ వర్చువల్ డెబిట్ కార్డు వినియోగించుకోవచ్చు.
ఈ వర్చువల్ డెబిట్ కార్డ్ క్షణాల్లో వస్తుంది. ఇ-కామర్స్ లావాదేవీల కోసం దీనిని ఉపయోగించుకోవచ్చు. కాంటాక్ట్ లెస్ పేమెంట్స్ చేసుకోవచ్చు. ట్రాన్సాక్షన్లను కూడా మొబైల్ ద్వారా చెల్లించవచ్చు. జీరో ఇష్యూయెన్స్ ఫీజు బెనిఫిట్ ఉంది. వార్షిక మెయింటెనెన్స్ ఛార్జీలు కూడా లేవు. ఎకో ఫ్రెండ్లీగా ఉంటుంది. మీరు యోనో యాప్ ఉపయోగిస్తున్నట్లయితే.. ఈ వర్చువల్ డెబిట్ కార్డ్ సేవలు పొందొచ్చు. ఎప్పుడు కావాలన్నా అప్పుడు ఈ సేవలు పొందే వీలుంటుంది. క్షణాల్లోనే కార్డును జనరేట్ చేసుకోవచ్చు.




# ఏపీవ్యాప్తంగా లక్షల్లో ఆధార్ లేని చిన్నారులు

**దాదాపు 12లక్షల మంది చిన్నారుల గుర్తింపు**
**నేటి నుంచి అంగన్‌వాడీల్లో ఆధార్ క్యాంపులు**

**అమరావతి,డిసెంబర్16(జనంసాక్షి)**

: ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద సంఖ్యలో చిన్నారులకు ఆధార్ కార్డులు లేకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపుల్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో డిసెంబర్ 3, 4 వారాల్లో ఇందుకోసం స్పెషల్ క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆధార్ కార్డులు లేని చిన్నారులు అందరికి నమోదు చేసేందుకు డిసెంబర్ 17 నుంచి రెండు వారాల పాటు ప్రత్యేక క్యాంపుల్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఏపీలో ఆధార్ నమోదు కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపులతో పూర్తి స్థాయి ఫలితాలు రాకపోవడంతో మరికొన్ని రోజుల పాటు గ్రామ, వార్డు సచివాలయాల్లో క్యాంపులను కొనసాగించాలని నిర్ణయించారు. ఈ ఏడాది నవంబర్‌లో నిర్వహించిన క్యాంపుల్లో కొందరి వివరాలను నమోదు చేశారు. ఈ క్యాంపుల తర్వాత కూడా మరో 12లక్షల మందికి ఆధార్ కార్డులు లేవని తెలియడంతో పూర్తి స్థాయిలో ఆధార్ నమోదు పూర్తి చేయాలని నిర్ణయించారు.డిసెంబర్ 17వ తేదీ మంగళవారం నుంచి 20వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా క్యాంపుల్ని సచివాలయాల పరిధిలో నిర్వహిస్తారు. డిసెంబర్ 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు మరోసారి అంగన్ వాడీ కేంద్రాల్లో ఆధార్ నమోదు కార్యక్రమాలను నిర్వహిస్తారు. ప్రతి ఒక్కరిని ఆధార్ పరిధిలోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాలకు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నవంబర్‌లో నిర్వహించిన క్యాంపుల్లో కేవలం 64,441మందిని మాత్రమే నమోదు చేశారు. ఇంకా దాదాపు 11లక్షల




మంది ఆధార్‌కు దూరంగా ఉన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఆధార్ నమోదు క్యాంపుల్ని అంగన్ వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తారు. ఆధార్ నమోదు క్యాంపుల కోసం ప్రత్యేక క్యాంపుల్ని నిర్వహిస్తున్నందున సిబ్బందికి అదనపు విధుల విషయంలో మినహాయిపు ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అప్పుడే పుట్టిన వారి నుంచి ఆరేళ్ల లోపు వయసున్న ప్రతి ఒక్కరిని ఆధార్ నమోదు చేయాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో పంచాయితీ సెక్రటరీ గ్రేడ్ 6, డిజిటల్ అసిస్టెంట్లను ఆధార్ క్యాంపులకు కేటాయించాలని సూచించారు.జిల్లాల వారీగా చూస్తే కర్నూలులో 10694, ప్రకాశంలో 82369, అనంతపురంలో 75287, అల్లూరి సీతారామజు జిల్లాలో 72259, తిరుపతిలో 63,381, ఎస్పీఎస్సార్ నెల్లూరులో 62,847, పల్నాడులో 52,407, తూర్పు గోదావరిలో 49,189, ఏలూరులో 43,524, శ్రీ సత్యసాయిలో 43,355, శ్రీకాకుళంలో 38,321, వైఎస్సార్ జిల్లాలో 38,547, ఎన్టీఆర్ జిల్లాలో 36,577, గుంటూరులో 36,321, నంద్యాలలో 34,660, అనకాపల్లిలో 31,422, కృష్ణాలో 31,421, బాపట్లలో 31,386, అన్నమయ్యలో 28,528, కోనసీమలో 27,452, పార్వతీపురంలో 26,139, చిత్తూరులో 27,859, విజయనగరంలో 25,666, పశ్చిమలో 25,423, విశాఖలో 18,990మంది ఆధార్ కార్డులు లేవని గుర్తించారు.



# ట్రాక్టర్లతో ర్యాలీగా శంభూ బార్డర్ రైతులు

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్‌లను నెరవేర్చాలంటూ రైతులు చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. పంజాబ్-హర్యానా మధ్యనున్న శంభూ బార్డర్‌లో రైతులు తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. రైతులు ఢిల్లీ లోపలికి ప్రవేశించకుండా భద్రతా బలగాలు అడ్డుకుంటుండటంతో.. వారు అక్కడే మకాం వేసి ఆందోళన చేస్తున్నారు. సోమవారం పంజాబ్ నుంచి రైతులు ర్యాలీగా ట్రాక్టర్లపై శంభూ బార్డర్‌కు బయలుదేరారు. ఈ నేపథ్యంలో భద్రతాబలగాలు శంభూ బార్డర్‌లో భద్రతను కట్టుదిట్టం చేశాయి. రైతులు ఢిల్లీ లోపలికి ప్రవేశించకుండా బారీకేడ్లను మరింత పెంచారు. పంటకు కనీస మద్దతు ధర సహా పలు డిమాండ్‌ల పరిష్కారం కోసం రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్నారు. కానీ కేంద్ర సర్కారు మాత్రం వారి ఆందోళనను పట్టించుకోవడం లేదు. పైగా పోలీసులతో వారిపై దాడి చేయిస్తోంది. కాగా, కేంద్రం తీరుకు నిరసనగా ఈ నెల 18న పంజాబ్‌లో రైల్‌రోకో నిర్వహించనున్నట్లు రైతులు ఇప్పటికే హెచ్చరించారు.

## రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

**న్యూఢిల్లీ:** కుటుంబం కోసం రాజ్యాంగాన్నే మార్చివేశారని కాంగ్రెస్‌ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ దుయ్యబట్టారు. ఇప్పుడు మాత్రం రాజ్యాంగ పరిరక్షణ గురించి ప్రసంగాలు చేస్తోందని సీతారామన్ మండిపడ్డారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాజ్యసభలో సోమవారం ప్రత్యేక చర్చ జరుగుతోంది. అధికార పక్షం తరఫున కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ చర్చను ప్రారంభించారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'రెండో ప్రపంచయుద్ధం తర్వాత దాదాపు 50 దేశాలకు స్వాతంత్య్రం లభించింది. అవి రాజ్యాంగాన్ని రచించుకున్నాయి. కాలక్రమంలో పలు దేశాలు తమ రాజ్యాంగం అసలు ఉద్దేశాన్ని మార్చివేశాయి. కానీ మన రాజ్యాంగం మాత్రం కాలపరీక్షలను తట్టుకొని నిలబడింది. వాక్ స్వాతంత్ర్యాన్ని అణచివేసేందుకు కాంగ్రెస్ సవరణలు చేసింది.ఇందిర హయాంలో విధించిన ఎమర్జెన్సీ, 42వ రాజ్యాంగ సవరణ గురించి ఆమె ప్రస్తావించారు.

# వయోట్‌ను అతలాకుతలం చేసిన తుపాను

## 300మందికి పైగా గాయాలు



న్యూఢిల్లీ: హిందూ మహాసముద్ర ద్వీపసమూహమైన మయోట్‌ను అత్యంత శక్తిమంతమైన తుపాను అతలాకుతలం చేసింది. ఈ తుపాను ధాటికి వేల సంఖ్యలో ప్రజలు మరణించి ఉంటారని స్థానిక మీడియా అంచనా వేసింది. ఆగ్నేయా హిందూ మహాసముద్రంలో ఏర్పడిన చిడో తుపాను గత రాత్రి మయోట్‌ను తాకింది. ఆ సమయంలో గంటలకు 200 కిమీ కంటే ఎక్కువ వేగంతో గాలులు వీచాయి. ఈ గాలుల ధాటికి ఇళ్లు, ప్రభుత్వ భవనాలు, ఆసుపత్రులు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ భారీ తుపాను ధాటికి భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఇప్పటి వరకూ పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. 300 మందికిపైగా గాయపడ్డారు. అయితే, మృతుల సంఖ్య అసాధారణ రీతిలో ఉంటుందని స్థానిక అధికారులు పేర్కొంటున్నారు. వందలు, వేల సంఖ్యలో ప్రజలు మరణించి ఉంటారని ఫ్రాన్స్ అంతర్గత మంత్రిత్వ శాఖ తెలిపింది. 'బాధితులను లెక్కించడం కష్టం. మృతుల సంఖ్య కచ్చితంగా వందల్లోనే ఉంటుదని భావిస్తున్నాం. బహుశా వేలల్లో కూడా ఉండొచ్చు' అని పేర్కొంది. కాగా గత 90 ఏళ్లలో ఇంత బీభత్సమైన తుపాను చూడలేదని స్థానిక అధికారులు చెబుతున్నారు.

# హైదరాబాద్‌లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

**గతంల ఎన్నడూ లేనంతగా 7.1 డిగ్రీలుగా నమోదు**



**హైదరాబాద్:** హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. గత ఆరేండ్లలో ఎన్నడూ లేనంతంగా కనిష్టానికి పడిపోయాయి. హెచ్‌సీయూ, మౌలాలీలో అత్యల్పంగా 7.1 డిగ్రీలు, బీహెచ్‌ఈఎల్‌లో 7.4, రాజేంద్రనగర్‌లో 8.2, గచ్చిబౌలి 9.3, వెస్ట్ మారేడుపల్లి 9.9, కుత్బుల్లాపూర్, మచ్చబొల్లారం 10.2, శివరాంపల్లి 10.3, జీడిమెట్ల 11.4, బాలానగర్ 11.5, పటాన్‌చెరు 11.7, షాపూర్‌నగర్ 11.7, లింగంపల్లి 11.8, బోయిన్‌పల్లి 11.9, బేగంపేట 12, ఆసిఫ్‌నగర్ 12, నేరెడ్‌మెట్ 12.1, లంగర్‌హౌస్ 12.2, మోండా మార్కెట్ 12.4, చందానగర్ 12.7, షేక్‌పేట 12.8, మాదాపూర్ 12.8, ముషీరాబాద్ 12.9, చాంద్రాయణగుట్ట 13, కూకట్‌పల్లి 13.1, గోల్కొండ 13.2, సఫిల్‌గూడ, హయత్‌నగర్ 13.3, ఉప్పల్ 13.4, మల్లాపూర్ 13.5, ఆదర్శనగర్ 13.5, తిరుమలగిరి, చర్లపల్లి 13.6 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్రంలోనే అతితక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా బేలాలో 6.3 డిగ్రీలు రికార్డయ్యాయి. నిర్మల్ జిల్లా తాంద్రలో 6.3, ఆదిలాబాద్ జిల్లా పోచర 6.4, జైనాథ్ 6.5, అర్లి (టీ) 6.6, చాప్రాల్ 6.6, సంగారెడ్డి జిల్లా సత్వార్ 6.6, వికారాబాద్‌లోని బంట్వారం 6.7, సంగారెడ్డిలోని న్యాల్కల్‌లో 6.7, ఎలిమినేడు, రాచలూరు (రంగారెడ్డి) 6.7, సిర్పూర్ యూ (ఆసిఫాబాద్) 6.7, చందనపల్లి (రంగారెడ్డి) 6.7, కోహిర్ (సంగారెడ్డి) 6.7, మర్పల్లి (వికారాబాద్) 6.8, వికారాబాద్ జిల్లాలోని నగరం (టీ), మన్నెగూడలో 6.8, నల్లవెల్లి (సంగారెడ్డి) 6.8, పోతరరెడ్డిపేట (సిద్దిపేట) 6.9, జహీరాబాద్ (సంగారెడ్డి) 6.9, మెనూర్ (కామారెడ్డి) 6.9, రాఘవపేట (జగిత్యాల) 7.3, కెరమెరి (ఆసిఫాబాద్) 7.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉత్తరాది నుంచి ఈదురుగాలులు, శీతల పవనాలు వీస్తుండటంతో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దీంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు.

# తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్న కాంగ్రెస్ సర్కార్..!

**రామగిరి, (జనంసాక్షి) :**

నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షతో సాధించుకున్న తెలంగాణ అస్తిత్వాన్ని కాంగ్రెస్ సర్కార్ దెబ్బతీస్తోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్టమధూకర్ అన్నారు. సోమవారం రామగిరి మండలం సెంటనరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మలిదశ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన గడ్డ రామగిరి గడ్డ అని, ఇక్కడి తెలంగాణ చౌక్ నుంచే సింగరేణి కార్మికులు ఉద్యమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఎప్పుడు జేఏసీ పిలుపునిచ్చినా రామగిరి గడ్డ మీదనుంచే ఈ ప్రాంతానికి తెలంగాణ వాదాన్ని వినిపించారని ఆయన అన్నారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా పాలనపై దృష్టి పెట్టకుండా పేర్లు,రూపాలను మార్చడంపైనే దృష్టి కేంద్రీకరిస్తున్నాడని ఆయన విమర్శించారు.



ఈనాడు తెలంగాణ వీరవనిత తెలంగాణ తల్లి రూపు మార్చి తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని అన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో రూపుదిద్దుతున్న తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం విడ్డూరంగా ఉందని, ఎవరైనా గొప్పగా తయారు చేయాలనే ఆలోచన చేస్తారే కానీ పాత పద్దతి అంటూ తల్లిని కూడా అలాగే చూపించడం సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ సర్కార్‌కే సాధ్యమైందన్నారు. ఆనాడు మలిదశ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన రామగిరి గడ్డపై తెలంగాణ వీర వనిత విగ్రహా ఆవిష్కరణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కల్వకుంట కవిత చేతుల మీదుగా త్వరలో విగ్రహా ఆవిష్కరణకు శంఖుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానప్పుడు ఒక తీరు, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకతీరుగా వ్యవహరిస్తోందని, సింగరేణి కార్మికులనుసైతం వంచించి మోసం చేసిందన్నారు. సింగరేణి సంస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి ముందుకు నడుస్తోందన్నారు. ఒకప్పుడు మంథని ప్రాంతంలో జై తెలంగాణ అనేందుకు భయపడే వాళ్లని, అలాంటి ప్రాంతంలోనే ఆనాడు ఉద్యమ సమయంలో రూపుదిద్దుకున్న తెలంగాణ వీరవనిత, తెలంగాణ

తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిం చుకోవడం జరుగుతుందని, ఎమ్మెల్సీ కవితక్క చేతుల మీదుగా విగ్రహా ఏర్పాటుకు శంఖుస్థాపన కార్యక్రమానికి తెలంగాణవా దులు, సింగరేణి కార్మికులు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

**పేర్లు..రూపాలను మార్చడంపైనే సీఎం రేవంత్ దృష్టి**

**రామగిరి గడ్డపైనే త్వరలో తెలంగాణ వీరవనిత విగ్రహం**

**ఎమ్మెల్సీ కవిత చేతుల మీదుగా శంఖుస్థాపనకు ఏర్పాట్లు**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

# మధ్యాహ్న భోజనం చేసిన మెట్టు సాయికుమార్

**హైదరాబాద్, డిసెంబర్ 16 (జనంసాక్షి)**



సిద్ధిపేట జిల్లా మిట్టపల్లి సాంఘిక సంక్షేమ బాలికల విద్యాలయంలో విద్యార్థులతో కలిసి ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ మధ్యాహ్న భోజనం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు పౌష్టికాహారం మెనూ అమలవుతున్న విధానం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు మెనూ అందించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని వారన్నారు. కార్యక్రమంలో సిద్ధిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పూజల హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర చైర్మన్ గూడూరి శ్రీనివాస్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతపై జలమండలి ఫోకస్




**ఐఎస్ఐ ప్రమాణాలపై జలమండలి అధికారులకు బీఐఎస్ అవగాహన కార్యక్రమం**

**హైదరాబాద్, డిసెంబర్ 16 (జనంసాక్షి)**

జలమండలి చేపట్టే పనుల్లో నాణ్యతను పెంచేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జలమండలి అధికారులకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) అవగాహన కార్యక్రమం నిర్వహించింది. సోమవారం ఖైరతాబాద్లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి క్షేత్రస్థాయి ఇంజినీర్ల నుంచి జలమండలి ఉన్నతాధికారుల వరకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ప్రారంభోపన్యాసం చేస్తూ.. జలమండలి సేవలు, పనుల్లో నాణ్యతను మెరుగుపరు చుకునేందుకు ఈ అవగాహన కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. జలమండలి చేపట్టే పనుల కోసం ప్రొక్యూర్ చేసే యంత్రాలు, ఎలక్ట్రికల్ సామగ్రి, పైపులు, మాన్ హోల్స్, వాల్వ్ లు, ఇతర పరికరాలు, పనిముట్లు వంటివి ఐఎస్ఐ నాణ్యతా ప్రమాణాల మేరకు ఉన్నాయా, లేదా అనేది ఎలా తెలుసుకోవాలో జలమండలి అధికారులకు బీఐఎస్ అధికారులు అవగాహన కల్పించారు. ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన వస్తువులను వినియోగించడం ద్వారా పనుల్లో నాణ్యత పెరుగుతుందని పేర్కొన్నారు. ఏవైనా వస్తువుల నాణ్యతపై అనుమానాలు ఉంటే ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే బీఐఎస్ వాటి నాణ్యతను తెలియజేస్తుందని తెలిపారు.

# రోడ్డు నిర్మాణం వల్ల ఎనిమిది గ్రామాల ప్రజలకు కరీంనగర్ వెళ్ళడానికి సులభతరం

**చొప్పదండి ,డిసెంబర్ 12 (జనం సాక్షి)**

బీమండల పరిధిలోని కాట్నపల్లి నుండి రామడుగు మండలం మోతె బ్రిడ్జి వరకు గల ఎస్సారెస్పీ కెనాల్ పైన బీటి రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరు కి కృషిచేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిలకు రుణపడి ఉంటామని డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి లు పేర్కొన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం



సూచనల మేరకు కరీంనగర్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి 1.20 కోట్ల రూపాయల నిధులు కేటాయించడం హర్షనీయమని అన్నారు. రోడ్డు నిర్మాణం వల్ల ఎనిమిది గ్రామాల ప్రజలకు కరీంనగర్ వెళ్ళడానికి సులభతరం అవ్వడంతో పాటు నిత్యం పనిమీద వెళ్లేవారికి, విద్యార్థులకు చాలా సౌకర్యంగా ఉంటుందన్నారు. ఎన్నో ఏళ్లుగా రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ తీర్చడానికి రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించిన సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కి, సహకరించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంల కి రుణపడి ఉంటామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్,గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మునిగాల చందు, వొళ్ళాల క్రిష్ణహరి, తోడేటి డేవిడ్,మావురపు రాములు, గుంటి స్వరూప, మాజీ సర్పంచులు,ఎంపీటీసీ లు, మార్కెట్ డైరెక్టర్స్, గ్రామ శాఖ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతరలో భక్తుల జేబులకు చిల్లు

**మల్దకల్ డిసెంబర్ (జనంసాక్షి)** మండల కేంద్రంలో వెలసిన శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం కార్యక్రమంలో సోమవారం అర్ధరాత్రి వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రథోత్సవ కార్యక్రమాని తిలకించడానికి లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు.సందెట్లో సడే మీ అంటూ ఈ సందర్భంగా జేబుదొంగలు తమ చేతివాటాన్ని ప్రదర్శించారు. అరగిద్ద గ్రామానికి చెందిన ఓ వ్యక్తి జేబు నుండి పర్సు కొట్టేసిన జేబుదొంగలు.. పర్సులో ఉన్న రూ.3000తో పాటు విలువైన ఎటిఎం, ఆదార్ కార్డు,ఇతర కార్డులు పోయినాయి.అదే విధంగా విద్యుత్ లైన్మెన్ ఉద్యోగి మెడలో నుంచి తులం బంగారు గొలుసును జేబుదొంగలు తస్కరించారు. వీటి విలువ సుమారు లక్ష వరకు ఉంటుందని బాధితుడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.దీంతోపాటు అనేకమంది భక్తులు జేబులకు చిల్లులు పడ్డాయి.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం సందర్శించిన న్యాయమూర్తులు

**మల్దకల్ డిసెంబర్ 16(జనం సాక్షి)**



ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా న్యాయమూర్తులు సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిఎల్ఎస్ఎ కార్యదర్శి గంటా కవితా దేవి,సీనియర్ సివిల్ జడ్జి టి లక్ష్మీ,జూనియర్ సివిల్ జడ్జి ఎం.వి.హెచ్ పూజిత, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఉదయ నాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు దేవాలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు.అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై నందికర్ చంద్రశేఖర రావు,చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే సర్పంచ్ ఆత్మహత్యలు



అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, (జనంసాక్షి) :** బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సర్పంచులు, ఉప సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఐటీ, పరిశ్రమల, శాసనసభ శాఖ మంత్రి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి శ్రీధర్ బాబు. . మాజీమంత్రి హరీష్ రావు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. గత ప్రభుత్వ పాలనలోని పెండింగ్ బిల్లులు పెరిగిపోయాయని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థలకు ప్రతి నెలా రూ. 270 కోట్లు విడుదల చేసిన తర్వాత బకాయిలు ఎలా ఉన్నాయి..? అని మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు. గత ప్రభుత్వాల నుంచి వారసత్వంగా వచ్చిన అప్పుల, బిల్లుల భారాన్ని ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ దశలవారీగా తీర్చుతున్నామన్నారు. గత సర్పంచులకు, ఎంపీటీసీలకు, జడ్పిటిసిలకు రావాల్సిన బిల్లులను అందిస్తామని పేర్కొన్నారు.

# గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్16 (జనం సాక్షి)**

కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. గ్రూప్ 2 రెండవ రోజున జరిగిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ సోమవారం రోజున తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో ఏర్పాటుచేసిన మౌలిక సదుపాయాలు త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, మెడికల్ సేవలు పై చీఫ్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. తొలుత సి.ఎస్. రూం లో ఏర్పాటుచేసిన సి.సి. కెమరా, కాన్ఫిడెన్షియల్ మెటీరియల్, కేంద్రంలోని గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.కిష్టయ్య , డిపార్టుమెంటల్ అధికారిణి రజిత, ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ జనార్ధన్, తదితరులు ఉన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలు.





**సీఎం కప్ పోటీలతో వెలుగులోకి క్రీడాకారులు...**

**జిల్లా క్రీడాకారులు రాష్ట్ర పోటీల్లో సత్తా చాటాలి**

**సీఎం కప్ 2024 జిల్లా స్థాయి పోటీల ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.**

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 16 (జనంసాక్షి) :**

చీఫ్ మినిస్టర్స్ కప్ 2024 పోటీలతో గ్రామీణ ప్రాంతాల్లోని మెరికల్ లాంటి ఎందరో క్రీడాకారులు వేలుగులోకి వస్తారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో సోమవారం ప్రారంభమైన జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. అంతకు ముందు ఆమె జ్యోతి ప్రజల చేసి, ఒలంపిక్ క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, క్రీడాజ్యోతిని వెలిగించి, గాలిలో బేలూన్ లను వదిలిపెట్టి పోటీలను ప్రారంభించి మాట్లాడారు. గ్రామస్థాయి నుంచి ప్రారంభించిన సీఎం కప్ పోటీలకు క్రీడాకారుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. క్రీడాకారులు సీఎం కప్ పోటీలను సద్వినియోగం చేసుకొని రాణించాలని రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో జిల్లా జట్లు అద్వితీయ ప్రతిభ కనబరిచి చాంపియన్గా ఎదిగి జిల్లా పేరును నిలుపాలని సూచించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తున్నదని అందులో భాగంగానే సీఎం కప్ క్రీడలను పంచాయితీ స్థాయి నుంచి నిర్వహించడం గర్వకారణమ న్నారు. గ్రామం నుంచి ప్రపంచానికి విజేతల రూపకల్పన అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా క్రీడలను నిర్వహిస్తుందన్నారు. త్వరలోనే క్రీడా రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు నూతన క్రీడా పాలసీని సైతం రూపొందిస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, కోకో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, జూడో, బేస్ బాల్, అర్చరి పోటీల్లో తొలి రోజున నిర్వహించగా సుమారు 2000 మందికి పైగా క్రీడాకారులు హాజరైనట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో క్రీడలకు తలమానికంగా కరీంనగర్ జిల్లా నిలుస్తుందని సీఎం కప్ క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం కలెక్టర్ రన్నింగ్ పోటీలను జండా ఊపి ప్రారంభించి కోకో క్రీడాకారులను పరిచయం చేసుకొని కోకో పోటీలను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, స్థానిక కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్, ఒలంపిక్ సంఘం అధ్యక్షులు నందలి మహిపాల్, ఉపాధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, కోశాధికారి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, పేట అధ్యక్ష కార్యదర్శులు అంతడుపుల శ్రీనివాస్, ఎండి యూనిస్ పాషా, సొల్లు సారయ్య, అంతటి శంకరయ్య, ఎస్ సారయ్య వివిధ క్రీడా సంఘాల బాధ్యులు, క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులు కోచులు మేనేజర్లు మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించండి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16 (జనం సాక్షి)**



ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, అంగన్ వాడీ భవనాలు, తదితర సమస్యలపై అర్జీలను దరఖాస్తు దారులు సమర్పించారని. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇప్పటి వరకు ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తుల పై సమీక్షిస్తూ, ఆయా అధికారులు చర్యలు తీసుకోవాలని, పెండింగులో ఉన్న దరఖాస్తులను పరిశీలించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే వేగవంతం చేయాలనీ, మండల అధికారులు చెక్ చేయాలన్నారు. అవసరమైన లాగిన్ లు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.ఇంటింటి సమగ్ర సర్వే ఆన్లైన్ లో పొందుపరచాలని తెలిపారు.ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, పలు శాఖల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలలో సంకల్పశక్తి, ఆత్మవిశ్వాసం మరింత బలపరుస్తాయి




గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్.

**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 16 జనం సాక్షి.**

క్రీడలు మనలో సంకల్పశక్తి, ఒడిదుడుకులను అధిగమించే సామర్థ్యాన్ని పెంచి, ఆత్మవిశ్వాసాన్ని మరింత బలపరుస్తాయని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం నందు జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సీఎం కప్ 2024 క్రీడా పోటీలలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము గ్రామీణ, పట్టణ క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యానికే కాకుండా విద్యా, వ్యక్తిత్వ వికాసానికి ముఖ్యమని, ఐ.ఎ.ఎస్, ఐపీఎస్ వంటి ఇంటర్వ్యూలో కూడా క్రీడలపై ప్రశ్నలు అడుగుతారని తెలిపారు. క్రీడల ద్వారా టీం వర్క్, నాయకత్వం, సంకల్పశక్తి వంటి అనేక విలువలు నేర్చుకోవచ్చని,ఇవి ప్రొఫెషనల్ జీవితంలో మరింతగా ఉపయోగపడతాయని అన్నారు.వ్యక్తిగతంగా విజయం సాధించడం కంటే టీమ్‌గా కలిసి పని చేయడం చాలా ముఖ్యమని,ఇది ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పనితీరులో కూడా ప్రతిబింబిస్తుందని అన్నారు. ప్రస్తుతకాలంలో పెరుగుతున్న పోటీ ప్రపంచంలో మానసిక ఒత్తిడి అధికమవుతున్న నేపథ్యంలో క్రీడలు మన ఆలోచనా విధానాన్ని మెరుగుపరుస్తాయని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్రీడలు కేవలం వినోదం కాదుని ప్రతిభను మరింత ఎత్తుకు తీసుకెళ్లే వేదిక కావాలని, ఆ తర్వాత జాతీయ,అంతర్జాతీయ స్థాయిలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ క్రీడలో ఓడిపోయినా,మళ్ళీ లేచి విజయం కోసం పోరాటం చేయడం నేర్చుకుంటామని అన్నారు.గ్రామస్థాయి నుంచి జిల్లా,రాష్ట్ర స్థాయికి,ఆపై దేశ స్థాయికి చేరుకోవాలన్నారు.ఒలింపిక్స్ వరకు చేరే లక్ష్యాన్ని 4 సంవత్సరాలలో సాధించేందుకు అందరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం మండల స్థాయి కబడ్డీ,వాలీబాల్ ఫైనలిస్టులను, బాలురు, బాలికలను జిల్లా కలెక్టర్, ఎస్పీ వారి కృషిని ప్రశంసించి, ఫైనల్ మ్యాచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్,ఎస్పీ స్వయంగా వాలీబాల్ ఆడారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ కాంతమ్మ, జిల్లా క్రీడాల అధికారి బి.ఎస్ ఆనంద్,పి.ఈ.టి లు,క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యం వెలికితీసేందుకే సి ఎం కప్ క్రీడా పోటీలు

- అట్టహాసంగా సిఎం కప్ జిల్లా స్థాయి క్రీడలు
- క్రీడాజ్యోతి, జెండా ఆవిష్కరించి పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

క్రీడాకారుల్లో నైపుణ్యం వెలికతీసేందుకు సి ఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.
నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో సోమవారం సీఎం కప్ -2024 జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ క్రీడాజ్యోతిని వెలిగించి, జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు.అంతకు ముందు వేదికపై సరస్వతీ మాత, ద్యాన్ చంద్ చిత్రపటాలకు కలెక్టర్ పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేశారు.జిల్లాలోని 11 మండలాలతో పాటు మూడు అర్బన్ జట్ల క్రీడాకా రులు కలెక్టర్ కు గౌరవ వందన%శీ% చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ, మండల స్థాయి పోటీలలో గెలిచిన వారికి జిల్లాస్థాయిలో నేడు పోటీలు జరుగుతున్నాయని, ఇక్కడ గెలిస్తే రాష్ట్ర స్థాయికి వెళ్తారని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి క్రీడలను, యువతను ఎంతో ప్రోత్సహిస్తున్నారని అన్నారు.క్రీడల పరంగా నారాయణపేట జిల్లా కు జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. రెజ్లింగ్ పోటీలలో జోనల్ స్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులు జిల్లాలో ఉన్నారన్నారు.ఈ సీఎం కప్ ద్వారా ముందుకు వచ్చిన క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి ప్రోత్సహించడం జరుగు తుందన్నారు. వాలీబాల్ పోటీలలో మొత్తం 14 జట్లు పాల్గొంటున్నాయని, మార్చ్ పాస్ట్ నిర్వహణతోనే క్రీడాకా రులకు మంచి క్రమశిక్షణ ఉందనే విషయం తెలుస్తోందన్నారు. జిల్లాలో నాలుగు రోజులపాటు వివిధ క్రీడలలో సీఎం కప్ జిల్లా స్థాయి పోటీ లు జరుగుతాయని, పోటీల లో పాల్గొనే క్రీడాకారులకు తాగునీటి భోజన, ఇతర వసతులను కల్పించాలని నిర్వాహకులకు ఆమె సూచిం చారు.క్రీడా పోటీలకు వచ్చిన విద్యార్థినీ విద్యార్థులను జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా పాఠశాలల ఉపాధ్యాయులదే అని కలెక్టర్ తెలిపారు.అనంతరం కలెక్టర్ కోస్గి - ఉట్కూర్ బాలికల వాలీబాల్ పోటీలను, నారాయణపేట రూరల్ - దామర గిద్ద బాలుర జట్ల మధ్య పోటీలను వాలీబాల్ సర్వీస్ చేసి లాంఛనంగా ప్రారంభిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్, మార్కెట్ చైర్మన్ సదాశివా రెడ్డి, జిల్లా యువజన సర్వీసు లు, క్రీడల శాఖ అధికారి వెంకటేష్ శెట్టి, ఎస్.జి.ఎఫ్.జిల్లా కార్యదర్శి గొడుగు నర్సిములు, డిపిఆర్ఓ ఎంఏ రషీద్, ఎస్.సి.కార్పొరేషన్ ఈడీ మహమ్మద్ ఖలీల్, మక్తల్ మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్, పేట మున్సిపల్ వైస్ చైర్మన్ హరి నారాయణ బట్టాడ్, ఎంఈఓలు, రిటైర్డ్ పిఈటి గోపాలం, వ్యాయామ ఉపాధ్యాయులు సాయినాథ్, రమణ, బాలరాజ్, కతలప్ప, వెంకటేష్, అక్తర్ పాషా, వెంక టప్ప, పారిజాత, అనంతసేన సీనియర్ క్రీడాకారులు తదిత రులు పాల్గొన్నారు.

# కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**మహబూబాబాద్ బ్యూరో, డిసెంబర్ 16(జనం సాక్షి):**

జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ కురవి, మహబూబాబాద్, మరిపెడ మండలాల్లో సుడిగాలి పర్యటన చేశారు. కురవి, మహబూబాబాద్ పట్టణం 11వ వార్డు, భవాని నగర్ కాలనీ, 16వ వార్డు, రామన్నపేట కాలనీ, మరిపెడ మండలం, అబ్బాయిపాలెం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి పక్క ఇండ్లు నిర్మించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే సర్వే నిర్వహించడం జరుగుతుందని, ప్రతిరోజు సర్వే నివేదికలు ప్రభుత్వానికి ఆన్లైన్ విధానం ద్వారా సమర్పించడం జరుగుతుందని అన్నారు. కురవి మండల కేంద్రం, మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సంబంధిత నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యానికి సంబంధించి రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మరిపెడ మండలం, అబ్బాయిపాలెం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రాలలో మెనో ప్రకారం పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని, శ్యామ్, మ్యామ్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యం పర్యవేక్షించాలని, గ్రామాల్లో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు హెల్త్, పౌష్టిక ఆహారం అందించెందుకు ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని సూచించారు. మహబూబాబాద్ పట్టణంలో ఉన్న వెజ్, నాన్ వెజ్, ఫ్రూట్, ఫ్లవర్ మార్కెట్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిప్యూటీ ఇంజనీర్ ఉపేందర్, కురవి ఎంపీడీవో, తదితరులు ఉన్నారు.

# డబుల్ రోడ్డుగా మార్చండి

- పర్వతగిరి నుంచి రెడ్లవాడ వరకు ఆరు కిలోమీటర్ల మేర ఇరుకైన రోడ్డు
- ప్రమాదాల బారిన ప్రయాణికులు, బాటసారులు
- ఎమ్మెల్యే నాగరాజు చొరవ చూపాలని వేడుకుంటున్న గిరిజనులు



**పర్వతగిరి, డిసెంబర్ 16 (జనం సాక్షి)**

మండలంలోని ఇస్లావత్ తండా మీదుగా నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామానికి వెళ్ళేందుకు ఆరు కిలోమీటర్ల రోడ్డు ఉంది. ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో భూక్యా తండా, ధరంసోత్ తండా, మూడు తండా , మంగలిబోడు తండా, మూడు బీచార్య తండాలు ఉన్నాయి.
దశాబ్దాల పాటు అభివృద్ధికి నోచుకోని గిరిజన తండాలు అవి.. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే వారు గుర్తుకు వచ్చి అది చేస్తాం ఇది చేస్తాం అని చెప్పి గెలిచిన తరువాత ఏం నాయకుడు కూడా అటు వైపు కన్నెత్తి చూడరు. అయితే తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత సైతం గిరిజన తండాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. వానొస్తే కనీసం నడిచి వెళ్ళేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో తమ తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని గత బీఆర్ఎస్ పార్టీ నాయకులను కలిసి గిరిజనులు విన్నవించారు. అనేక సందర్భాల్లో ప్రజా ప్రతినిధులను కలిసి మొర పెట్టుకున్నారు. చివరికి 2018-19 సంవత్సరంలో ప్రత్యేక అభివృద్ధి పథకం కింద గ్రామీణ రహదారుల నిర్మాణ పథకం కింద నిధులు విడుదల చేశారు. ఇందులో భాగంగా పర్వతగిరి మండలంలోని హిందూ శ్మశాన వాటిక మూల మలుపు నుంచి ఇస్లావత్ తండా గ్రామం మీదుగా నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వరకు, అలాగే ఇస్లావత్ తండా నుంచి దౌలత్ నగర్ గ్రామం వరకు సింగిల్ రోడ్డు మంజూరు చేసి పనులు పూర్తి చేసి చేతులు దులుపుకున్నారు. కానీ ఇప్పుడు రవాణా వ్యవస్థ మెరుగుపడడంతో రోజు ప్రమాదాలు జరుగుతున్నాయి.లో లెవెల్ కాజ్ వే పూర్తిగా దెబ్బతినడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వరంగల్ జిల్లా నుంచి మహబూబాబాద్ జిల్లాకు వెళ్లేందుకు తక్కువ దూరం ఉన్న రహదారి ఇది. రేయింబవళ్ళు కార్లు, ఆటోలు, లారీలు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు ఈ రోడ్డు గుండా ప్రయాణం సాగిస్తున్నాయి. అయితే సింగిల్ రోడ్డు మూలంగా అనేక మంది ప్రమాదాల బారిన పడి గాయపడుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకుండా ఉండడం, మూల మలుపులు తెలియక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అయ్యగారి కుంట, బంజరు దొడ్డి వద్ద మూలమలుపుతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. కుంట కట్ట ఇరుకుగా ఉండడం వల్ల గతంలో ఓ వీఆర్ఏను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిన రోడ్ల అభివృద్ధిని, ప్రస్తుత ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేక దృష్టి సారించి సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చేందుకు కృషి చేయాలని తండా వాసులు కోరుతున్నారు. అలాగే సంబంధిత శాఖ అధికారులు స్పందించి పర్వతగిరి మండలంలోని ఇస్లావత్ తండా మీదుగా నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామానికి వెళ్ళే రోడ్డుపై ప్రమాదాల నివారణకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని గిరిజనులు వేడుకుం టున్నారు. అలాగే వరంగల్ నుంచి మహబూ బాబాద్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఆశా వర్కర్లకు రూ.18వేలు ఇచ్చేవరకు పోరాడుదాం




**మంచిర్యాల, డిసెంబర్ 16 (జనంసాక్షి)**

**ఆశాల వర్కర్ల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల విధానాలు నశించాలి**
**ఆశా వర్కర్ యూనియన్ (సీఐటీయు) రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి**

ఆశా వర్కర్ల సమస్యల పరిష్కరించాలని డిసెంబర్ 15న నిర్మల్ జిల్లాలో ప్రారంభమైన ఆశా బస్సు జాత మంచిర్యాల జిల్లాకు చేరింది. పట్టణంలోని హరిత ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర బస్సు జాత బహిరంగ సభ జిల్లా అధ్యక్షురాలు సమ్మక్క అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆశా వర్కర్ యూనియన్ (సీఐటీయు) రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి మాట్లాడుతూ.. ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం 18,000 ఫిక్స్ వేతనం నిర్ణయించాలని పీఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని ఆరోగ్యశాఖ మంత్రి, రాష్ట్ర ఉన్నతాధికారులకు రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలకు మంత్రులకు ఆశాలు అనేకసార్లు వినతిపత్రం ద్వారా విజ్ఞప్తులు చేసినా స్పందన లేదన్నారు. డిసెంబర్ 15 నుండి 31 వరకు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బస్ జాతర నిర్వహిస్తున్నాం. సమస్యలు పరిష్కరించకపోతే పోరు తప్పదని హెచ్చరించారు.ఆశా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నీలాదేవి మాట్లాడుతూ.. కరోనాకాలంలో ఆశలు శ్రమను గుర్తించి డబ్బులుఎచ్ఓ గ్లోబల్ లీడర్స్ అని ఆశలను అవార్డును ప్రకటించింది. కానీ మన కేంద్రం ప్రభుత్వం నేటికీ ఆశల శ్రమను గుర్తించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా రాష్ట్ర కోశాధికారి గంగామణి, ఆశ వర్కర్ యూనియన్, సాధన ఆశా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, పద్మ,సునీత ఆశా రాష్ట్ర సహాయ కార్యదర్శులు, బాలమణి రాష్ట్ర నాయకులు,సమ్మక్క, శోభ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, పద్మ, నీరజ సునీత లీల సుజాత భాగ్య, దాసరి రాజేశ్వరి, గోమాస ప్రకాష్ సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు, సంకె రవి మాజీ సీఐటీయూ జిల్లా కార్యదర్శి, పైరాల రాములు వృత్తి దారుల సంఘం జిల్లా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ స్ప్రేయర్ తో పిచికారీ రైతన్నకు ఎంతో లాభం




**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 16 (జనం సాక్షి)**

డ్రోన్ స్ప్రేయర్స్ తో రైతులు పంట చెనులో పిచికారీ చేయడం వల్ల రైతులకు ఎంతో లాభమని,ఖర్చు సమయం ఎంతో ఆదా అవుతుందని మన అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు సేవలను విస్తరించిన మన అగ్రిటెక్ సంస్థ మరింత విస్తృతంగా సేవలందించే దిశగా సాగుతున్నది ఇప్పటికే రైతులకు మన అగ్రిటెక్ వాలంటీర్లు గ్రామగ్రామాన క్షేత్రస్థాయిలో సేవలు అందిస్తుండడం విశేషంఈ సందర్భంగా మన అగ్రిటెక్ సంస్థ సిఈఓ రమేష్ నూతన ఆవిష్కరణలు శ్రీకారం చుట్టారు దక్ష కంపెనీ వారి నూతన డ్రోన్ స్ప్రేయర్ ను మన అగ్రిటెక్ ఆధ్వర్యంలో వరంగల్ పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున డ్రోన్ ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎనమాముల మార్కెట్ గ్రేడ్ సెక్రటరీ నిర్మల ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా దక్ష డ్రోన్ స్ప్రేయర్ యాజమాన్యంతో కలసి మన అగ్రిటెక్ సిఈఓ రమేష్ డ్రోన్ డెమో ప్రదర్శన నిర్వహించి రైతులకు పూర్తి అవగాహన కల్పించారుడ్రోన్ స్ప్రేయర్ ద్వారా రైతులకు లాభసాటి వ్యవసాయం చేసుకోవచ్చుని డ్రోన్ ద్వారా ఒక రైతు ఎక్కువ సమయంలో చేసే పనిని అతి తక్కువ సమయంలో ఎలాంటి శ్రమ లేకుండా పూర్తి చేసుకోవచ్చు అదే కాకుండా డ్రోన్ కొనుగోలు చేసిన రైతన్న ఇతర రైతుల పంటలకు పిచికారి చేసి అధిక మొత్తంలో డబ్బులు సంపాదించవచ్చని రమేష్ పేర్కొన్నారుడ్రోన్ కోసం పెట్టిన పెట్టుబడి కేవలం నెల రోజుల్లో పూర్తిగా వెనక్కు సంపాదించుకోవచ్చాన్నారు దక్ష కంపెనీ వారి డ్రోన్ స్ప్రేయర్ వాడి రైతులు ఆధునిక వ్యవసాయం దిశగా లాభసాటి వ్యవసాయం చేసుకోవచ్చని పేర్కొన్నారుఈ సందర్భంగా పాషికంటి రమేష్ మాట్లాడుతూ...మన అగ్రిటెక్ సంస్థ కేవలం రైతులకు అందుబాటులో ఆధునిక వ్యవసాయాన్నీ అందించడమే ద్యేయంగా పని చేస్తుందని రైతులు ఎంతో కష్టపడి పాత పద్ధతులను అనుసరించి వ్యవసాయం చేయడం వల్ల నష్టాలపాలవుతున్నారని అందుకే రైతుకు ఆధునిక వ్యవసాయాన్ని అందిపుచ్చుకోవాలని రమేష్ అన్నారు.
వరంగల్ ఎనమాములలో నుండి మన అగ్రిటెక్ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా సేవలను అందిస్తుందని తెలిపారు. నేడు దక్ష కంపెనీ వారి నూతన డ్రోన్ స్ప్రేయర్ ని మార్కెట్ గ్రేడ్ సెక్రటరీ నిర్మల గారితో కలిసి డ్రోన్ ఆవిష్కరించి ప్రదర్శన నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు ఈ సందర్భంగా హాజరైన రైతులు డ్రోన్ స్ప్రేయర్ గురించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకోవడమే కాకుండా దానిని ఎలా ఉపయోగించాలో దక్ష కంపెనీ వారిని అడిగి క్లుప్తంగా తెలుసుకున్నారుడ్రోన్
వాడడం ద్వారా రైతుల ఖర్చు,శ్రమ తక్కువన్నారు. దక్ష వారి డ్రోన్ స్ప్రేయర్ ప్రత్యేకమైనదని 10లీటర్ల నీటి సామర్థ్యంతో 7నిమిషాల వ్యవధిలోనే ఎకరం పంటకు పిచికారీ చేసుకోవచ్చు అలా రైతుకు లాభం చేకూర్చడమే కాకుండా ఇతర రైతులకు గంటకు సుమారు 6 నుండి 7ఎకరాల వరకు పిచికారీ చేస్తూ అధిక డబ్బులు సంపాదించవచ్చన్నారు. డ్రోన్ ఉపయోగించాలనే ఆసక్తి గల రైతులు వెంటనే మన అగ్రిటెక్ను సంప్రదించాలని రమేష్ కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి మార్కెట్ గ్రేడ్ సెక్రటరీ నిర్మలతో పాటు పెద్ద ఎత్తున రైతులు,వ్యవసాయ ప్రేమికులు,అగ్రిటెక్ యాజమాన్యం,ఉద్యోగులు,దక్ష కంపనీ ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు

# బాలింతలకు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి**
**సికేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి తనిఖీ**

**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 16(జనం సాక్షి)**





ప్రభుత్వ సీకేఎం ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం వరంగల్లోని ప్రభుత్వ సీపీఎం ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఇన్ పేషంట్, ఔట్ పేషంట్, నవజాత శిశువులకు అందిస్తున్న వైద్య సేవల గదులతోపాటు ల్యాబ్,పరిపాలన విభాగం, ఆంటీనేటల్ వార్డ్, లేబర్ గది, పోస్ట్ నెటల్ వార్డ్, ఆపరేషన్ థియేటర్,ఫార్మసీ స్టోర్, కిచెన్ లను కలెక్టర్ పరిశీలించారు. వైద్య సేవలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. సమీకృత సలహా పరీక్ష(ఐసీటీసీ) కేంద్రాన్ని, అదేవిధంగా ఆసుపత్రిలోని హెచ్ఐవి టెస్ట్ సెంటర్ను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని ఐపి, ఓపీ సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు బాలింతలు నవజాత శిశువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలను అందించాలన్నారు. ఆసుపత్రిలో ఏవైన ఇబ్బందులు ఉంటే పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో వర్తించే వివిధ జబ్బులకు సంబంధించిన వివరాలతో కూడిన జాబితాను ప్రదర్శించేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. గర్భిణీలు, బాలింతలతో అందుతున్న వైద్యం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రికి ప్రతిరోజు 300 మంది పేషంట్లు వస్తున్న దృష్ట్యా ప్రస్తుతమున్న రెండు ఓపి కౌంటర్లకు అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ వ్యవస్థ మెరుగుపరుచుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వంటగదిను కలెక్టర్ స్వయంగా సందర్శించి సరుకుల నాణ్యతను, వండిన వంట పదార్థాలను పరిశీలించారు.ఆసుపత్రి డాక్టర్లతో పాటు సిబ్బంది అందరికీ బయోమెట్రిక్ అటెండెన్స్ తో పాటు ఐ డి కార్డులు అందజేయాలన్నారు. ఆస్పత్రి ఇరువైపులా వెంటనే సీసీ కెమెరాలు అమర్చుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫార్మసీలో అధికంగా తక్కువగా వినియోగించే ఔషధాల వివరాలు ఫార్మసిస్టును కలెక్టర్ అడిగి
తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో మల్టీ ప్యారా మానిటర్ ను ప్రారంభించారు. పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించడంలో భాగంగా వారి సౌకర్యార్థం కావలసిన పరికరాలు, సిబ్బంది తదితర వివరాలను ఉన్నతాధికారులకు పంపుటకు గాను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షర్మిల, ఆర్ ఎం ఓ లు డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ సత్య జిత్ రే , ఏవో సాజిద్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్ నగర్ మున్సిపాలిటీలో అస్తవ్యస్తంగా త్రాగునీరు, పారిశుద్ధ్యం

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 16 (జనం సాక్షి)**



**పైప్ లైన్లకు లీకేజీలతో వృధాగా పోతున్న మంచినీరు**
**కుప్పలు తిప్పలుగా రోడ్ల పైన పేరుకు పోతున్న చెత్తాచెదారం**
**రోగాల బారిన పడుతున్న ప్రజలు**
**జీతాలు లేక ఇబ్బందులు పడుతున్న పారిశుధ్య కార్మికులు**

పాలకుల నిర్లక్ష్యం, అవగాహన లేని తనం , పనుల్లో నాసి రకం వల్ల ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితులు దాపురిస్తున్నాయి. ప్రజలకు పరిశుద్ధమైన తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి పథకం ( మిషన్ భగీరథ) అస్తవ్యస్తంగా తయారయింది. అలాగే మున్సిపాలిటీలో రోడ్లు అందంగా, సుందరంగా ఉంటేనే ఆ మున్సిపాలిటీ అభివృద్ధికి సంకేతంగా కొలమానంగా భావిస్తారు. అలాంటిది ఈ రెండు రంగాలు అస్తవ్యస్తంగా మారితే పరిస్థితి వేరే తీరుగా ఉంటుంది. వివరాల్లోకి వెళితే కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మున్సిపాలిటీలో ఈ రెండు విభాగాలు తాగునీరు, పారిశుధ్యం సైతం అస్తవ్యస్తంగా తయారయ్యాయని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగజ్ నగర్ మున్సిపాలిటీలో 30 వార్డులు ఉన్నాయి. సుమారు 40 వేల పైచిలుకు ఓటర్లు వెలిగి, 70 వేల జనాభా ఉన్న మున్సిపాలిటీలో అభివృద్ధి కుంటుపడుతుంది. మున్సిపాలిటీలో మిషన్ భగీరథ పథకం కింద మొత్తం 5 మంచినీటి పథకాలు ( ఓవర్ హెడ్ రిజర్వాయర్లు) ప్రజలకు మంచినీటి ని సరఫరా చేసేందుకు ఉన్నాయి. కాగజ్ నగర్ మున్సిపాలిటీలో సుమారు సుమారు 15 వేల పైన ఆవాసాలు ఉన్న మున్సిపాలిటీలో 7 వేల మంచినీటి నల్ల కనెక్షన్లను ప్రజలు కలిగి ఉన్నారు. పైప్ లైన్ల లీకేజీ, పగిలిపోయి మంచినీరు కలుషితం కావడంతోపాటు, మంచి నీరు వృధాగా పోతుంది. దీంతో మంచినీరు కలుషితమై ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. మున్సిపాలిటీలో ఎక్కడ పడితే అక్కడ పైపులైన్లకు ఎన్ని కేజీలు ఏర్పడి, మంచినీరు వృధాగా పోతుంది. పట్టణంలోని బాలాజీ నగర్ వాటర్ ట్యాంక్ దగ్గర సిమెంట్ రోడ్డుకు లీకేజీ లు, వినయ్ గార్డెన్ సమీపంలో రెండు చోట్ల పెద్ద లీకేజీలు, తాజ్ నగర్ కాలనీ, నిఖిల్ మెడికల్ దగ్గర, కాకతీయ మెస్ ముందు భాగంలో మురికి కలువలో, ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కకులేని విధంగా లీకేజీలు దర్శన మిస్తున్నాయి. అలాగే మున్సిపాలిటీలో పారిశుధ్యం నిర్వహణ పడకేసింది. గత కొన్ని నెలలుగా రోడ్ల పైన చెత్తాచెదారం పేరుకుపోయి కుప్పల్ తిప్పలుగా కనిపిస్తున్నాయి. మున్సిపాలిటీలో అసలే పారిశుద్ధ కార్మికులు 150 మంది పైచిలుకు కార్మికులకు గత 4 నెలలుగా వేతనాలను మున్సిపల్ పాలకులు చెల్లించకపోవడంతో వారుసతం ఆర్థి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జీతాల కోసం మున్సిపాలిటీలో కార్మికులు తరచుగా నిరసనలు, ఆందోళనలు చేస్తున్నారు. పొంగు మీద నీరు చల్లిన చందంగా ఒక నెల, లేదా రెండు నెలల వేతనాలు చెల్లించి కార్మికుల్లో తాత్కాలికంగా ఉపశమనం కలిగిస్తున్నారు. మున్సిపాలిటీలో చెత్త నిర్వహణ గాను ఏర్పాటుచేసిన ట్రాలీల నిర్వహణ సైతం అస్తవ్యస్తంగా మారింది. వాటికి సకాలంలో మరమ్మతులు చేయించపోవడంతో కొన్ని మాత్రమే పనిచేస్తున్నాయి. మున్సిపాలిటీలో సరిపడ కార్మికులు ఉన్నప్పటికీ , చెత్త ట్రాలీలు, ట్రాక్టర్ల కొరత పారిశుద్ధ్య నిర్వహణకు శాపంగా మారింది. మరి ఇప్పటికైనా మున్సిపల్ ఉన్నత శాఖ అధికారులు స్పందించి తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ లను మెరుగుపరచాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
17 డిసెంబర్ 2024

# సంగీత ప్రపంచంలో ధృవతార..

- తబలా విద్వాంసుడు జాకిర్ హుస్సేన్ కన్నుమూత

గౌరవించింది. జాకిర్ హుస్సేన్ భారత్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. మొత్తంగా ఐదు గ్రావిరీ అవార్డులు గెలుచుకున్న ఆయన.. ఈ ఏడాది ప్రారంభంలో 66వ గ్రావిరీ అవార్డుల్లో మూడిరటిని కైవసం చేసుకున్నారు. ఆరు దశాబ్దాల పాటు సాగిన సంగీత ప్రయాణంలో.. మన దేశంతోపాటు ఎంతో మంది అంతర్జాతీయ కళాకారులతో కలిసి పనిచేశారు.

**ప్రముఖుల నివాళి**

తబలా ఖ్యాతిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లిన విద్వాంసుడు జాకిర్ హుస్సేన్ (73) తుదిశ్వాస విడిచారు. ఆయన మృతిపై ప్రధాని మోదీ తదితర ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ... సంతాపం తెలియజేశారు. జాకిర్ హుస్సేన్ మరణం చాలా బాధాకరమని పేర్కొన్నారు. శాస్త్రీయ సంగీత ప్రపంచంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన నిజమైన మేధావి అని కొనియాడారు. జాకిర్ హుస్సేన్ మరణం తీవ్ర బాధను కలిగిస్తోంది. భారతీయ శాస్త్రీయ సంగీత ప్రపంచంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన నిజమైన మేధావిగా ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారు. తన అసమానమైన ప్రతిభతో లక్షలాది మందిని ఆకర్షించారు. తబలాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుతెచ్చారు. భారతీయ శాస్త్రీయ సంప్రదాయాలను ప్రపంచ సంగీతంతో మిళితం చేసి సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా మారారు. ఆయన ప్రదర్శనలు ఎన్నోతరాల సంగీత విద్వాంసులతో పాటు ఎంతోమంది సంగీతప్రియుల్లో కూడా స్ఫూర్తినింపాయి. జాకిర్ హుస్సేన్ కుటుంబంతో పాటు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులకు నా సానుభూతి అని ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. జాకిర్ హుస్సేన్.. భారతీయ శాస్త్రీయ సంగీతంలో మహోన్నత వ్యక్తి. ఆయన అద్భుతమైన సంగీత ప్రదర్శనలు తరతరాల సంగీత ప్రియులకు స్ఫూర్తినిచ్చాయి. ఆయన వారసత్వం సంగీత ప్రపంచంపై ప్రభావం చూపడంతో పాటు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని ఏపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 'ప్రఖ్యాత సంగీత విద్వాంసుడు జాకిర్ హుస్సేన్ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఆయన మరణం దేశానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది అభిమానులకు తీరని నష్టం. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి అని బెంగాల్ సిఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు. జాకిర్ హుస్సేన్ సంగీతం ఎప్పటికీ హృదయాల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. ఆయన మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. 'పద్మ విభూషణ్ జాకిర్ హుస్సేన్ మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి. ఆయన కుటుంబానికి ఈ లోటును తట్టుకొనే ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని యూపి సిఎం యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. ప్రఖ్యాత తబలా విద్వాంసుడు జాకిర్ హుస్సేన్ (73) కన్నుమూశారు. రక్తపోటు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన రెండు వారాల క్రితం శాన్ ఫ్రాన్సిస్కోలోని ఆసుపత్రిలో చేరారు. పరిస్థితి విషమించడంతో ఐసీయూలో చికిత్స పొందారు. ఈక్రమంలోనే తుదిశ్వాస విడిచారు.

ఆరు దశాబ్దాల పాటు సాగిన సంగీత ప్రయాణంలో.. మన దేశంతోపాటు ఎంతో మంది అంతర్జాతీయ కళాకారులతో కలిసి పనిచేశారు. తబలా మ్యాస్ట్రో జాకిర్ హుస్సేన్.. ఆరు దశాబ్దాల తన సుదీర్ఘ సంగీత ప్రయాణంలో ఎంతోమంది సంగీతప్రియులకు ఆరాధ్యమైన విద్వాంసుడు. శాస్త్రీయ సంప్రదాయాలను ప్రపంచ సంగీతంతో మిళితం చేసి సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా నిలిచిన కళాకారుడు. అయితే, చాలామందికి జాకిర్ హుస్సేన్ అంటే ఠక్కున గుర్తొచ్చేది మాత్రం 'వాహ్ తాజ్ అనే పదమే. దీంతోనే ఆయన సంగీతప్రియులకే కాకుండా యావత్ దేశంలోని ప్రతీ ఇంటికీ చేరువయ్యారు అనడంలో ఏ సందేహం లేదు..! అదే 1990ల్లో ఆయన నటించిన బ్రూక్‌బాండ్ తాజ్‌మహల్ టీ యాడ్. జాకిర్ హుస్సేన్ తబలా వాయిస్తుంటే చెవుల్లో తేనె పోసినట్లు ఉంటుందంటారు సంగీతప్రియులు. వర్షపు చినుకుల సవ్వడి నుంచి పరమశివుడి ఢమరుకం ధ్వని వరకు ప్రతి శబ్దాన్ని తన తబలపై ఆయన పునఃసృష్టి చేసేవారు. అందుకే ఆయన ప్రదర్శనను తిలకించే వీక్షకులంతా 'వాహ్ ఉస్తాద్' అంటూ కొనియాడేవారు. దీన్ని ఆధారంగా చేసుకొనే హిందుస్థాన్ థాంప్సన్ అసోసియేట్స్ కంపెనీ ఓ యాడ్ రూపొందించింది. అదే 'బ్రూక్‌బ్రాండ్ తాజ్ మహల్ టీ' యాడ్. ఇందులో ఆగ్రాలోని ప్రఖ్యాత కట్టడం తాజ్‌మహల్ ముందు జాకిర్ హుస్సేన్ కూర్చుని తబలా వాయిస్తుంటారు. 'తన కళను ఉత్తమంగా తీర్చుకునేందుకు ఈ మ్యాస్ట్రో సాధన చేస్తారు. అలాగే తాజ్‌మహల్ టీని కూడా ఉత్తమంగా అందించేందుకు ఎన్నోరకాల నాణ్యతా పరీక్షలు చేశాం' అంటూ బ్యాక్‌గ్రౌండ్‌లో వాయిస్ వినిపిస్తుంది. వీడియోలో చివరగా ఆయన వాయిద్యానికి మైమర్చిపోయిన ఓ అమ్మాయి జాకిర్‌కు ఓ కప్పు టీ అందిస్తూ 'వాహ్ ఉస్తాద్' అని అంటుంది. దానికి ఆయన బదులిస్తూ 'వాహ్ ఉస్తాద్ కాదు.. వాహ్ తాజ్ అనండి' అని అంటారు. మరో యాడ్‌లో ఓ బాలుడితో కలిసి



తబలా వాయిస్తూ ఉంటారు. బాలుడి ప్రతిభను మెచ్చి జాకిర్ 'వాహ్ ఉస్తాద్' అంటారు. దీనికి ఆ బాలుడు 'అరె హుజూర్ వాహ్ ఉస్తాద్ కాదు.. వాహ్ తాజ్ అనాలి' అని చెప్పడంతో వారిద్దరూ నవ్వులు చిందిస్తారు. ఈ యాడ్ అప్పటికీ, ఇప్పటికీ ప్రత్యేకమే..! అంతేనా ఈ ప్రకటనతో తాజ్‌మహల్ టీ బ్రాండ్‌కు దేశవ్యాప్తంగా విశేష ఆదరణ లభించింది. ముఖ్యంగా మిడిల్‌క్లాస్‌ను అమితంగా ఆకట్టుకుంది. 1966లో ఈ తాజ్‌మహల్ టీని కంపెనీ కోల్‌కతాలో ప్రారంభించింది. తొలుత దీని ప్రచారం కోసం జాకిర్ హుస్సేన్‌ను అనుకోలేదట. నటీనటులు జీనత్ అమన్, మాళవిక్ తివారీ వంటి వారు యాడ్‌లో కన్పించారు. అయితే అప్పట్లో కేఎస్ చక్రవర్తి అనే వ్యక్తి హిందుస్థాన్ థాంప్సన్ అసోసియేట్స్‌లో కాపీరైటర్‌గా పనిచేసేవారు. ఆయనకు తబలా వాయిద్యం అంటే చాలా ఇష్టం. అలా ఓసారి జాకిర్ హుస్సేన్ ప్రదర్శనను తిలకిస్తుంటే.. తాజ్ యాడ్‌కు ఆయన సరిగ్గా సరిపోతారని అనిపించిందట. అదే విషయాన్ని సంస్థ యాజమాన్యానికి చెప్పగా వారు జాకిర్‌ను సంప్రదించారు. ఈ యాడ్ కాన్సెప్ట్ ఆయనకూ నచ్చడంతో సొంత ఖర్చులతో శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి ఆగ్రాకు వచ్చినట్లు అప్పట్లో కథనాలు వచ్చాయి. ఈ ప్రకటనలో నటించడం గురించి గతంలో జాకిర్ హుస్సేన్ ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. 'నా పేరు వినగానే 'వాహ్ తాజ్' అని చాలామంది చెబుతారు. సాధారణంగా బాలీవుడ్ మ్యూజిక్‌తో పోలిస్తే శాస్త్రీయ సంగీతానికి ఆదరణ కాస్త తక్కువే. శాస్త్రీయ కళాకారులను కూడా అంతగా ఎవరూ గుర్తుపెట్టుకోరు. ప్రజలకు చేరువయ్యేందుకు మాలాంటివారికి ఏదో ఒక వేదిక కావాలి. 'తాజ్ టీ' నాకు అలాగే ఉపయోగపడిరది. ఆ యాడ్‌లో నేను కన్పించింది 30 సెకన్లే అయినా.. నన్ను చాలామంది గుర్తుపట్టేలా చేసింది. నేను ఎవరనే ఆసక్తిని మరింత పెంచిందని జాకిర్ ఆనాడు చెప్పారు.

# మోహన్‌బాబు వివాదంలో మూడు కేసులు

- దర్యాప్తు కొనసాగుతోందన్న సిపి సుధీర్ బాబు



రంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్16 (జనంసాక్షి) : మోహన్ బాబు మంచు మనోజ్ వివాదంలో ఇప్పటికే మూడు ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశామని, దర్యాప్తు చేస్తున్నామని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. మోహన్ బాబు అరెస్ట్ విషయంలో ఎక్కడ ఆలస్యం లేదని స్పష్టం చేశారు. ఆయన వద్ద మెడికల్ రిపోర్ట్ తీసుకోవాలని చెప్పారు. మోహన్ బాబుకు నోటీస్ ఇచ్చామని.. ఈ నెల 24 వ తేదీ వరకు సమయం అడిగారని తెలిపారు. 24వ తేదీ వరకు తెలంగాణ హైకోర్టు కూడా మోహన్ బాబుకు మినహాయింపు ఇచ్చిందని తెలిపారు. 24వ తేదీ లోపు ఎగ్జామిన్ చేయొచ్చా లేదా అనే విషయం గురించి కోర్టును అడుగుతామని అన్నారు. రాచకొండ పరిధిలో మోహన్ బాబుకు ఎలాంటి గన్ లైసెన్స్ లేవని తేల్చిచెప్పారు. మోహన్ బాబు వద్ద రెండు గన్స్ ఉన్నాయన్నారు. డబుల్ బ్యారెల్ ఒకటి .స్పానిష్ మేడ్ రివాల్వర్ ఒకటి ఉందని వివరించారు. మోహన్ బాబుకు మరోసారి నోటీస్ ఇస్తామని తెలిపారు. మరోవైపు నోటీసులకు స్పందించకపోతే అరెస్ట్ చేస్తామని రాచకొండ సీపీ సుధీర్ బాబు పేర్కొన్నారు. మరోవైపు.. మంచు ఫ్యామిలీలో ఇటీవల ఘర్షణ వాతావరణం నెలకొంది. ఆ క్రమంలో మంచు మోహన్ బాబు, మంచు మనోజ్ మధ్య ఏదో జరుగుతుందంటూ ప్రచారం జరిగింది. దీంతో శంషాబాద్ మండలంలోని జల్‌పల్లిలో మోహన్ బాబు నివాసంలోకి మంచు మనోజ్ బలవంతంగా వెళ్లారు. ఆ తర్వాత మోహన్ బాబు ఆడియో క్లిప్ విడుదల చేశారు. అదే సమయంలో మోహన్ బాబు పెద్ద కుమారుడు మంచు విష్ణు.. విదేశాల నుంచి హైదరాబాద్ వచ్చారు. ఇంతలో విలేకర్ల సమావేశంలో మంచు మోహన్ బాబు సీరియస్ అయ్యారు. ఆ క్రమంలో ఓ మీడియా ఛానెల్ జర్నలిస్ట్‌పై ఆయన దాడి చేశారు. ఈ ఘటనపై జర్నలిస్ట్‌లు నిరసన బాట చేపట్టారు. ఈ నేపథ్యంలో పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు అయింది. ఇంతలో మంచు మనోజ్ మీడియా ముందుకు వచ్చి..బుధవారం సాయంత్రం.. అంటే డిసెంబర్ 11వ తేదీ మీడియా ముందుకు వచ్చి.. అన్ని విషయాలు వివరిస్తానని ప్రకటించారు. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ కార్యక్రమం రద్దు అయింది. హత్యాయత్నం కేసు నమోదు కావడంతో.. తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ మోహన్ బాబు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కానీ మోహన్ బాబు అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. అలాగే ఈ పిటిషన్‌కు సంబంధించిన విచారణను గురువారానికి వాయిదా వేసింది. దీంతో అరెస్ట్ నుంచి తప్పించుకోనేందుకు మోహన్ బాబు అజ్ఞాతంలోకి వెళ్లారంటూ ఓ చర్చ అయితే వాడి వేడిగా జరుగుతోంది. అలాంటి వేళ.. తాను ఎక్కడికి వెళ్లలేదంటూ మోహన్ బాబు ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. అనంతరం ఆయన్ని పోలీసులు విచారిస్తున్నారు.

# కంది రైతుల రంది



- ఒకే రోజు 2వేల500 దిగిన కంది ధర
- రైతుల ఆందోళన..నిలిచిన తూకాలు

నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి) : నారాయణపేట మార్కెట్లో సోమవారం కంది రైతులు ఆందోళన చేపట్టారు.ఒకే రోజు ఏకంగా కంది ధర ఏకంగా 2వేల 5 వందల ధర తగ్గడంతో రైతులు హతాశులయ్యారు.శుక్రవారం కందుల ధర 11వేల450 ధర పలికితే శని,ఆదివారాలు సెలవు కావడంతో సోమవారం ఏకంగా వ్యాపారులు సిండికేట్ గా మారి 2వేల 5వందల రూపాయలు క్వింటాలుకు తగ్గించారు టెండర్ తెరువగానే ధర చూసి హతాషులు అయిన రైతులు కోపొద్రవానికి దిగి ఆందోళన చేపట్టారు.రైతుల ఆందోళన విషయాన్ని తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని శాంతింప చేయాలని చూసిన రైతులు తగ్గలేదు.చివరికి తుకాలు వేయడం లేదని తెలుపడం తో రైతులు శాంతించారు.తిరిగి మంగళవారం రి టెండర్ వేసి మద్దతు ధర కల్పించాలని రైతులు డిమాండ్ చేశారు.

# విజయవంతంగా ముగిసిన 'అరుణోదయ' 50 వసంతాల సభలు



హైదరాబాద్, డిసెంబర్ 16 (జనంసాక్షి) : అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య 50 వసంతాల సభలు వివిస్టి ఫంక్షన్ హాల్‌లో విజయవంతంగా ముగిసాయి. సామ్రాజ్యవాద యుద్ధ సంస్కృతి-బ్రాహ్మణీయ ఆధిపత్యవాద కార్పొరేట్లతో కుమ్మక్కై సాంస్కృతిక దాడిగాను, ప్రజలపై అధర్మయుద్ధంగా పరిణమిస్తున్న సమయంలో ఈ మహాసభలు జరుగుతున్నాయి. భూస్వామ్య-సామ్రాజ్యవాద దోపిడీ దేశంలో హిందుత్వ-కార్పొరేట్ల ఫాసిస్టు దాడిగా వ్యక్తమవుతుండగా, దీనిపై ప్రజా సాంస్కృతికోద్యమం తన కర్తవ్యాలను రచించుకోవాలని తీర్మానించారు. ఈ అవగాహనపై ఆధారపడి 50 వసంతాల సభలు జరుపుకున్న వేళలో, మరొకసారి మిగతా అరుణోదయలతో విస్తృతంగా సంప్రదించి 50 సంవత్సరాల చరిత్రను-తగు పాఠాలను అందుకనుగుణమైన కర్తవ్యాలను చేపట్టాలని సమావేశాలు తీర్మానిస్తున్నాయి. బహుళ జాతుల కనుసన్నల్లో ధ్వంసమవుతున్నా అడవులు, సరస్సులు, నదులు, గుట్టలు కాపాడుకోవడానికి "సహజ వనరులు అంగడి సరుకులు కాదు- ప్రజలకు ఆధరువు" అంటూ ప్రకటించి ముందుకు సాగాలని ఈ పోరాటంలో పర్యావరణ సంస్థలతో, ప్రజాస్వామిక వాదులతో కలిసి ఐక్యంగా పోరాడాలి. అటు ఆహార పంటలను, ఇటు పర్యావరణాన్ని, జల రాశులను కలుషితం చేసే ఇథనాల్ ఇంధనాన్ని దృఢంగా వ్యతిరేకించాలి. సహజ సిద్ధంగా, సులభంగా, సురక్షితంగా దొరికే విద్యుత్తును కఠిన తరంగా మార్చి, కాలుష్య సహితంగా మార్చే కుట్రలను ఎదిరించి పోరాడాలని తీర్మానించాయి. దీంతోపాటు మూసీ నదిని పరిరక్షిస్తామంటూనే కాలుష్యకారక ఫార్మా కంపెనీలకు అనుమతులివ్వడాన్ని, హైదరాబాదుకు ఆక్సిజన్ హబ్‌గా ఉపయోగపడుతున్న దామగుండాల అడవిని నరకడానికి, ప్రమాదకర నేవీ రేడియేషన్ ను ప్రజలపై రుద్దడాన్ని వ్యతిరేకిస్తూ. ప్రచారాందోళనలో భాగస్వామ్యం కావాలని తీర్మానించాయి. మేమెంతో మాకంత అనే సామాజిక న్యాయ సూత్రంపై దళితులు, శోషితులు, పీడితులు అంతా కలిసికట్టుగా పోరాడాలని కోరుతూ, వారి పోరాటాలకు అరుణోదయ అండగా ఉంటుందని తీర్మానించాయి. విద్య కాషాయీకరణను, చరిత్ర వక్రీకరణను నిరసిస్తూ అందరికీ ఒకే బడి-ఒకే విద్య అనే ఉద్యమాన్ని బలపరుస్తున్నామని, విద్యా-వైద్య రంగాల్లో కార్పొరేటీకరణను నిరసిస్తూ, వీటన్నింటినీ ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశామని తెలిపారు. ప్రజా సాంస్కృతిక రంగ కర్తవ్యాలు రూపొందించుకోవడానికి 200 మందికి మించకుండా ఇరు రాష్ట్రాల కళాకారులతో మే-2025 లోపు రెండు రోజుల శిక్షణా తరగతులు నిర్వహించుకోవాలి. సాంస్కృతిక రంగంపై వచ్చిన రచనల్ని ఏర్చికూర్చి కార్యకర్తలకు పుస్తకం రూపేనా అందించాలని తీర్మానించారు. మద్యం మత్తును వదిలిద్దాం-సమాజాన్ని రక్షిద్దాం అంటూ క్యాంపెయిన్ చేయాలని, వస్తు వ్యామోహాన్ని, యుద్ధ వ్యామోహాన్ని సృష్టించి యువతను పెడదారి పట్టిస్తున్న సినీ పరిశ్రమతో పాటూ రకరకాల రూపాల్లో వస్తున్న సాంస్కృతిక యుద్ధాన్ని నిరసించాలని, ప్రజలను నిర్వీర్య పరుస్తున్న కుల-మత చాందసవాదాన్ని నిరసిస్తూ శాస్త్రీయ భావజాల ప్రచారాన్ని ముమ్మరం చేయాలని, కవులు-కళాకారులు-ప్రజలపై పెడుతున్న అక్రమ కేసులను ఎత్తివేయాలని, ఊపా లాంటి నిరంకుష చట్టాలను రద్దు చేయాలని మిత్ర సంఘాలతో కలిసి కృషి చేయాలని, ఎన్కౌంటర్ హత్యలు, రక్తపాతం లేని తెలంగాణ కోసం, ప్రజలకు ఆర్థిక-రాజకీయ-సామాజిక రంగాల్లో సమానత్వం కల్పించే నిజమైన ప్రజాస్వామ్యం కోసం కృషి చేయాలని, రాజకీయ స్వేచ్ఛను కల్పించే విధంగా కళాకారులకు, వారి కుటుంబాలకు విద్యా-ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ లివ్వాలి. ఉద్యోగ కళాకారులంటే రాజకీయ బానిసలు కాదని చాటాలని తీర్మానించారు.

**నూతన కార్యవర్గం ఎన్నిక**

అధ్యక్షులుగా ఏపూరి మల్సూర్, ఉపాధ్యక్షులుగా సి.అనిత, ఎస్. ప్రభాకర్, సురేష్, ప్రధాన కార్యదర్శిగా రమేష్ పోతుల, సహాయ కార్యదర్శులుగా రాకేష్, నూతన్, కోశాధికారిగా భాస్కర్ నాయక్, కార్యవర్గ సభ్యులుగా చిన్నన్న, రామన్న, పాల్, తుడుం స్వామి, హరికృష్ణ, లింగన్న, గంగారత్నం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

- లోక్‌సభలో దుయ్యబట్టిన మంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ, డిసెంబర్16 (జనంసాక్షి): కుటుంబం కోసం రాజ్యాంగాన్నే మార్చివేశారని కాంగ్రెస్‌ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ దుయ్యబట్టారు. ఇప్పుడు మాత్రం రాజ్యాంగ పరిరక్షణ గురించి ప్రసంగాలు చేస్తోందని సీతారామన్ మండిపడ్డారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాజ్యసభలో సోమవారం ప్రత్యేక చర్చ జరుగుతోంది. అధికార పక్షం తరఫున కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ చర్చను ప్రారంభించారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'రెండో ప్రపంచయుద్ధం తర్వాత దాదాపు 50 దేశాలకు స్వాతంత్యం లభించింది. అవి రాజ్యాంగాన్ని రచించుకున్నాయి. కాలక్రమంలో పలు దేశాలు తమ రాజ్యాంగం అసలు ఉద్దేశాన్ని మార్చివేశా యి. కానీ మన రాజ్యాంగం మాత్రం కాలపరీక్షలను తట్టుకొని నిలబడింది. వాక్ స్వాతంత్యాన్ని అణచివేసేందుకు కాంగ్రెస్ సవరణలు చేసింది. ఇందిర హయాంలో విధించిన ఎమర్జెన్సీ, 42వ రాజ్యాంగ సవరణ గురించి ఆమె ప్రస్తావించారు. 'కాంగ్రెస్ చేసిన సవరణలు రాజ్యాంగం బలోపేతానికి కాదు. అధికారంలో ఉన్నవారిని రక్షించుకోవడానికి.. కుటుంబం కోసం ఈ ప్రక్రియను ఉపయోగించారు' అని వ్యాఖ్యలు చేశారు. ఇందిర అధికారంలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని నిలిపివేయాలని ప్రయత్నించారని భాజపా చీఫ్, కేంద్రమంత్రి జేపీ నడ్డా విమర్శించారు.

# హాస్టల్ 'మెనూ'లో చేపలకూరను చేర్చండి

- 'తెలంగాణ ఫిషరీస్ సొసైటీ' డిమాండ్



హైదరాబాద్, డిసెంబర్ 16 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులందరికీ ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందించడానికి అనుగుణంగా విద్యార్థుల భోజన సదుపాయాలను మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన ఆహారపదార్థాల జాబితా (మెనూ)ను ప్రభుత్వం అధారికంగా విడుదల చేయడం ఆహ్వానించదగిన పరిణామమే అయినప్పటికీ ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో అత్యంత ఆరోగ్యవంతమైన చేపల ఆహారాన్ని చేర్చకపోవడం విచారకరమని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్ అన్నారు. ఈ పొరపాటును వెంటనే సరిదిద్దుకుని కనీసం వారంలో ఒకరోజు ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులందరికీ చేపల ఆహారాన్ని అందించేందాలని, ఇందుకు అనుగుణంగా ప్రభుత్వ ఉత్తర్వులను సవరించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి "ఆన్ లైన్"లో పంపించినట్లు సోమవారం ఇక్కడ విడుదల చేసిన ఒక మీడియా ప్రకటనలో తెలిపారు. చేపల ఆహారంలో చిన్నపిల్లలకు అవసరమైన అనేక పోషకవిలువలు అందుబాటులోకి వస్తాయని, విద్యార్థుల్లో జ్ఞాపకశక్తిని పెంపొందించచడంతోపాటుగా, చేపల ఆహారం నిర్ణీత పరిమాణంలో తీసుకోవడం ద్వారా విద్యార్థుల్లో బుద్ధికుశలత మెరుగుపడుతుందని, ఎముకల నిర్మాణం దృఢంగా తయారవుతుందని, చర్మవ్యాధులను నివారిస్తుందని, కంటిచూపు మందగించకుండా కాపాడుతుందని, ఇంకా అనేక రకాలైన ఆరోగ్య సమస్యలను నిలువరిస్తుందని "ప్రపంచ ఆరోగ్య సంస్థ" ధృవీకరించిందని పిట్టల రవీందర్ ఈ ప్రకటనలో వివరించారు. ప్రభుత్వ వసతి గృహాలలోని విద్యార్థులకు చేపల ఆహారాన్ని అందించడంవల్ల పిల్లల ఆరోగ్యాన్ని సంరక్షించడంతోపాటుగా ఈ చేపల ఉత్పత్తిపై ఆధారపడిన మత్స్యకారుల కుటుంబాలకు కూడా ఎంతో మేలు జరుగుతుందని, ఫలితంగా తెలంగాణలోని మత్స్యరంగం ఇతోధికంగా ప్రయోజనం పొందుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తాజా 'మెనూ'లో పొందుపరచిన వివరాల ప్రకారం నెలలో (30రోజులలో) 23సార్లు కోడిగుడ్డును, నాలుగుసార్లు చికెన్ మరియు రెండుసార్లు మటన్ లను ఆహారపదార్థాలుగా అందించాలని నిర్దేశించారని, కానీ వారంలో కనీసం ఒక్కసారికూడా పిల్లలకు ఎంతో ఆరోగ్యవంతమైన చేపల ఆహారాన్ని అందించకపోవడం శోచనీయమని పిట్టల రవీందర్ ఆక్షేపించారు. మాంసాహారంలో చికెన్ మరియు మటన్ లతో పోల్చినప్పుడు చేపల ఆహారం ఎంతో ఆరోగ్యకరమైనదని, చేపల ఆహారంలో ఎలాంటి కొవ్వుపదార్థాలు లేకపోవడంవల్ల ఎలాంటి సమస్యలకు తావుఉండదని, ఇదే విషయాన్ని ప్రపంచవ్యాపితంగా వైద్య, ఆరోగ్య నిపుణులు అనేక నివేదికల ద్వారా తెలియజేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుకు చేసారు. గతంలో చేపల్లో ఎక్కువగా ఉండే ముండ్లు (సన్నని ఎముకలు) పిల్లలు భుజించడానికి ఆటంకంగా ఉంటాయనే భయాలు ఉండేవని, కానీ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఫలితంగా చేపలనుండి ముల్లను వేరుచేసేందుకు 'డీ-బోనింగ్' లాంటి సౌకర్యాలు సులభమైన పద్ధతుల్లో అందుబాటులోకి వచ్చాయని, అందువల్ల ఆధునిక శాస్త్రసాంకేతిక విధానాలు అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో చేపల మొండ్లతో ఎలాంటి సమస్యలు తలెత్తబోవని ఆయన వివరించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం నూతనంగా ప్రకటించిన వసతిగృహాల 'మెనూ'లో వారంలో కనీసం ఒక్కసారైన చేపల ఆహారాన్ని అందించేందుకు అవరమైన చర్యలను తీసుకుని అమలుపర్చాలని, వెంటనే ఇటీవల ప్రకటించిన 'మెనూ'ను సవరించి, చేపల ఆహారాన్ని 'మెనూ'లో చేర్చాలని పిట్టల రవీందర్ తన విజ్ఞాపనపత్రంలో ముఖ్యమంత్రిని కోరారు. ప్రభుత్వ వసతి గృహాలలో చేపల ఆహారాన్ని అందించేందుకు రాష్ట్రప్రభుత్వం పూనుకుంటే అన్నివిధాలా సహకరించేందుకు 'తెలంగాణ ఫిషరీస్ సొసైటీ' ముందునిలుస్తుందని ఆయన ఈ ప్రకటనలో తమ సంసిద్ధతను వ్యక్తం చేసారు.

# ఎంబీ కృష్ణ యాదవ్‌కు సన్మానం



హైదరాబాద్, డిసెంబర్ 16 (జనంసాక్షి) : తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం.బీ.కృష్ణ యాదవును ప్రభుత్వ సిటీ కళాశాల ప్రొఫెసర్లు ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని రకాల బెనిఫిట్స్ని పొందే విధంగా వివిధ రూపాలలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సభ్యుల సమస్యలను పరిష్కరిస్తామని కృష్ణ యాదవ్ పేర్కొన్నారు. సిటీ కళాశాల ప్రొఫెసర్లు తమకు ఉన్నటువంటి సమస్యలు పిఆర్సి ఏరియాస్. సిపిఎస్ రద్దు, మెడికల్ రియంబర్స్మెంట్ తదితర మానిటరి బెనిఫిట్స్ పైన ప్రభుత్వంతో మాట్లాడి త్వరలోనే పరిష్కరించేటట్టు టీజీవో పనిచేస్తుందని అధ్యక్షుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ ఏలూరు యాదయ్య గారు, ప్రభుత్వ కళాశాల గజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కే. భాస్కర్ గారు నాయకత్వంలో నిర్వహించారు. యాదయ్య గారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కృష్ణ గారి పాత్ర అద్భుతమైనది వారు అధ్యక్షుడిగా కావడం గర్వంగా ఉందని కొనియాడారు డాక్టర్ భాస్కర్ గారు కృష్ణ యాదవ్ గారు అనేక సమస్యల పైన పోరాటం చేశారని పోరాటం చేసిన నాయకుడు అధ్యక్షుడిగా కావడం ఒక వరం లాంటిదని ముందు ముందు కృష్ణతో సిటీ కళాశాల ప్రొఫెసర్లందరూ సహాయ సహకారాలు అందించి వారి చేసేటువంటి అనేక రకాల కార్యక్రమంలో భాగం పాలుపంచుకుంటామని పేర్కొన్నారు. డాక్టర్ శంకర్ నాయక్ 2003 జేఎల్ నోటిఫికేషన్ ద్వారా రిక్రూట్ అయిన అధ్యాపకులకు పాత పెన్షన్ కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం దానిని ఆచరించడం జరగడంలేదని రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తెచ్చి దీనిని తొందరగా సాధించాలని పేర్కొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శుక్ల గారు కృష్ణ యాదవ్ తెలంగాణ ఉద్యమ పాత్రని కొనియాడారు. మహిళ ప్రొఫెసర్లు అవధానం సుజాత గారు ప్రభుత్వం నుంచి మాకు రావలసిన బెనిఫిట్స్ని తొందరగా ఇప్పించాలని వేడుకున్నారు. సభ్యులందరూ టిజిఓకు ఎప్పుడు కూడా మా వంతు సహకారాలు ఉంటాయని, సమస్యలను సాధించాలని కృష్ణ యాదవ్‌నుకోరారు. సన్మాన కార్యక్రమంలో చిత్తరంజన్ నాగరాజు, తిరుపతి, రవికుమార్, ఆనంద్ , కోటేశ్వర రావు, రాజేందర్ పర్వతాలు, రతన్ కుమార్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370